ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



అనంతపురం
16
శనివారం 6 జనవరి 2018

జన్మభూమి గరం.. గరం..!

- నాలుగో రోజూ పలు ప్రాంతాల్లో నిరసనలు
- కూడేరు మండలం చోళసముద్రంలో గ్రామసభను అడ్డుకున్న గ్రామస్థులు
- రోడ్డుకు అడ్డంగా ముళ్లకంపలు వేసి ఆందోళన
- గ్రామంలోకి అధికారులొచ్చినా సభను జరగనివ్వని వైనం
- అనంతలో వామపక్షాల ఆందోళన



రోడ్డుకు అడ్డంగా కంప వేసిన చోళసముద్రం గ్రామస్థులు

2లో



జలకళతో వీరాపురం చెరువు



- వీరాపురం చేరిన విదేశీ విహంగాలు
- పర్యాటకులకు కనువిందు చేయనున్న ఎర్రకాళ్ల కొంగల విన్యాసాలు

సందడి చేస్తున్న పెయింటెడ్ స్టార్క్స్

అతిథులు వచ్చేశాయ్..

చిలమత్తూరు, జనవరి 5 : అందమైన ప్రకృతిలో అరుదైన దృశ్యాలెన్నో మనకు కనువిందు చేస్తాయి. ఇలాంటి సౌందర్యానికి మండలంలోని వీరాపురం ఆతిథ్యమిస్తోంది. గ్రామానికి అందమైన విదేశీ పక్షుల రాక ప్రారంభమైంది. గ్రామంలోని చెట్లపై శుక్రవారం పరిమితి సంఖ్యలో పక్షులు విడిది చేశాయి. దీంతో స్థానిక ప్రజల ఆనందానికి అవధులు లేవు. మరో వారం రోజుల్లో వేల సంఖ్యలో పక్షులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో కూతవేటు దూరంలో మారుమూలన వీరాపురం గ్రామం ఉంది. గత కొన్ని దశాబ్దాలుగా ఈ గ్రామానికి పెయింటెడ్ స్టార్క్స్ కొంగజాతి విదేశీ పక్షులు వలస రావడం ఆనవాయితీ. రంగురంగుల

..మిగతా 6లో

- ఎన్టీఆర్ మార్గ్‌లో కొత్త సమస్య
- గుర్తుల మార్చడంపై వివాదం
- తెరవెనుక ముడుపుల బాగోతమంటూ ఆరోపణలు
- ప్రైవేటు స్థల యజమానుల నుంచి అభ్యంతరాలు
- నాన్చుడు ధోరణిలో అధికారులు



మాస్టర్ ప్లాన్ రోడ్డులో మార్కింగ్ మాయాజాలం

తెగని పేచీ!



అనంతపురం కార్పొరేషన్, జనవరి 5 : నగరంలోని మాస్టర్ ప్లాన్ ఎన్టీఆర్ మార్గ్‌లో కొత్త సమస్య పుట్టుకొచ్చింది. అధికారులు ఇటీవల రీ సర్వే చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాస్టర్ ప్లాన్ రోడ్డు మార్కింగ్‌లో మాయాజాలం నడుస్తోందన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే పలు కోర్టు కేసుల కారణంగా ఈ రహదారి ఏర్పాటు నత్తనడకనసాగుతోంది. ఈ నేపథ్యంలో నగర ప్రజలకు ఎన్టీఆర్ మార్గ్‌లో రాకపోకలు కలగానే మిగిలేలా ఉన్నాయన్న వాదనలున్నాయి. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి,

..మిగతా 6లో

నేడు గుంతకల్లు, గుత్తిలో ఆంధ్రజ్యోతి

ముత్యాల ముగ్గుల పోటీలు

గుంతకల్లు, జనవరి 5 : రాష్ట్ర వ్యాప్తంగా 'టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు' సమర్పణలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలను శనివారం గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో నిర్వహించనున్నారు. గుంతకల్లులో జిల్లా ఆర్యవైశ్య సంఘం, జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బహుమతులను అందజేయనున్నారు. అలాగే గుత్తిలో శివ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ విజేతలకు బహుమతులు ఇవ్వనున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేల విలువైన గృహోపకరణాలను స్పాన్సరర్లు అందజేయనున్నారు. కాగా శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ ముగ్గుల పోటీల కోసం శుక్రవారం గుంతకల్లులోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయం, గుత్తిలోని గాంధీసర్కిల్‌కు సమీపంలో ఉన్న



ఎంఎస్ జూనియర్ కళాశాల ఆట స్థలంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగించడానికి నిర్వహిస్తున్న ఈ ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గోపా జగదీశ్, ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు వంకదారు కమల పిలుపునిచ్చారు.

కియా కబుర్లు

సైగలే మాటలు!



కూరగాయల మార్కెట్‌లో స్థానికులతో హాయ్ అంటూ పలకరిస్తున్న కొరియన్లు

పెనుకొండ, జనవరి 5: కియా పరిశ్రమ రాకతో పట్టణంలో ఎక్కడ చూసినా.. కొరియన్లు కనిపిస్తున్నారు. ఇక్కడే ఇళ్లు బాడుగకు తీసుకుని, నివాసముంటున్నారు. వారు ఖాళీ సమయాల్లో అలా బయటికొచ్చేస్తున్నారు. షాపింగ్‌లు కూడా చేసేస్తున్నారు. కూరగాయలు ఇతర నిత్యావసరాలు కొనేందుకు మార్కెట్‌లో తిరుగుతున్నారు. స్థానికులతో మాట కలపాలని వారు ఆరాట పడుతున్నారు. కానీ, ఏం చేస్తాం? వారికి తెలుగు మాటాడటం రాదు. స్థానికులకు కొరియా భాష రాదు. వారికొచ్చిన ఇంగ్లీషు, కొరియాలోనే మాటాడుతున్నారు. ఇక్కడున్న వారేమో.. తెలుగు, హిందీ, ఉర్దూ భాషలతో మేనేజ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా, ఒకరి భాష ఒకరికి రాక అవస్థలే పడుతున్నారు. కొరియన్లు ఏదైనా కొనేటపుడు రేటును ఆంగ్ల, కొరియా భాషల్లో అడుగుతున్నారు. వ్యాపారులు తెలుగు, ఉర్దూలో సమాధానాలు చెబుతున్నారు. ఇలా భాష అర్థం కాక చివరికి నవ్వుకుంటున్నారు. కొరియన్లు పరిచయం ఉన్న స్థానికులతో హాయ్.. అని పలకరిస్తూ ఆకట్టుకుంటున్నారు.

జన్మభూమిపై నేడు విద్యార్థులకు పోటీలు

అనంతపురం అర్బన్, జనవరి 5 : ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి-మాఊరుపై విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం, సీఎంఓ ఆనంద్‌బాబు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా సైన్స్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతాయన్నారు. అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్యావికాసం, స్వచ్ఛాంధ్రప్రదేశ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, టెక్నాలజీ, గ్రామాల ఆర్థికాభివృద్ధి, భూగర్భజలాలు అంశాలపై వ్యాసరచన, వక్తృత్వపు, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ఈ నెల 11న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందిస్తామన్నారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని కోరారు.





అనంతపురంలో మిస్సమ్మ స్థలం సమస్యపై నిరసనకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప.. బొమ్మనహాళ్ మండలం కేపీదొడ్డిలో అధికారులతో వాగ్వాదం

జన్మభూమి గరం.. గరం

- నాలుగో రోజు పలు ప్రాంతాల్లో నిరసనల వెల్లువ
- కూడేరు మండలం చోళసముద్రంలో గ్రామసభను అడ్డుకున్న గ్రామస్థులు
- రోడ్డుకు అడ్డంగా ముళ్లకంపలు వేసి నిరసన
- గ్రామంలోకి అధికారులొచ్చినా సభను జరగనివ్వని వైనం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 5 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో నాలుగో రోజు శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కూడేరు మండలం చోళసముద్రంలో జన్మభూమి జరగనివ్వకుండా గ్రామస్థులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. తమ గ్రామంలో జరిగే జన్మభూమికి అధికారులు రాకుండా కడదరకుంట-కరుట్లపల్లి క్రాస్ వద్ద శుక్రవారం ఉదయమే రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంపలు వేశారు. ఉదయం కొర్రకోడులో జన్మభూమి ముగించుకున్న అధికారులు మధ్యాహ్నం చోళసముద్రానికి వెళ్లారు. కాగా గ్రామంలోకి వెళ్లిన అధికారులను జన్మభూమి జరగనివ్వకుండా గ్రామస్థులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. తమ గ్రామానికి వచ్చే రహదారి అధ్వాన్నంగా ఉందని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. గ్రామంలో శ్మశాన వాటికపై అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని నిరసించారు. గ్రామస్థుల ఆక్రోశంతో అధికారులు జన్మభూమి కార్యక్రమం నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు. అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని 20వ డివిజన్‌లో వామపక్ష నాయకులు మిస్సమ్మ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జన్మభూమి సభలో నిరసన తెలిపారు. 4వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభా వేదికపై ఇరువర్గాల కార్పొరేటర్లు ఒకరిపై ఒకరు విమర్శలకు దిగడంతో స్థానిక ప్రజలు అసౌకర్యానికి లోనయ్యారు. అనంతపురం రూరల్ మండలం చియ్యేడులో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయకుండా అన్యాయం చేస్తున్నారని అర్హులైన గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. పుట్లూరు మండలం గరుగుచింతపల్లిలో అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వకుండా జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు అన్యాయం చేశారంటూ నిరసన వ్యక్తం చేశారు. రొద్దం మండలం కంబాలపల్లిలో తమ గ్రామానికి మంజూరైన రోడ్డును మరో ఊరిపై వేశారని గ్రామస్థులు నిరసన తెలిపారు. హిందూపురం పట్టణం 4వ వార్డుల్లో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

వేపచెర్లలో మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యంపై అధికారుల అలక

జిల్లాలోని పలు ప్రాంతాల్లో స్థానిక సమస్యలపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తుండగా... ఆత్మకూరు మండలం వేపచెర్లలో అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వేపచెర్లల్లో మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లల్లో ఇంకా 30 శాతం పూర్తి చేసుకోలేదని, తమ సిబ్బంది నిత్యం చెబుతున్నా మీరు పట్టించుకోలేదంటూ మీ ఊర్లో భోజనం చేయమని స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథాచారి, తహసీల్దార్ నారాయణ, ఇతర అధికారులు అలక బూనారు. ఇందుకు గ్రామస్థులు తాము ఖచ్చితంగా మరుగుదొడ్లు పూర్తి చేస్తామని నచ్చజెప్పడంతో గ్రామస్థులతో కలిసి భోజనం చేయడం గమనార్హం.

మంత్రి, ఎమ్మెల్యేల హాజరు ఇలా...

రాష్ట్ర సమాచార, రూరల్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు కణేకల్లు మండలం గనిగెర, బొమ్మనహాళ్ మండలం కలహోల్లాలో నిర్వహించిన జన్మభూమికి హాజరయ్యారు. విప్ యామినీబాల బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం, శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ కూడేరు మండలం కొర్రకోడు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూపలు అనంత నగరంలో, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి పెనుకొండ మండలం గోనిపేట, ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ధర్మవరం టౌన్, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి మండలం ఆలూరులో, మడకశిర ఎమ్మెల్యే ఈరన్న అమరాపురం మండలం మద్దనకుంటలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొన్నారు. ఆయా జన్మభూమి కార్యక్రమాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇప్పటి వరకు కల్పించిన లబ్ధిపై ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు. పలు సమస్యలపై స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. కాగా నాలుగో రోజు జన్మభూమి కార్యక్రమాల వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో రాత్రి వరకు జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన సమాచారం రాకపోవడం గమనార్హం.

మహిళకు సగభాగం అక్కర్లేదు...

- సాటి మనిషిగా భావిస్తే చాలు
- భర్తలతో పనిచేయించే ధైర్యం భార్యల్లో రావాలి
- కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పింగళి చైతన్య



సదస్సులో ప్రసంగిస్తున్న పింగళి చైతన్య

అనంతపురం టౌన్, జనవరి 5: భర్తలతో పని చేయించగల మనోధైర్యం భార్యల్లో రావాలని కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత, జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య మనుమరాలు పింగళి చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లలితకళాపరిషత్‌లో విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో 'మారుతున్న ప్రపంచంలో ఆధునిక మహిళ' అన్న అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలకు ఉన్నంత ఒత్తిడి పురుషులకు ఉండదన్నారు. పుట్టిన బిడ్డలకు ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం శ్రేయస్కరమని ప్రభుత్వం చెబుతోందని, అలా చెప్పినన్ని రోజులు మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం ఎందుకు సెలవులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మహిళకు పురుషుడితో పాటు సగభాగం ఇవ్వడం అవసరం లేదు... సాటి మనిషిగా భావిస్తే చాలన్నారు. పురుషులే కాదు, మహిళలకూ వ్యాయామం, ఆరోగ్యకరమైన తిండి అవసరమన్నారు. ఈ మార్పు కుటుంబ సభ్యుల నుంచే అలవడాలని తెలిపారు. కాగా తన జీవితానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చిట్టగాని విప్లవం పుస్తక రచనకు తన తల్లే ఆదర్శమని చెప్పుకోడానికి గర్విస్తున్నానన్నారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని మార్పులను ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో ఐ ద్వా జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ, విద్వాన్ వి శ్వం విజ్ఞానకేంద్రం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రగతి, ప్రజ్ఞా సురేష్, సభ్యులు చంద్రాయు డు, యమున, ఆంజనేయులు, సాహితీవేత్తలు డాక్టర్ రమేష్ నారాయణ, మధురశ్రీ, నానీల నాగేంద్ర, రియాజుద్దీన్, జిరసం గుత్తా హరి, సీపీఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

23న పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బంద్

విద్యా శాఖకు సమ్మె నోటీసు ఇచ్చిన ఏజెన్సీలు

అనంతపురం అర్బన్, జనవరి 5 : సమస్యలు తీర్చాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు సమ్మె బాటపట్టారు. జాతీయ యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 23న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిలుపుదల చేసి నిరసన తెలపనున్నారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి, నాయకులు రామాంజనేయులు, ప్రభుదాస్ విద్యాశాఖకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, వర్కర్లకు కనీస వేతనం రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంటలు చేయడానికి మౌలిక వసతులు కల్పించాలని, పథకం బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకూడదనే కోర్కెలతో ఈ సమ్మె చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్త ఓ రోజు బంద్‌కు నిర్ణయించినట్లు చెప్పారు.



రాజ్‌కోట్‌కు విద్యార్థులను పంపుతున్న ఏడీలు అరుణజ్యోతి, దేవరాజ్ తదితరులు

దేశవ్యాప్త సదస్సుకు 20 మంది విద్యార్థులు

విద్యా శాఖ ఆధ్వర్యంలో పయనం

అనంతపురం అర్బన్, జనవరి 5: జిల్లాకు చెందిన 20 మంది విద్యార్థులు గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌కు తరలివెళ్లారు. శ్రీవేధిక్ మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానవతా విలువలు, జాతీయ భావం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం కోసం దేశవ్యాప్త సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి 20 మంది విద్యార్థులను పంపాలని రాష్ట్ర శాఖ నుంచి జిల్లా విద్యాశాఖకు ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని 4 డివిజన్లలో కలిపి ఒక్కొక్క డివిజన్‌కు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8, 9 తరగతులకు చెందిన ఐదుగురు విద్యార్థులను ఎంపికచేశారు. వారిని శుక్రవారం మధ్యాహ్నం రైల్లో విద్యాశాఖ అధికారులు పంపించారు. వారి వెంట హెచ్‌ఎం వెంకట రమేష్, మహిళా టీచర్ ఉన్నారు. ఈనెల 11 వరకు సదస్సులో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీలు అరుణజ్యోతి, దేవరాజ్ పాల్గొన్నారు.

బీసీలకు 100 అసెంబ్లీ సీట్లు ప్రకటించాలి

21న కళ్యాణదుర్గంలో జిల్లా ఆత్మగౌరవ సభ



ఆత్మగౌరవసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తున్న బీసీ సంక్షేమసంఘం నాయకులు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు వచ్చే ఎన్నికల్లో కేటాయించే 100 సీట్లను అసెంబ్లీలో ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 21న కళ్యాణదుర్గంలో నిర్వహించే జిల్లాస్థాయి బీసీల ఆత్మ గౌరవ సభ కరపత్రాలను శుక్రవారం స్థానిక హౌసింగ్‌బోర్డులోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే అన్ని రాజకీయ పార్టీలు బీసీలపై వివక్ష ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. అణగారిన వర్గాల అభివృద్ధిపై అన్ని సంఘాలతో సమాలోచనలు చేసి నిర్ధిష్ట కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలకు కేటాయించే ఎమ్మెల్యే, ఎంపీ సీట్లపై అసెంబ్లీలో అన్ని రాజకీయపార్టీలు ప్రకటన చేయాలన్నారు. బీసీలకు 100 సీట్లు కంటే తక్కువ కేటాయిస్తే అటువంటి పార్టీలకు పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈనెల 21న కళ్యాణదుర్గంలో నిర్వహించే బీసీల ఆత్మగౌరవసభకు అధికసంఖ్యలో హాజరై రాజకీయపార్టీలకు తమ సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రాజేంద్ర, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, నగర అధ్యక్షుడు జస్వంత్ వ్యాస్, ఉపాధ్యక్షుడు మధు, కళ్యాణదుర్గం ఆంజినేయులు, వసంతకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అనంత విద్యార్థుల సత్తా

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఆరు పాఠశాలల ఎంపిక

అనంతపురం అర్బన్, జనవరి 5 : రాష్ట్రస్థాయి జవహర్ లాల్ నెహ్రూ సైన్స్, మ్యాథ్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో అనంత విద్యార్థులు సత్తా చూపించారు. ఈ నెల 3వ తేదీ నుంచి శుక్రవారం వరకూ నెల్లూరులో ఈ ప్రదర్శన కొనసాగింది. జిల్లా నుంచి 12 పాఠశాలల విద్యార్థులు తమ ప్రాజెక్టులను తీసుకెళ్లి ప్రదర్శించారు. ఇందులో దక్షిణ భారత సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా నుంచి ఆరు పాఠశాలల నమూనాలు ఎంపికయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా సైన్స్ సెంటర్ క్యూరేటర్ వెంకటరంగయ్య తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి దక్షిణ భారత పోటీలకు ఎంపికైనందుకు డీఈఓ జనార్దనాచార్యులు, ఎస్‌ఎస్‌ఏ పీఓ సుబ్రహ్మణ్యం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఫోన్‌లో అభినందించారు. ఈ నెల 7వ తేదీ నుంచి 11 వరకూ హైదరాబాదులో జరిగే దక్షిణ భారత సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో ఈ ఆరు పాఠశాలల విద్యార్థులు నమూనాలు ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శనలో గైడ్ టీచర్స్ శామ్యూల్ ప్రతాప్, కేఎస్ మధు, సతీష్‌కుమార్ రెడ్డి, రాధమ్మ, నివేదిత రాణి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు వీరే

పాఠశాల	విద్యార్థుల పేర్లు	ప్రాజెక్టు
జిల్లాపరిషత్ హైస్కూల్, గుత్తిపోర్టు	అనిల్‌కుమార్, రమేష్	సమీకృత వ్యవసాయం, ఆహార భద్రత
జడ్పీహెచ్‌ఎస్, పాలవెంకటాపురం	రామ్‌తరుణ్	మెట్రో నగరాల్లో కాలుష్య రహిత వ్యవస్థ
జ్ఞాన సరస్వతీ పాఠశాల, అనంతపురం	తరుణ్‌చంద్రరావు	ఆక్వాటిక్ ఫుడ్ ప్రొటెక్షన్
జడ్పీహెచ్‌ఎస్, ధనాపురం	గుల్జార్‌బాను, శిరీషా	హైడ్రోజన్ వాటర్
జడ్పీహెచ్‌ఎస్, చియ్యేడు	సురేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్	స్మార్ట్ గార్బేజ్ మానిటరింగ్ సిస్టమ్
జడ్పీహెచ్‌ఎస్, పాలసముద్రం	బీఎస్ టీచర్ మంజుల	జీవశాస్త్రంలో ఇంటరాక్టివ్ బోధన

నీరే లేని పెన్నానదిలో వరద కాలువలా: సీపీఐ

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : అధికార పార్టీ నేతల జేబులు నింపుకునేందుకే చాగల్లు నుంచి వరద కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ విమర్శించారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు లింగమయ్య అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ, మండల కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.28 కోట్లతో చాగల్లు రిజర్వాయర్ నుంచి పెన్నానదికి వరద కాలువకు ప్రతిపాదనలు పంపడం హాస్యాస్పదమన్నారు. అసలు నీరే లేని పెన్నానదికి వరద వస్తుందని చెప్పడం దారుణమన్నారు. టీడీపీ నేతలు జేబులు నింపుకోవడానికి డీపీఆర్ తయారు చేసి జలవనరుల శాఖకు పంపారని విమర్శించారు. పెన్నానదిపై ఇప్పటికి పేరూరు, పీఏబీఆర్, ఎంపీఆర్ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు జాఫర్, నారాయణస్వామి, కార్యదర్శివర్గ సభ్యులు రాజారెడ్డి, మల్లికార్జున, సంజీవప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి

గణేష్ నగర్‌లో పోలీస్ ఫుట్ పెట్రోలింగ్

తాడిపత్రిటౌన్, జనవరి 5 : పట్టణంలోని గణేష్ నగర్‌లో శుక్రవారం పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఆయా వీధుల్లో కాలినడకన తిరుగుతూ ప్రజలకు సోషల్ ఈవిల్స్, డయల్ 100, మహిళా రక్షక్, రోడ్‌సేఫ్టీ, పంచసూత్రాలు, ఎల్‌హెచ్ ఎంఎస్ గురించి వివరించారు. ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేటపుడు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా పోలీసులకు సమాచారమందిస్తే ఆ ఇంటికి దొంగల బారి నుంచి భద్రత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు శివప్ప, శ్రీధర్ పాల్గొన్నారు.



యాడికి ప్రాథమిక పాఠశాలలో టీచర్ రాకకోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు



పెద్దవడుగూరు పాఠశాలలో కసువు ఊడుస్తున్న విద్యార్థులు

వేళకు రాని ఉపాధ్యాయులు!

- పనిచేయని బయోమెట్రిక్ యంత్రాలు
- కసువు ఊడుస్తున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

తాడిపత్రి, జనవరి 5 : విద్యాబుద్ధులు నేర్పి సంఘ సంస్కర్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన గురువుల్లో క్రమశిక్షణ మచ్చుకైనా కనిపించడం లేదు. ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. పాఠశాలలకు ఎప్పుడొస్తారో ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి. వచ్చినా ఆ కాస్త సమయాన్ని ఇతర ఉపాధ్యాయులతో బాతాఖానీ చేయడం, టీ కాఫీలంటూ బయటనే కాలం వెళ్లదీస్తున్నారు. తాడిపత్రి పట్టణ, నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటలకు పాఠశాలలకు ఉపాధ్యాయులు రావాల్సిఉంది. ఎక్కువశాతం మంది ఉపాధ్యాయులు 9 గంటల తర్వాతే వస్తున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాల్సిన వారే ఉల్లంఘించడం శోచనీయం. వీరిని నియంత్రించాల్సిన ఎంఈఓలు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఉపాధ్యాయులతో పెట్టుకుంటే యూనియన్లంటూ తమకు తలనొప్పి తెస్తారన్న భయం వారిలో ఉంది. తరచూ తనిఖీలు చేయాల్సిన పలువురు ఎంఈఓలు కార్యాలయాలకు పరిమితమవుతున్నారు. మరికొన్నిచోట్ల ఉత్సవ విగ్రహాల్లా ఉంటున్నారన్న ఆరోపణలున్నాయి. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి, పెద్దవడుగూరు మండలాల్లోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులే స్వీపర్లుగా మారడం దయనీయం. ఆయా ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఆంధ్రజ్యోతి తనిఖీ చేసింది. 8.50 గంటలైనా ఉపాధ్యాయులు రాలేదు. కొందరు విద్యార్థులు చీపురుపట్టి పాఠశాల, ఆవరణలను శుభ్రం చేయడం కనిపించింది. పలకా బలపం పట్టాల్సిన వారు చీపురు పట్టించడం పలు విమర్శలకు తావిస్తోంది. కొందరు చీపురుపట్టి ఊడుస్తుండగా, మరికొందరు ఆవరణలో ఆడుకుంటూ కనిపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

తాడిపత్రిటౌన్ : పట్టణంలో 24 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 3,501 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరికీ చదువు చెప్పడానికి 72 మంది టీచర్లున్నారు. ఏ పాఠశాలలోనూ బయోమెట్రిక్ అమల్లో లేదు. పరికరాలైతే ఉన్నాయిగానీ నెట్‌వర్క్ సమస్య పేరుతో పక్కన పెట్టేశారు. నందలపాడు ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఆంధ్రజ్యోతి తనిఖీ చేసింది. 9 గంటలకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే హాజరయ్యారు. మిగతా ఆరుగురు అప్పటికి ఇంకా రాలేదు.

యాడికి : మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదు. కొన్ని పాఠశాలలకు బయోమెట్రిక్ మిషన్లు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. యాడికి నెం.2 ప్రాథమిక పాఠశాలలో 8.55 గంటలకు విద్యార్థులే కసువు ఊడ్చడం కనిపించింది. 9.10 గంటలైనా ఉపాధ్యాయురాలు రాకపోవడంతో విద్యార్థులు ఎదురుచూస్తూ కనిపించారు. ఈ పాఠశాల ఎంఈఓ కార్యాలయం పక్కనే ఉండడం గమనార్హం. ఇక్కడే ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో పనిచేసే ఉపాధ్యాయుల సంగతి వేరే చెప్పక్కర్లేదు. ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు వాటిని గాలికొదిలేయడంతో చాలా గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులు ఇష్టానుసారం వెళుతున్నారు. బస్సు లేటయిందనే సాకుతో కొందరు ఉపాధ్యాయులు 10 గంటలకు కూడా వెళుతుండడం గమనార్హం.

పెద్దవడుగూరు : మండలంలో 33 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత పాఠశాలలుండగా అందులో 4,200మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి విద్యాబోధన చేయడానికి 134 మంది ఉపాధ్యాయులున్నారు. జీ వెంకటాంపల్లి, చిత్రచేడు, చిన్నవడుగూరు, లక్షుంపల్లి, కిష్టిపాడు మెయిన్, కిష్టిపాడు ఎస్‌డబ్ల్యూ, పెద్దవడుగూరు మెయిన్ పాఠశాలల్లో మాత్రమే బయోమెట్రిక్‌లు పనిచేస్తున్నాయి. మిగతా పాఠశాలల్లో లేవు. శుక్రవారం మండలకేంద్రంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆంధ్రజ్యోతి పరిశీలించగా ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ముగ్గురు సమయానికి వచ్చారు. మరో ఉపాధ్యాయురాలు ఉదయం 9.16 గంటలకు చేరుకోగా, మరో ఉపాధ్యాయురాలు సెలవుపై వెళ్లింది.

పుట్లూరు : మండలంలో 38 ప్రాథమిక పాఠశాలలున్నాయి. 99 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. గరుగుచింతలపల్లి పాఠశాలలో బయోమెట్రిక్ లేదు. మిగతా పాఠశాలల్లో ఉన్నా చాలావాటిలో పనిచేయడంలేదు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ చేయగా ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే హాజరయ్యారు. మరో ఉపాధ్యాయురాలు విధులకు ఆలస్యంగా వచ్చారు. చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

యల్లనూరు : మండలంలో 41 పాఠశాలల్లో 100మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 17 పాఠశాలలకు మాత్రమే బయోమెట్రిక్ అందుబాటులో ఉంది. మిగిలిన పాఠశాలల్లో మిషన్లు పనిచేయడంలేదు. మండలకేంద్రంలోని కోట వీధి పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులకు నలుగురు మాత్రమే బయోమెట్రిక్ వేశారు. ఇద్దరు సెలవుపై వెళ్లారు.

సమయపాలన పాటించాల్సిందే
ఎంఈఓ రాముడు, పెద్దవడుగూరు

ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలి. 9.05 గంటలకు పాఠశాల ప్రార్థనలు ప్రారంభమవుతాయి. సమయపాలన పాటించనివారిపై శాఖాపరమైన చర్యలు చేపడతాం. మండలకేంద్రంలోని మెయిన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పాఠశాలకు ఆలస్యంగా రావడం నా దృష్టికి వచ్చింది. ఆమెను మందలించాం. మరోసారి ఆలస్యంగా వస్తే చర్యలు తీసుకుంటాం.

ఉపాధ్యాయులు సమయానికి రావాలి
ఎంఈఓ నాగరాజు, తాడిపత్రి

ప్రాథమిక పాఠశాలల్లో బయోమెట్రిక్ ఏర్పాటుచేయలేదు. ఉపాధ్యాయులు వేళకు రావాలి. లేటుగా వస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో
నిత్యావసర సరుకుల పంపిణీ

తాడిపత్రిటౌన్, జనవరి 5 : స్థానిక రోటరీక్లబ్ కార్యాలయంలో శుక్రవారం రోటరీక్లబ్ సభ్యులు దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.350 విలువైన సరుకులను 58మందికి అందచేశారు. క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, బాలసుబ్రమణ్యం, మద్దిలేటయ్య, సంజన్న, ప్రతాప్ రెడ్డి, సత్యప్రసాద్, బాబు, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

సమస్యాత్మక గ్రామాల్లో ఓఎస్డీ పర్యటన

పెద్దవడుగూరు, జనవరి 5 : మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన అప్పేచర్ల, తిమ్మాపురం గ్రామాల్లో శుక్రవారం ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి పర్యటించారు. గతంలో జరిగిన సంఘటనలపై ఎస్‌ఐ రమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలని, లేనిపక్షంలో కఠినచర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పికెట్‌లో ఉన్న సిబ్బంది గ్రామాల్లో జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

యాడికిలో : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ఎస్‌ఐ కత్తిశ్రీనివాసులును ఆరాతీశారు. నేరాల నియంత్రణపై చేపట్టిన చర్యల గురించి చర్చించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా ఎప్పటికప్పుడు అవగాహన చర్యలు చేపట్టాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాటలపై నిఘా పెంచాలన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని అన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఓఎస్డీ రస్తోగి

ఎమ్మెల్యే సమాచారం

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

తాడిపత్రి

బీహెచ్ మహల్ : మాతంగి (సెల్ ఫోన్ :08558 222772)
లక్ష్మీనారాయణ : ఎంసీఏ (సెల్‌ఫోన్: 984895 7005)
విజయలక్ష్మి: సప్తగిరి ఒక్క క్షణం (సెల్‌ఫోన్: 08558- 223078)
వరలక్ష్మి: రాజా ది గ్రేట్ (సెల్‌ఫోన్:08558- 223078),
జయలక్ష్మి: టూ కంట్రీస్ (సెల్‌ఫోన్: 08558- 223078)
సాయి తేజ: హలో (సెల్‌ఫోన్: 08558 -221100),
దాదా: ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	30
పచ్చిమిర్చి	15	బీన్స్	30
వంకాయలు	15	కాకర	34
లావుమిర్చి	30	మొట్టికాయలు	36
ఎర్రగడ్డలు	40	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	15	బీట్‌రూట్	30
బెండ	30	క్యారెట్	50

చికెన్ ధరలు



మటన్	440
చికెన్	170
నాటుకోడి	300
చేపలు	120
కోడిగుడ్లు (100)	445

గ్యాస్ సమాచారం

ఇండెన్	340
హెచ్‌పీ గ్యాస్	330

కిశోర వికాసంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

తాడిపత్రిరూరల్ , జనవరి 5 : పట్టణంలోని నందలపాడులో ఉన్న మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రిన్సిపాల్ విజయ్‌నరసింహ అధ్యక్షతన కౌమార దశలో ఉన్న బాలికలకు కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ బృంద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. సీఐ మాట్లాడుతూ బాలికలు కౌమారదశలో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆలోచనతో చదువుపై శ్రద్ధ పెంచుకొని అందరితో కలుపుగోలుతనంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసు వలంటీర్లు లక్ష్మీభవాని, దేవి పాల్గొన్నారు.

గేట్ వసూలుపై కమిషనర్ స్పందించాలి

తాడిపత్రిటౌన్, జనవరి 5 : పట్టణంలో చిరువ్యాపారుల నుంచి గేట్ రుసుం వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ స్పందించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఈరేష్, పట్టణ కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనల మేరకు తోపుడుబండ్లు, చిరువ్యాపారుల నుంచి గేట్ రుసుమును వసూలు చేస్తామని గతంలో చెప్పి ఇప్పుడు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. దీనివల్ల చిరు వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై కమిషనర్ స్పందించి తగ్గించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

సంక్షిప్తం

అరెస్టు చేసినా ఉద్యమాలు ఆగవు

తాడిపత్రిరూరల్, జనవరి 5 : అరెస్టు చేసినా, కేసులు పెట్టినా వర్గీకరణ ఉద్యమాలు ఆపమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దిరాజు స్పష్టం చేశారు. 30 పోలీసుయాక్టు అమల్లో ఉన్న దృష్ట్యా శుక్రవారం బైపాస్ రోడ్డుపై రాస్తారోకో చేయడానికి వెళుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. పెద్దిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాదిగలను మోసం చేశాడన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సూరి, లక్ష్మినారాయణ, బాబయ్య, రామక్రిష్ణ పాల్గొన్నారు.

రామన్న చౌదరి మృతికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి, జనవరి 5 : అనంతపురంలో శుక్రవారం మృతిచెందిన ఏడీసీసీ బ్యాంకు మాజీ అధ్యక్షుడు రామన్నచౌదరి మృతదేహానికి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు.

మట్కాబీటర్ల అరెస్టు

తాడిపత్రిటౌన్, జనవరి 5 : పట్టణంలోని సుంకులమ్మపాలెం, నంద్యాల రోడ్డు ప్రాంతాల్లో మట్కా నిర్వహిస్తున్న ఆరుగురిని శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెళ్లి మట్కా నిర్వహిస్తున్న గోపాల్‌రెడ్డి, షెక్షావలి, దస్తగిరి, ఇమాం, బాలతిరుపాలప్ప, ఈశ్వర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకొని వారినుంచి రూ.52,420 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

వాహనాల తనిఖీ

పెద్దవడుగూరు, జనవరి 5 : మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్లు, లైసెన్సులు, రికార్డులు లేని 21 వాహనాలకు రూ.2,935 జరిమానా విధించామని ఎస్ఐ తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు, వాహన అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

16 నుంచి మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

యల్లనూరు, జనవరి 5 : మండలంలోని మోడల్ స్కూల్ నందు 6వ తరగతి చదువుకునేందుకు ఈనెల 16 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. 2018-19 సంవత్సరానికి 6వ తరగతి చదవడానికి మీసేవలో 16 నుంచి ఫిబ్రవరి 16 వరకు గడువుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ నెలలో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఆలూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి


తాడిపత్రిలో మాట్లాడుతున్న అధికారులు


సీమంతాలు చేస్తున్న చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి

సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తాం : ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రిరూరల్, జనవరి 5 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్క లబ్ధిదారుడికి అందేలా టీడీపీ ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆలూరులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అర్హులై న లబ్ధిదారులందరికీ చేరడమే లక్ష్యంగా ప్రభు త్వం ముందుకెళుతోందన్నారు. పేదలు, బడు గు, బలహీనవర్గాలు, మైనార్టీల అభివృద్ధే ధ్యే యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకుని స ద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు పలువురు లబ్ధిదారులకు వృ ద్ధాప్య పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చే శారు.

తాడిపత్రిటౌన్‌లో : పట్టణంలోని 22వ వార్డు, ప్రకాశం హైస్కూళ్లలో శుక్రవారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, కమిషనర్ శివరామక్రిష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ పద్మావతి, వార్డు ఆఫీసర్ చాంద్‌బాషా, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, హఫీజుల్లా, శ్రీరాములు, శ్రీనివాసులు, సుజాత పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండలంలోని మల్లేపల్లి, అప్పేచర్ల, భీమునిపల్లి గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటాచలపతి, డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. విద్యార్థులకు చంద్రన్న బీమా స్కాలర్‌షిప్ ధ్రువపత్రాలను అందచేశారు. డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవమ్మ, టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, సూర్యనారాయణయాదవ్, శ్రీనివాసులనాయుడు, ఈఓఆర్డీ అలివేలమ్మ, ఏపీఓ రామక్రిష్ణారెడ్డి, ఏపీయం శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాడికిలో : ప్రజాసంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ వేలూరు రంగయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని కమలపాడు, గుడిపాడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు సభలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అవన్నీ అర్హులకు అందేలా చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. సభల్లో కమలపాడు సర్పంచ్ భీమేశ్వరరెడ్డి, గుడిపాడు సర్పంచ్ వన్నూర్‌బీ, మండల ప్రత్యేకాధికారి పవన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏపీఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ రంగనాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, ఏఓ లీనావసుంధర, డాక్టర్లు నాగేంద్ర, విజయలక్ష్మి, ఈఓపీఆర్‌డీ నాగమ్మ పాల్గొన్నారు.

విద్యా వికాసంపై ర్యాలీ : విద్యా వికాసం తోనే విద్యార్థుల్లో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు నాయక్, రవీంద్ర తెలిపారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యా వికాసంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. సదస్సులో విద్యార్థులు ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ నిర్మల, ఉపాధ్యాయులు తులసి, లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.


పెద్దవడుగూరులో మాట్లాడుతున్న ఈఓపీఆర్‌డీ


యాడికిలో మాట్లాడుతున్న ఎంపీపీ


బోధనోపకరణాలను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

నేటి నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు

నార్పల, జనవరి 5: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నార్పలలో శనివారం నుంచి మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని శుక్రవారం పీఈటీ నాగేష్ తెలిపారు. కబడ్డీ, పరుగుపందెం, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు బాలురు, బాలికలకు నిర్వహిస్తామన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

యల్లనూరు, జనవరి 5 : మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో శుక్రవారం మోహన్ ఇంట్లో 49 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రానికి స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు, ఫ్యాక్షన్ జోన్ సిబ్బందితో పాటు రూరల్ సీఐ సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తిమ్మంపల్లిలో నాకాబందీ నిర్వహించామన్నారు.

పెన్నా పరిశ్రమలో ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

తాడిపత్రిరూరల్, జనవరి 5 : మండలంలోని తలారిచెరువు వద్ద ఉన్న పెన్నా సిమెంటు కర్మాగారంలో శుక్రవారం పెన్నా రిక్రియేషన్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గెలుపొందినవారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ క్రిష్ణయ్య యాదవ్, పలువురు కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పప్పుశనగకు ఎర్రతెగులు

యల్లనూరు, జనవరి 5 : మండలంలో పప్పుశనగ పంటకు ఎర్రతెగులు సోకిందని రైతులు వాపోతున్నారు. పంట కాలవ్యవధి 90 రోజులు ఉండగా 60 రోజులు దాటినప్పటి నుంచి ఎర్రగా మారిపోతోంది. వెన్నపూసపల్లి, పాతపల్లి, జంగంపల్లి, యల్లనూరు, వెంకటాద్రిపల్లి గ్రామాల్లో పప్పుశనగ పంటను అధికంగా సాగుచేశారు. మొదట్లో ఈ పంట బాగా ఉన్నా ఎర్రతెగులు వ్యాపించడంతో నిలువునా ఎండిపోతోంది. తెగులు సోకిన పంటను రెండు మూడు రోజుల్లోపు కోయకపోతే పంట పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని రైతులంటున్నారు. ఎకరాకు 2-3 బస్తాలకు మించి దిగుబడి రాదని రైతులు అంటున్నారు. పంటకు సోకిన తెగులుకు మందులు పిచికారి చేయడానికి కూడా వీలులేకుండా పోయిందంటున్నారు. వ్యవసాయాధికారులు స్పందించి పంటలను కాపాడాలని వారు కోరుతున్నారు.


ఎర్రగా మారుతున్న పప్పుశనగ పంట

ఎస్కేయూ విద్యార్థుల సత్తా

ప్రాంగణ నియామకాలలో 24 మందికి ఉద్యోగాలు..



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో వీసీ, రిజిస్ట్రార్ కంపెనీ ప్రతినిధులు

ఎస్కేయూ, జనవరి5: శ్రీకృష్ణదేవ రాయ యూనివర్శిటీ విద్యార్థులు సత్తా చాటారు. రసాయన శాస్త్ర విభాగంలో రెడ్డీస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 24 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య రాజగోపాల్ మాట్లాడుతూ.. వర్శిటీలో మరిన్ని ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. ఉపాధి కల్పన దిశగా సిలబస్‌లో మార్పులు చేస్తామన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు, రసాయన శాస్త్ర విభాగాధిపతి రవీంద్రా రెడ్డి, ప్లేస్‌మెంట్స్ ఆఫీసర్ అనిత, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య నాగభూషణరాజు, ఆచార్య శుభ పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం: సాయిశ్రీ



పీజీ రెండో సంవత్సరంలోనే ఉద్యోగం రావటం ఆనందంగా ఉంది. క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావటంతో రాత పరీక్షలో సులభంగా నెగ్గా.

కమ్యూనికేషన్స్ మెరుగు పరచుకుంటా: స్వాతి



ఇంటర్వ్యూలో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరచుకోవాలని సూచించారు. అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చా. పీజీ కోర్సు రెండు నెలల్లో కమ్యూనికేషన్ సిల్క్ మెరుగు పరచుకుంటా.

రేపటి నుంచి పోలవరం కోసం మహా పాదయాత్ర

పుట్టపర్తి, జనవరి 5: పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహా పాదయాత్రను ఆదివారం నుంచి ప్రారంభిస్తున్నామని, జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మహా పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. పోలవరం సాధన కోసం ఆదివారం ధవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని, 9వ తేదీన పోలవరం వద్ద ముగింపు, 10న సామూహిక సత్యాగ్రహం నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలవరాన్ని కేంద్రమే పూర్తి చేయాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని, 2019లోపు ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మైలారపు రమణారెడ్డి, మనోహర్‌నాయుడు, చంద్రశేఖర్ గుప్తా, రంగన అశ్వర్థనారాయణ, గౌస్‌బాషా, అంజి, శంకర, రవీంద్ర పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న కోటా సత్యం తదితరులు

అతిథులు వచ్చేశాయ్..



(మొదటి పేజీ తరువాయి)

ఈకలతో చూడముచ్చట గొలిపే ఈ పక్షులు చూపరుల దృష్టిని ఇట్టే ఆకర్షిస్తాయి. ఆకాశంలో ఈ పక్షులు చేసే విన్యాసాలు ఎంత చూసినా తనివి తీరదు. ఈ పక్షుల కిలకిలరావాలు కనువిందు చేస్తాయి. సాధారణ కొంగల కంటే కాస్త పెద్ద సైజులో ఉండే ఈ పక్షులను స్థానికులు ఎర్ర కాళ్ల కొంగలు అని పిలుస్తారు. రష్యా, సైబీరియా వంటి శీతల దేశానికి చెందిన ఈ పక్షులు ప్రతి యేటా జనవరిలో ఇక్కడకు చేరుకుంటాయి. గ్రామంలోని రావి, చింత, వేప తదితర చెట్లలో ఈ పక్షులు గూళ్లు కట్టుకుని జంట జంటలుగా నివసిస్తాయి. సుమారు 6 నెలల పాటు పక్షులు ఇక్కడే ఉంటాయి. సంతానోత్పత్తి కోసమే ఇక్కడికి వస్తాయని శాస్త్రజ్ఞుల విశ్వాసం. ఈ పక్షులు గుడ్లు పెట్టి పొదిగి పిల్లలను చేస్తాయి. తమ పిల్లలకు రెక్కలు వచ్చి ఎగిరే శక్తి వచ్చేంతవరకు ఇక్కడే ఉంటాయి. అనంతరం జూన్, జూలై మాసాల్లో ఈ పక్షులు తమ పిల్లలను వెంట బెట్టుకుని స్వస్థలాలకు వెనుతిరుగుతాయి. ఈ పక్షులు చెరువుల్లోని చేపలు, పురుగులను ఆహారంగా తీసుకుంటాయి. తమ పిల్లలకు కూడా అదే ఆహారాన్ని తెచ్చి పెడతాయి. జంతుశాస్త్రంలో ఈ పక్షిజాతిని హైబిస్‌లుకాసిబేలస్ అంటారు. పక్షుల ఈ విధమైన వలసలను హైబర్నేషన్ అంటారు. వీటి దేహ నిర్మాణాన్ని పరిశీలిస్తే ఆడ, మగ పక్షులు ఒకేవిధంగా ఉంటాయి. ఒక్కో పక్షి 4 నుంచి 5 కేజీల బరువు, 3.50 అడుగుల ఎత్తు కలిగి ఉంటాయి. ఈ అందమైన పక్షులు పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. ఈ యేడాది వీరాపురం మండలంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయి. దీంతో వీరాపురం పరిసరాల్లోని చెరువులు నీటితో తొణికిసలాడుతున్నాయి. దీంతో పక్షుల మనుగడకు అనుకూలమైన పరిస్థితులు నెలకొన్నాయి.

తెగని పేచీ!

(మొదటి పేజీ తరువాయి)


ఇతర రాకపోకలకు నగరంలోని మాస్టర్‌ప్లాన్ ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు కీలకం. తాడిపత్రి, ఇతర ప్రాంతాల నుంచి నగరంలోకి ప్రవేశించే వాహనాలు, ఇతర భారీ వాహనాలను కూడా పాతూరులోకి ప్రవేశించకుండా ఈ మార్గంలో మళ్లించే అవకాశం ఉంది. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి వెళ్లే బస్సులు, ఇతర వాహనాలు, జాతీయ రహదారి నుంచి తాడిపత్రి, కడప వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు నగర ట్రాఫిక్‌లోకి వెళ్లి చిక్కుకోకుండానే ఎన్టీఆర్ మార్గ్ గుండా వెళ్లేందుకు అవకాశం ఉంది. తాడిపత్రి సమీపంలోని చెరువు కట్ట నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ సుమారు 1.3 కిలోమీటర్ల రహదారిని నిర్మించాల్సి ఉంది. ఇందులో భాగంగా సుమారు మూడున్నర ఎకరాల వరకూ ప్రైవేట్ స్థలాలు కూడా రోడ్డు నిర్మాణంలో వెళ్లనున్నాయి.

ఆది నుంచి వివాదమే....

అయితే ఎన్టీఆర్ మార్గ్ ఏర్పాటు ఆది నుంచి వివాదాస్పదంగా తయారైంది. నష్టపరిహారం కోసం పలుమార్లు ప్రైవేట్ స్థల యజమానులు కోర్టును ఆశ్రయించిన సందర్భాలున్నాయి. నేటికీ కూడా పలువురు కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికి ఈ వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. దీనికి తోడు నష్టపరిహారం పంపిణీ వ్యవహారం కూడా తెగని పేచీగా తయారైంది. 9 మందికి నష్టపరిహారం కింద రూ 5.50 కోట్లకు అంగీకార పత్రాలు మాత్రమే ఇచ్చారు. నేటికీ వారికి నష్టపరిహారం సొమ్ము అందించిన దాఖలాలు లేవు. అయితే ఈ అంగీకార పత్రాలు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులు కూడా అయిష్టంగానే వచ్చారన్న ఆరోపణలున్నాయి. పైగా వీరిలో కొందరు కోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ వివాదాలు పరిష్కారం కాకమునుపే ఇటీవల కొత్త సమస్య మొదలైంది. అదే మార్కింగ్ సమస్య. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ప్రైవేట్ స్థల యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఓ వర్గం ముడుపులు

ఈ పాలకవర్గం వచ్చాక 2016 మార్చి నెలలో సుమారు రూ.32 లక్షలు వెచ్చించి చెరువు కట్ట ప్రారంభం నుంచి రోడ్డు వేశారు. బీటీ రోడ్డు వేసే సమయంలోనే కొంత వివాదం నెలకొనడంతో కొంత భాగం వేసి పనులు నిలిపేశారు. రోడ్డు నిర్మాణం ఆపిన ప్రాంతం నుంచి భాగ్యనగర్ సర్కిల్ వరకు ఇటీవల అధికారులు రీ మార్కింగ్ చేపట్టారు. మూడు రోజుల పాటు ల్యాండ్స్ అండ్ సర్వే శాఖ, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, మండల సర్వేయర్ సర్వే చేశారు. అయితే గతంలో చేసిన సర్వే ప్రకారం ప్రైవేట్ స్థల యజమానులు తమ హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. అయితే అధికారులు మరోసారి సర్వే చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాస్టర్‌ప్లాన్ రోడ్డు మార్కింగ్‌ను అధికారులు ఇష్టారాజ్యంగా మారుస్తున్నారంటూ ప్రైవేట్ స్థల యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ స్థలంలోని సుమారు 15 అడుగుల నుంచి 20 అడుగుల వరకూ చొచ్చుకొస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు రెండు వైపుల ఉన్న స్థల యజమానులు అభ్యంతరం చెప్పారు. పైగా రోడ్డు అలైన్‌మెంట్‌ను మారుస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న మాదిరి కాకుండా మాస్టర్‌ప్లాన్ రోడ్డునే వంపులు తిప్పేందుకు సిద్ధమయ్యారన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. రీ మార్కింగ్ నేపథ్యంలో ఓ వర్గం ప్రైవేట్‌వ్యక్తుల నుంచి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులకు ముడుపులు కూడా ముట్టాయన్న విమర్శలున్నాయి. ఈ కారణంగానే మాస్టర్‌ప్లాన్ రోడ్డులో మార్కింగ్ పేరుతో అధికారులు మాయాజాలం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. తమకు అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయిస్తామంటున్నారు. ఇప్పటికే పలు కోర్టు కేసుల నడుమ వివాదాల కేంద్రంగా మారిన ఈ రహదారి నిర్మాణం ఇప్పుడు మరో సమస్య మజిలీని చేరుకుటోంది. అయితే అధికారులు మాత్రం నేటికి నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నారు. దీంతో ఎన్టీఆర్ మార్గ్ సమస్య అపరిష్కృత సమస్యగా మారిన నగరాభివృద్ధిలో జటిల సమస్యగా మారుతోంది.



వేణుగోపాల్‌నగర్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు

భక్తిశ్రద్ధలతో సంకష్ట చతుర్థి పూజలు

అనంతపురం టౌన్, జనవరి 5: సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు ఆలయాల్లో పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడవరోడ్డులోని షిరిడీసాయి మందిరంలో సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలోని సంకష్ట గణపతికి ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం రుత్వికులు భక్తులతో సంకష్ట వ్రతాన్ని ఆచరింపజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సద్గురు సాయినాథ్ మందిరం...

వేణుగోపాల్‌నగర్‌లోని సద్గురు సాయినాథ మందిరంలో సంకష్ట గణపతికి వెండి కవచంతోపాటు వివిధ రకాల పుష్పాలతో నేత్ర మనోహరంగా అలంకరించారు. భక్తులు సామూహికంగా సంకష్ట వ్రతాన్ని ఆచరించారు. మహామంగళహారతి నివేదన అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాద వినియోగం గావించారు.

వినియోగదారులను ఇబ్బంది పెట్టకండి

అనంతపురం రూరల్, జనవరి 5: సమస్యలపై కార్యాలయాలు వచ్చే విద్యుత్ వినియోగదారులను ఇబ్బందిపెట్టకుండా సకాలంలో వారిపనులను పూర్తీచేసి పంపాలని డీఈ నారాయణనాయక్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో అనంతపురం డివిజన్ పరిధిలోని సబ్ ఇంజనీర్లు, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ నారాయణనాయక్ మాట్లాడుతూ... మీకోసం, మీసేవ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వినియోగదారులకు సకాలంలో సేవలు అందించాలన్నారు. అదే విదంగా రైతుకు సంబంధించిన సేవల్లో నిర్లక్ష్యం చేయద్దన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.



పసి బిడ్డ..
పరాయి బిడ్డ..
తన కన్న బిడ్డ..
అన్నది కూడా మరచి..
కామంతో కళ్లు మూసుకుపోయి..
అఘాయిత్యాలకు ఒడిగట్టిన..
అకృత్యాలకు పాల్పడిన..
మానవ మృగాలకు..
ఇది మరణ శాసనమే..
ఒక్క రోజు కాదు..
రెండ్రోజులు కాదు..
వరుసగా మూడ్రోజులు..
అనంతపురం ప్రత్యేక కోర్టు..
ముగ్గురు కామాంధులపై..
యావజ్జీవ కారాగార శిక్షలు విధించి..
సంచలనం సృష్టించింది..
మానవ మృగాల వెన్నులో..
వణుకు పుట్టిస్తోంది..

మానవ మృగాలకు యావజ్జీవ శిక్షలు

పసి పాపలపై అత్యాచార కేసుల్లో అనంతపురం కోర్టు సంచలన తీర్పులు..

మూడు రోజులు.. ముగ్గురికి జీవిత ఖైదీ..



అనంతపురం లీగల్, జనవరి 5: పసి పాపాలపై అత్యాచారాలకు బరితెగిస్తున్న మానవ మృగాలపై అనంతపురం ప్రత్యేక న్యాయస్థానం కొరడా ఝుళిపిస్తోంది. యావజ్జీవ కారాగార శిక్షలతో హడలెత్తిస్తోంది. ఈనెల 3 నుంచి వరుసగా మూడ్రోజులపాటు ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షలు విధించి, సంచలనం సృష్టించింది. వరుసగా మూడు రోజుల పాటు ముగ్గురు నిందితులపై వేర్వేరు కేసుల్లో వరుసగా శిక్ష విధించడం న్యాయవాద వర్గాల్లో చర్చనీయాంశమైంది. అందులోనూ బాలికలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం కిందే కావటం గమనార్హం. ఇలా ఒకే రకం కేసుల్లో వరుసగా తీర్పులు రావటం ఇదే మొదటిసారని పలువురు న్యాయవాదులు పేర్కొంటున్నారు. బుధవారం బత్తలపల్లికి చెందిన శ్రీరాములు, గురువారం కంబదూరు వాసి రామాంజనేయులు, శుక్రవారం పుట్టపర్తికి చెందిన ముత్యాలుకు యావజ్జీవ కారాగార శిక్షలు విధించటం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నేరాల్లో కఠిన శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. బాధితుల పక్షాన కేసులను వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బుడేన్‌సాబ్‌ను న్యాయవాదులు, బాధితులు అభినందించారు.

దళిత బాలికపై అత్యాచారం కేసులో యావజ్జీవం

దళిత బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు కురుమల చిన్న ముత్యాలుకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ స్థానిక అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పు చెప్పింది. పుట్టపర్తికి చెందిన కురుముల చిన్న ముత్యాలు అక్కడే మండల పరిషత్ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. పాఠశాలలో అదే గ్రామానికి చెందిన దళిత బాలిక నాలుగో తరగతి చదువుతూ, హాస్టల్‌లో ఉండేది. 2015 సెప్టెంబర్ 14న మధ్యాహ్నం పాఠశాల ముగిశాక బాలిక సోదరితో కలిసి ఇంటికి బయల్దేరింది. చెప్పులు మరచిపోవటంతో వెనక్కి వచ్చింది. ఆ సమయంలో అక్కడే ఉన్న చిన్న ముత్యాలు బాలికను బాత్‌రూమ్‌లోకి లాక్కెళ్లి, లైంగిక దాడి చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక విషయాన్ని హాస్టల్ వార్డెన్, ఇంట్లో తల్లికి తెలిపింది. మరుసటి రోజు ఉదయం పుట్టపర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు. విచారణలో భాగంగా కోర్టు 12 మంది సాక్షులను విచారించింది. నిందితుడిపై నేరం రుజువవటంతో యావజ్జీవ కారాగార శిక్ష, రూ.50 వేల జరిమానా, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద మరో రూ.50 వేల జరిమానా, అత్యాచారానికి ఐదేళ్ల జైలు, మరో రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక్కో కేసుకు ఆరునెలల చొప్పున జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.

తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన రైల్వే అదనపు డీజీపీ



తిమ్మమ్మ మర్రిమాను వద్ద రైల్వే అదనపు డీజీపీ కిషోర్ దంపతులు

నంబులపూలకుంట, జనవరి 5: మండలంలోని గూటిబైలు గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధ తిమ్మమ్మ మర్రిమానును ఏపీ రైల్వే అదనపు డీజీపీ కిషోర్ శుక్రవారం సందర్శించారు. ఆయన తిమ్మమాంబ ఆలయం వద్దకు రాగానే ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అదనపు డీజీపీ దంపతులు ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం తిమ్మమ్మ మర్రిమాను వద్ద పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. మర్రిమానును అభివృద్ధి చెందాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీలక్ష్మి, సీఐలు, ఎస్ఐలు, ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో మోజెస్

తాడిపత్రి, జనవరి 5: ఉద్యోగాల పేరిట లక్షలు వసూలు చేసి, పరారీలో ఉన్న మోజెస్‌ను శుక్రవారం పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. 2014లో తాడిపత్రి పట్టణ, పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగులకు వల పన్ని ఆర్టీఓ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని పెద్దఎత్తున డబ్బు వసూలు చేశాడు. అప్పట్లో బాధితులు మోషెస్‌పై పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పట్నుంచి పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, విచారిస్తున్నట్లు తెలిసింది.

మహిళను చంపి.. సంచిలో కట్టి..

ధర్మవరంఅర్బన్, జనవరి5: మహిళ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం రాత్రి అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మవరం ఇన్‌చార్జి డీఎస్పీ రామవర్మ మాట్లాడుతూ.. నార్పలలోని చౌడమ్మ కట్ట వద్ద నివసిస్తున్న పెరవని జ్యోతి భర్త రామకృష్ణ 8 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. జ్యోతి నార్పలలోని తన పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుండేది. బుక్కరాయసముద్రం మండలం సంజీవపురం గ్రామానికి చెందిన కిల్లా నాగముని.. జ్యోతి పొలంలోకి కూలికొచ్చేవాడు. జ్యోతితో నాగముని పరిచయం పెంచుకుని, వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో జ్యోతి తన చిన్నమామ కొడుకు ముత్యాలప్పతో వివాహేతర సంబంధం పెట్టుకుందని నాగముని అనుమానం పెంచుకున్నాడు. ఇదే విషయమై ఆమెతో గొడవ పడేవాడు. జ్యోతిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. డిసెంబర్ 7న ధర్మవరం పట్టణంలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చిన జ్యోతి తిరిగి నార్పలకు బస్సులో వెళ్లింది. విషయం తెలుసుకున్న నాగముని ఆమెకు ఫోన్ చేసి, బొందలవాడ గ్రామ సమీపంలోని సత్యసాయి వాటర్‌ప్లాంటు వద్ద దిగాలని చెప్పాడు. అనంతరం తన ద్విచక్ర వాహనంలో జ్యోతిని ఎక్కించుకుని బొందలవాడ-సంజీవపురం కెనాల్ రోడ్డు వద్దకు తీసుకెళ్లి, గూని వంక బ్రిడ్జి వద్ద వాహనాన్ని ఆపాడు. ఆమెతో గొడవ పెట్టుకున్న నాగముని చీరకొంగుతోనే జ్యోతి గొంతు బిగించి, హత్య చేశాడు. శవాన్ని గోనె సంచిలో కట్టేసి, కాలువలోకి పడేసి వెళ్లిపోయాడు. ఇంటికి చేరుకున్న నాగముని వాహనాన్ని అక్కడ ఉంచి పారిపోయాడు. గురువారం కాలువలో జ్యోతి శవం కనిపించటంతో పోలీసులు పట్టుకుంటారన్న భయంతో నార్పల వీఆర్‌ఓ రవి సమక్షంలో ధర్మవరం పోలీసుల వద్ద లొంగిపోయాడు. సమావేశంలో ఎస్ఐలు జయానాయక్, హర్ష, సిబ్బంది పాల్గొన్నారు.



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జి డీఎస్పీ రామవర్మ

సంక్షిప్తం

రైలు కింద పడి ఇద్దరి ఆత్మహత్య

అనంతపురం సెంట్రల్, జనవరి5: జిల్లా కేంద్రంలో వేర్వేరు కారణాలతో శుక్రవారం రైలు కింద పడి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. భర్త తాగుడుతో విసిగి ఓ మహిళ, అనారోగ్యంతో మనస్తాపం చెందిన ఓ వృద్ధుడు బలవంతంగా ప్రాణం తీసుకున్నారు. నగరంలోని ఎంజీ కాలనీకి చెందిన వరలక్ష్మి (25)కి తన కాలనీకే చెందిన నాగార్జునతో 4 సంవత్సరాల క్రితం వివాహమైంది. ఏడాదిగా భర్త తాగుడుకు బానిసై కుటుంబ పోషణ గాలికొదిలేశాడు. ఇదే విషయమై ఆమె భర్తతో గొడవ పడుతుండేది. తాగుడు మానుకోవాలని కోరేది. అయినా అతడిలో మార్పు కనిపించలేదు. ఇక భార్య మారడని మనస్తాపం చెందిన ఆమె శుక్రవారం తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) వద్ద రైలు కింద పడి, ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసు రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని, శవాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అనారోగ్యంతో వ్యక్తి..

అనారోగ్యంతో బాధపడుతూ అనంత నగరానికి చెందిన మహబూబ్‌బాషా (50) శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రుద్రంపేట బైపాస్ విశ్వశాంతి నగర్‌కు చెందిన మహబూబ్ బాషా నగరంలోని ఓ సప్లయర్స్ షాపులో పనిచేస్తుండేవాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. పనిచేయలేని స్థితిలో ఉండేవాడు. దీంతో కొద్దిరోజులుగా నగరంలోని పలు దేవాలయాల వద్ద కాలక్షేపం చేస్తుండేవాడు. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెందిన మహబూబ్‌బాషా హెచ్చెల్సీ సమీపంలోని ఎర్రనేల కొట్టాల వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడికి భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రైల్వే జమేదార్ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకుని, పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నేటి నుంచి మదర్సాల వలంటీర్లకు శిక్షణ

అనంతపురం అర్బన్, జనవరి5: ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం నడుపుతున్న మదర్సాల్లో పని చేస్తున్న వలంటీర్లకు శనివారం నుంచి శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం, అలెస్కో బాలమురళి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. శనివారం నుంచి ఈనెల 10వ తేదీ వరకూ శిక్షణ కొనసాగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రశాంతి జిల్లా సమాఖ్యలో రెసిడెన్సియల్ వసతి పద్ధతి లో శిక్షణ ఇస్తున్నామన్నారు. బోధనలో పాటించాల్సిన మెలకువలు, టెక్నాలజీపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలోని అన్ని మదర్సాల్లో పని చేస్తున్న వలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

» ప్రతి ఏటా సంక్రాంతికి ఉత్సవాలు

» ముస్తాబవుతున్న ఆలయం

» ప్రతి శుక్ర, మంగళవారం ప్రత్యేక పూజలు

మహిమగల తల్లి మహంకాళమ్మ..





దేవాలయము, ముఖద్వారము





అమ్మవారి మూలవిరాట్

ధర్మవరం రూరల్, జనవరి 5: మహిమ గల తల్లి... భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారు.. అనేక మంది భక్తులు ఇలవేల్పుగా కొలిచే మహంకాళమ్మ ఆలయం మండలంలోని గొట్లూరు గ్రామంలో వెలసింది. అమ్మవారికి ప్ర తి మంగళ, శుక్రవారాల్లో ప్రత్యేకపూజలు నిర్వ హిస్తారు. ఆలయంలో వేపమండలు, కుంకుమ, పసుపు, రకరకాలు పూలతో విశేషపూజలు నిర్వ హిస్తారు. దాదపుగా 300 సంవత్సారాల కిందట అమ్మవారికి బండరాళ్లతో చిన్నగుడిని నిర్మించా రు. అప్పట్లో గ్రామపెద్దలు ఊరికి గ్రహ పీడ సోకకుండా... గ్రామానికి రక్షణగా ఊరి వెలుపల అమ్మవారిని నెలకొల్పారు. అప్పట్లో చిన్న గుడి కట్టించారు. అదే నేడు మండలంలో ఓ ప్రముఖ దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా అమ్మవారికి సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో అమ్మవారికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉత్స విగ్రహాన్ని గ్రా మంలో ఊరేగిస్తారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు అమ్మవారికి భక్తులు జ్యోతులు, బోనాలు సమ ర్పిస్తారు. ఉత్సవాల్లో అమ్మవారిని కూరగాయా లు, పండ్లతో ప్రత్యేకంగా ఆలంకరిస్తారు. అలాగే అమ్మవారికి ప్రతి వారంలో మంగళవారం, శుక్రవారం విశేషపూజలు నిర్వహి స్తారు. ప్రతి వారం అమ్మవారి దర్శనం కోసం కడప, నెల్లూరు, కర్ణాటక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో భక్తు లు వస్తుంటారు. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు భోజనవసతి కల్పిస్తున్నారు. ముఖ్యంగా ఇంట్లో సమస్యలు, ఆరోగ్య సమస్యలపై భక్తులు వస్తుంటారని ఆలయ పూజరి తెలిపారు. ఆలయ కమిటీ విరాళాలు సేకరించి 2102 సంవత్సరంలో నూతన ఆలయాన్ని నిర్మించారు.



కోర్కెలు తీర్చేతల్లి ..

భక్తులు అమ్మవారిని కోర్కెలు తీర్చే తల్లిగా కొలుస్తారు. అమ్మవారి దర్శనం సుదూర ప్రాం తాల నుంచి ప్రతి మంగళవారం, శుక్రవారం వస్తుంటారు. మహంకాళమ్మ ఎంతో మహిమా న్విత దేవతగా భక్తుల ప్రగాఢ నమ్మకం,. ఆమ్మవారికి వేపమండలు, పూలు, ఫలాల ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తాం. ప్రతి ఏటా సంక్రాంతికి ఉత్సవాలు నిర్వహిస్తాం.

- కాటమయ్య, ఆలయపూజరి

మహిమాన్విత..

మల్లిపల్లి మహాలక్ష్మి చౌడేశ్వరి అమ్మవారు

» రూ.72లక్షలతో జీర్ణోద్ధరణ పనులు, నూతన ఆలయ నిర్మాణం

» ప్రతియేటా కన్నులపండువగా అమ్మవారి జాతర

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5 : భక్తుల కొంగుబంగారంగా... మహిమాన్విత మల్లిపల్లి మహాలక్ష్మిచౌడేశ్వరీ అనాదిగా పూజలందుకుంటోంది. మండల పరిధిలోని మల్లిపల్లిలో వెలసిన అమ్మవారి ఆలయానికి ఎంతో ప్రాచీన చరి త్ర కలదు. సుమారు 400ఏళ్ల క్రితం... అమ్మవా రు ఇక్కడ కొందరు పశువుల కాపరులకు దర్శనమిచ్చి తనకు ఆలయం నిర్మించి ఇవ్వాలని కోరినట్లు భక్తులు చెబుతుంటారు. ఆనాడు బలిదానంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వ చ్చారు. అమ్మవారికి తొగట వీర క్షత్రియులు గండదీపాలు, జ్యోతి మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారిని జాతర నిర్వహిస్తే పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉంటామని భక్తుల నమ్మకం. దీంతో ప్రతియేటా క్రమం తప్పకుండా జాతర నిర్వహి స్తున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. కర్ణాటక ప్రాంతం నుంచే కాకుండా ప్రత్యేకంగా ధర్మవరం, వైఎస్‌హెచ్ కోట నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. జాతరలో బలితో పాటు నా రదాలు (గొంతు, నాలుకకు దబ్బలాలు) గుచ్చే కార్యక్రమం కొనసాగినా ఏ భక్తుడు బాధ పడలేదనేది అతిశయోక్తి కాదు. ఇటీవల గ్రామస్థులు, భక్తులు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ పునరుద్ధరణ చేశారు. సుమారు రూ. 72లక్షల తో నూతన హంగులతో ఆలయాన్ని నిర్మించారు. ఇదే ప్రాంగణంలో రూ. 14లక్షలు వెచ్చించి ఆంజనేయస్వామి ఆలయం ఏర్పాటుచేశారు.

8న జాతర

మహాలక్ష్మి చౌడేశ్వరి జాతరను ఈనెల 8న ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా 7వ తేది ఉదయం అమ్మవారికి గంగతీర్థాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, సాయం త్రం శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, 8వ తేదీన సూర్యోదయాత్పూర్వం అమ్మవారికి ప్రత్యేక పూజలు, గండ దీప జ్యోతి మహోత్సవం అనంతరం అమ్మవారం ఆలయం వద్ద జ్యోతి వెలిగించు కార్యక్రమం జరుగుతుందన్నారు.



ఇటీవల నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం



మహాలక్ష్మి చౌడేశ్వరి మాత



దుగ్గమ్మ దేవి మూలవిరాట్

ఊరికి రక్షగా దుగ్గమ్మ

» పదహారేళ్లకోసారి దేవర

రాయదుర్గం, జనవరి 5 : ఊరిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా, రోగాలు ప్రబలి నా, అశాంతి నెలకొన్నా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా అమ్మవారే కాపాడుతారనే ప్రగాఢ నమ్మకం కొండాపురం గ్రామస్థులది. నిత్య పూజలు అందుకుంటున్న దుగ్గమ్మకు రాయదుర్గం మండలంలోని డీ కొండాపురంలో ప్రత్యేక దేవాలయాన్ని నిర్మించారు. పూర్వం ఎప్పుడో గ్రామం మధ్యలో అమ్మవారి శిల స్వయం ఉద్భ వం అయిందని, అది గమనించి గ్రామస్థులు దేవాలయాన్ని నిర్మించి పూజలు చేస్తూ వచ్చినట్లు స్థానిక కథనం ప్రాచుర్యంలో ఉంది. అమ్మవారికి పూజలు చేసిన నాటి నుంచి గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపటమే కాకుండా సుఖ సంతోషాలతో జీవిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. దీంతో అమ్మవా రికి మూడు, ఏడు, తొమ్మిది సంవత్సరాల కొకసారి దేవర చేయడం ఆనవాయితీగా వస్తోందని వారు చెబుతున్నారు. పదహారేళ్ల క్రితం 2001లో దేవర చేశారు. తిరిగి ఈ నెల పదో తేదీన దేవరి చేపట్టనున్నారు.

రూ. పది లక్షలతో దేవాలయ నిర్మాణం

పురాతన కాలంలో నిర్మించిన దేవాలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామంలోని ప్రజలంతా కలసి ఆలయ పునరుద్ధరణకు విరాళాలు సేకరించారు. రూ. పది లక్షలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠతో పాటు గోపురాన్ని నిర్మించారు. ప్రత్యేక అలంకర ణలో ఆలయాన్ని తీర్చిదిద్దారు. గ్రామ నడిబొడ్డు న ఉన్న దుగ్గమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములైనట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు.

10న దేవర

పదహారేళ్ల అనంతరం ఈ నెల 10వ తేదీన అమ్మవారి దేవరను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. 9వ తేదీన దుగ్గమ్మకు జలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 10వ తేదీన దేవర చేస్తారు. దేవర కోసం గ్రామంలో ఉండే ప్రజలు పెద్దఎత్తున బంధుమిత్రులకు ఆహ్వానాలు పంపారు.



నూతనంగా నిర్మించిన దుగ్గమ్మ ఆలయం

ఖాద్రీ ఆలయ సమాచారం

కదిరిటౌన్, జనవరి 5 : ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో శనివారం నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు ఉదయం ఆలయ శుద్ధి, మొదటి గంట నివేదన నిర్వహిస్తారు. ఉదయం 5.30 నుంచి 6.30 వరకు సర్వదర్శనం. 7 నుంచి 10.30 అభిషేకాలు నిర్వహిస్తారు. 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు... తిరిగి సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8.30 వరకు సర్వదర్శనం. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11 గంటల నుంచి 2 వరకు శ్రీవారి అర్జిత కళ్యాణోత్సవం. మంగళవారం రాత్రి 7 గంటలకు వెండి రథోత్సవ సేవ. అనంతరం గుడి ప్రదక్షిణ, ఏకాంత సేవ. 9 గంటలకు ఆలయ తలుపుల మూసివేస్తారు.

కసాపురం ఆలయంలో పూజా కార్యక్రమాలు

గుంతకల్లురూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం నుంచి శుక్రవారం వరకూ జరిగే పూజా కార్యక్రమాలు... శనివారం నుంచి ప్రతిరోజూ మూలవిరాట్టుకు వేకువజామునే, పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, ఆర్జిత సేవలు నిర్వహిస్తారు. ప్రత్యేకంగా ఆదివారం రాత్రి ఆంజనేయస్వామి ఉత్సవమూర్తికి ప్రాకారోత్సవం ఉంటుంది. ప్రత్యేకంగా 7వ తేదీ ఆది వారం పుష్యమాసం షష్టి, ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా పుష్యార్క హోమం నిర్వహిస్తారు. అనంతరం ఆర్జిత సేవలు. అలాగే 9వ తేదీ మంగళవారం పుష్యమాసం అష్టమి, చిత్త నక్షత్రం సందర్భంగా పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. రాత్రి శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు. బుధ, గురు, శుక్రవారాల్లో యథాప్రకారం ఆలయంలో వేకువ జామునే సాధారణ పూజలు, ఆర్జిత పూజలు నిర్వహిస్తారు.



నీటితో కళకళలాడుతున్న బుక్కపట్నం చెరువు

నిండిన సంబరం!

- ఏళ్లుగా.. సరైన వానల్లేవు..
- వంకలో ప్రవాహాల్లేవు..
- చెరువులో నీళ్లు లేవు..
- చేలో పంటల్లేవు..

- బోర్లన్నీ ఎండిపోయాయి..
- మడి కట్లు మట్టి కొట్టుకుపోయాయి..
- మడి చేలు బీళ్లయ్యాయి..
- ఎటుచూసినా.. ఎడారే..

- ఏటా పండుగలొస్తున్నాయి.. పోతున్నాయి..
- ప్రజలు కూడా వాటిని చేసుకుంటున్నారంతే..
- పంట పండ లేదు.. ఇంట ఆనందం లేదు..

- ఇన్నేళ్లకు సంక్రాంతి పండుగొచ్చింది..
- బుక్కపట్నం చెరువుకు నీరు తెచ్చింది..
- అందరికీ ఆనందం పంచింది..
- అసలైన క్రాంతి నింపింది..



భూగర్భ జలాలు పెరగటంతో మోటారులో పుష్కలంగా వస్తున్న నీరు

వరిని సాగు చేస్తున్న దృశ్యం

- జలకళలాడుతున్న బుక్కపట్నం చెరువు
- పదేళ్ల తరువాత నిండిన వైనం
- తీరనున్న 120 గ్రామాల దాహార్తి..
- సాగులోకి రానున్న వేలాది ఎకరాలు..

కొత్తచెరువు, జనవరి5: సంబరం నిండింది. సాగరాన్ని తలపించే, రాయలసీమలోనే రెండో అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు నిండింది. ఈ చెరువులో నీరుంటే వేలాది ఎకరాలు పచ్చగా కళకళలాడేవి. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో తాగునీటి సమస్య తీరేది. పదేళ్లుగా చెరువులో చుక్క నీరు లేదు. బోరుబావులు ఎండిపోయి, భూములన్నీ బీళ్లుగా మారాయి. దీంతో రైతన్నకు గుండెకోత మిగిలింది. ఈ ఏడాది హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో చెరువు నింపారు. దీంతో చెరువు నిండి తొణికిసలాడుతోంది. ప్రజలు, రైతుల్లో ఆనందమే ఆనందం. బుక్కపట్నం చెరువు పదేళ్ల తరువాత నిండింది. 0.541 టీఎంసీల నీటితో జలకళ సంతరించుకుంది. మరువ పారేందుకు సిద్ధంగా ఉంది. ఈ చెరువు కింద అధికారికంగా 3,173 ఎకరాలు, అనధికారికంగా 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది.



బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల్లోని 40 గ్రామాల సాగు నీటి అవసరాలు, 120 గ్రామాల దాహార్తి తీరనుంది. ఇప్పటికే భూగర్భజలాలు పెరగడంతో రైతన్నలు వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్థానిక కొత్తచెరువమ్మ ఆలయం వద్ద బుక్కపట్నం చెరువుకు జలహారతి ఇచ్చేందుకు విచ్చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

పంటపై ఆశ వదులుకున్న వేళ..




పదేళ్లుగా చెరువులో నీరు లేక బోర్లన్నీ ఎండిపోయి, భూములను బీడు పెట్టుకున్నాం. వర్షాలు లేక పంటలపై ఆశే వదులుకున్నాం. ఈ పరిస్థితుల్లో కృష్ణాజలాలతో చెరువు నిండటంతో వేల ఎకరాలు సాగులోకి రానున్నాయి.

- రైతు రెడ్డప్ప, కొత్తచెరువు



వరిని సాగు చేస్తున్న దృశ్యం

భూములన్నీ సాగులోకొస్తాయి



బోర్లు ఎండిపోయి, పంటలు పండించలేక, చేసిన అప్పులను తీర్చలేక ఇబ్బందులు పడ్డాం. కృష్ణా జలాలతో చెరువు నింపటంతో మా భూములు సాగులోకొస్తాయి.

- రైతు శ్రీనివాసులు, కొత్తచెరువు

కానరాని జోగప్ప!

కథ కంచికి

సంక్రాంతి పండుగ వచ్చిందంటే వారంపాటు జో గప్పలు సందడి చేసేవారు. ఇంటింటికీ తిరుగుతూ పురాతన కథలు, పద్యాలు పాడేవారు. వారికి ప్రజలు ధాన్యం ఇ చ్చుకునేవారు. జోగప్పలు రంగురంగుల వేషధారణల్లో తంబుర చేత పట్టుకుని ఇళ్ల వద్దకు వచ్చి పాండవుల కథలను వివరించేవారు. అర్జునుడు.. జోగప్ప వేషం వేసి, తన తల్లి వద్దకే వచ్చి భిక్షాటన చేశాడనీ, ఆమె బిడ్డను గుర్తించలేకపోయిందని వారు చెబుతున్నారు. ఇలా పురాతన కథలను వివరించే జోగప్ప కనిపించకుండా పోతున్నాడు. ఇప్పుడు అక్కడక్కడా మాత్రమే కనిపిస్తున్నారు.

(కొత్తచెరువు, జనవరి 5)



వేషధారణలో జోగప్ప



పితికిబేడల కూర.. చిరుధాన్య దోసె..

పంటే పంట..!



పితికి బేడలు..



అనప గింజలు..

సంక్రాంతి ప్రత్యేకం పిండి వంటకాలు. పండుగ మూడు రోజులూ రుచికరమైన వంటకాలు చేసుకుంటారు. వాటిలో పితికిబేడల కూర, చిరుధాన్యాలతో చేసిన దేసెలు ఎంతో ప్రత్యేకం. గతంలో రైతులు సద్దపంట విరివిగా సాగు చేసేవారు. అందులో నవధాన్యాలను ఉండేట్లు చూసేవారు. ప్రత్యేకించి చాళ్లలో అనప గింజలు వేసేవారు. సంక్రాంతి పండుగ సమయంలో అనప కాయలు దిగుబడి వచ్చేవి. కొత్తగా పండిన అనపకాయలను ఉడకబెట్టుకుని తినడమేకాక, వాటిని ఒలిచి గింజలను నానబెట్టేవారు. తెల్లవారుజామునే లేచి నానబెట్టిన అనప గింజలను పితికి పితికి బేడలు తీస్తారు. వీటికి మసాలా దినుసులు కలిపి, కూరగా వండేవారు. పండిన బియ్యం, సద్దలు పిండి చేసి, దోసెలు వేస్తారు. వీటిలో వేరుశనగ విత్తనాల పిండి, అలసందలు, పెసలను నూర్పిడి చేసిన పిండి కలుపుతారు. మరికొన్ని చిరుధాన్యాల గింజల పిండిని దోసెలు వేయటానికి వినియోగిస్తారు. అన్ని చిరుధాన్యాలను మిశ్రమంగా చేసిన తరువాత వాటిని దోసెలుగా వేస్తారు. ఇంటిల్లిపాదీ పితికిబేడల కూర, చిరుధాన్యాల దోసెలను విందుగా ఆరగించేవారు. ఇలాంటి రుచికరమైన పిండి వంటలు తయారు చేసుకుని, అప్పుడు ఎంతో సందడిగా గడిపేవారమని పెద్దలు నెమరేసుకుంటారు. ఆ రోజులు, ఆ రుచులే వేరని అంటుంటారు.

(కదిరి ఫీచర్స్, జనవరి 5)





నోరూరించే దోసె, పితికిబేడల కూర, దోసె పోస్తున్న దృశ్యం..

What is myopia?



N. Sunilkumar
Senior Faculty

Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$
SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.


6. What is hypermetropia? How can it be corrected?

Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia.
Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.


Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.
When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.




Explanation:
When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.
The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).
As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.
Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.

8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.
In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r}$ = constant or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta = (i - r_1) + (e - r_2)$
$\delta = i + e - A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e
At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$
$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$
from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$
The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ ($\because PM = AB$) ...(i)

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention
$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v - (-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.
Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$
from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1 - 3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$

Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పరుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యుల జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి
డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే బోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏదీకాదు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్టమెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న ముండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. ఛందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురాపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పుర చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అధివస, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురందరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
డి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) భాగదుఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవాప - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థల్లోని ఎంబిఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

చంద్రబాబు కృషితోనే మహిళల అభివృద్ధి

- గెణిగెర జన్మభూమి సభలో మంత్రి కాలవ

కణేకల్లు, జనవరి 5 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితోనే నేడు అనేక మంది మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందారని, డ్వాక్రా సంఘాలకు పురుడుపోసిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని గెణిగెర గ్రామంలో నిర్వహించిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ యర్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళలు ఈ దేశానికే మార్గదర్శకులని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులను ఎవరైనా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించనన్నారు. ప్రధానంగా కణేకల్లు, బొమ్మనహాళ్ మండల హెచ్చెల్సీ రైతుల విషయంలో ఎవరూ వారి జోలికి వెళ్లరాదని ఆదేశించారు. జిల్లాలో గత 20 యేళ్లలో 15 యేళ్లు కరువు ఉన్నప్పటికి అనంత రైతులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారంటే... వారు ఈ దేశానికి ఆదర్శనీయులన్నారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో అదనపు తరగతుల ఏర్పాట్లు, ఫర్నీచర్, మరుగుదొడ్లు, వంట గదులు, ప్రహరీగోడ నిర్మాణం వంటి వాటికి రూ.42 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. వచ్చే యేడాదికల్లా నిధులు మంజూరైన వెంటనే ప్రభుత్వ విద్యాసంస్థల రూపురేఖలు మార్చుతామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 44650 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 37.57 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, కానీ కేవలం 14 వేలు మాత్రమే ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 30 లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారని ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో కూడి అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతుండటం శోచనీయమన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి నాణ్యమైన విద్య బోధించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా గతేడాది దాదాపు 327 మందిని ఇక్కడకు వేయించుకున్నామన్నారు. అలాగే గెణిగెర పంచాయతీలో రోడ్ల అభివృద్ధికి రూ.2.30 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

ఈ రాష్ట్రానికి చంద్రబాబే ఒక పెట్టుబడి అని, ఆయనకున్న పరిచయాలు, అనుభవం ద్వారా అహర్నిశలు రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తూ ఆదర్శవంతమైన సమాజం దిశగా పయనిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల గత పాలనలో నిలిచిపోయిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తూ ప్రజల అభివృద్ధికి పూర్తి భద్రత కల్పిస్తోందని చెప్పారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ పాతిమాబీ, జడ్పీటీసీ శారదమ్మ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటేశులు, మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, డీఎస్పీ వెంకటరమణ, టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, షేక్ ఫక్రుద్దీన్, లాలెప్ప, ఉప సర్పంచ్ ఆనంద్, బసవరాజు, సుదర్శన్, ఆది, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వన్నారెడ్డి, తహసీల్దార్ వాణిశ్రీ, ఎంపీడీవో రెహనాబేగమ్, ఎంఈవో బసవరాజుగౌడ్, సీడీపీవో పార్వతి, వెలుగు ఏపీఎం సర్దానప్ప, ఉపాధి హామీ ఏపీవో దేవరాజు, హౌసింగ్ ఏఈ వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకు వరం సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్

వీసీ ఆచార్య శ్రీనివాస్‌కుమార్

జేఎన్‌టీయూ, జనవరి 5 : సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ జేఎన్‌టీయూకు వరమని వైస్ చాన్స్‌లర్ ఆచార్య శ్రీనివాస్‌కుమార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూ విభాగాల ఆకస్మిక తనిఖీలలో భాగంగా శుక్రవారం మెకానికల్ విభాగాన్ని ఆయన సందర్శించారు. విభాగంలోని సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను పరిశీలించి విద్యార్థులను శిక్షణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 14 ల్యాబ్‌లలో ఇంత వరకు 1500 మంది విద్యార్థులు శిక్షణ పొందారని పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సెంటర్‌ను పరిశీలించనున్నారని, మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతామని పేర్కొన్నారు.

న్యూజిలాండ్‌పై అనంత గెలుపు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : న్యూజిలాండ్ హట్‌హక్స్‌పై అనంతపురం అకాడమీ జట్టు విజయం సాధించింది. ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్ ఆహ్వాన క్రికెట్ పోటీలలో భాగంగా శుక్రవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో అనంతపురం అండర్-14 అకాడమీ జట్టు, న్యూజిలాండ్ హట్‌హక్స్ అండర్-15జట్టు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. జాక్సన్ 51, హార్డింగ్ 38 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లలో లోహిత్‌సాయి 3, షకీబ్ 2 వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగి 37 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. జయక్రిష్ణ 73 పరుగులు సాధించాడు.

10న పెనుకొండకు మంత్రి లోకేష్ రాక

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే బీకే

పెనుకొండ టౌన్, జనవరి 5 : ఈనెల 10న పెనుకొండలో నిర్వహించే జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఐటీ, పంచాయతీ శాఖ మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే బీకే పార్థసారథి తెలిపారు. శుక్రవారం స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ఆయన సభా స్థలిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గోనిపేటలో రూ.6.2 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి, రూ.3 కోట్లతో పట్టణంలో రహదారులు, సీసీ రోడ్లు, రూ.5.2 కోట్లతో పట్టణానికి శాశ్వత మంచినీటి ఏర్పాట్లు చేశామన్నా రు. వీటన్నింటిని మంత్రి లోకేష్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ కొండయ్య, డీఈ మురళీమోహన్, ఇరిగేషన్ ఈఈ స్వరూ ప్, వైస్ ఎంపీపీ సిద్దయ్య, కేశవయ్య, సర్పంచ్ అశ్వర్థనారాయణ, సవిత, శ్రీరాములు పాల్గొన్నారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీకే

మందుల్లేవు... అయినా మాయమాటలు

- రోగులకు అందుబాటులో లేని 42 రకాల మందులు
- కంటి వైద్యానికి మందులు నిల్
- ఇది అనంత ఆస్పత్రిలో దుస్థితి

(అనంతపురం వైద్యం, జనవరి 5)

- ప్రభుత్వాసుపత్రిలో మందుల కొరతకు తావు లేదు. అన్ని రోగాలకు మందులు ఉన్నాయి. ఓపీ డిస్పెన్సరీ (మందుల కౌంటర్)లో అందుబాటులో లేకపోవచ్చు. మెయిన్‌స్టోర్‌లో ఉన్నాయి. మందులు లేవని చెప్పడం అవాస్తవం.

- ఈ మాటలు అన్నదెవరో కాదు. స్వయాన పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్. అనంతపురం ఎమ్మెల్యే తనిఖీ వెళ్లిన సందర్భంలో చెప్పిన మాటలివి.

అయితే క్షేత్రస్థాయిలో ఆయన మాటలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి. శుక్రవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఆంధ్రజ్యోతి పరిశీలనలో పలు వాస్తవాలు వెలుగు చూశాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మందుల్లేకున్నా ఉన్నట్లు బయటకు మాయ మాటలతో కప్పి పుచ్చుతున్నారు. అదెవరో కాదు... ఆ ఆస్పత్రి పర్యవేక్షకుడు. ప్రభుత్వాసుపత్రిలో దాదాపు 20కి పైగా విభాగాలు ఉన్నాయి. ఆ విభాగాల్లో వైద్యం కోసం వచ్చిన వారికి తక్షణ ఉపశమనం కోసం ఇవ్వాల్సిన 42 రకాల మందులు ఆందుబాటులో లేవు. మరీ ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన మందులు లేవంటే పరిస్థితి ఏ పాటిదో అర్థమవుతోంది. అంతేకాకుండా కంటి వైద్యానికి సంబంధించి పూర్తి స్థాయిలో మందుల్లేవంటే... ఆస్పత్రి పర్యవేక్షకుడి పని తీరు ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతోంది.

హూంకరింపుతోనే సరి...

ప్రభుత్వాస్పత్రిలో మందులు ఉన్నాయా లేదా? అని పర్యవేక్షణ బాధ్యతలు పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఇండెంట్ పెట్టాం.. వచ్చి ఉంటాయ్ లే అన్న ధోరణిలో ఆ అధికారి వ్యవహరిస్తున్నారు. కిందిస్థాయి అధికారులు కూడా ఉన్నతస్థాయి అధికారినే అనుసరిస్తున్నారు. ఫలితంగా రోగులకు అవసరమైన కనీస మందులు సైతం అందడం లేదు. ఇదిలా ఉండగా ప్రతిరోజు ప్రభుత్వాస్పత్రికి జిల్లా నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. దాదాపు 60 శాతం మందికి మందులు ఇవ్వడం లేదు. బీ కాంప్లెక్స్, క్యాల్షియం, ఐరన్ మాత్రలు కూడా ఇవ్వక పోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. బయట మందులు కొనుగోలు చేయలేకనే ఆస్పత్రికి వస్తే.. ఇక్కడా అదే పరిస్థితి ఎదురైతే ఎలా అని నిట్టూరుస్తూ వెనుతిరుగుతున్నారు. వారి పరిస్థితి అలా ఉంటే... కింది స్థాయి ఉద్యోగులు, సిబ్బంది పరిస్థితి మరోలా ఉంది. మందుల్లేవని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే ఆ సమస్యను పరిష్కరించాల్సింది పోయి హూంకరింపులతో సరిపెడుతున్నారు.

బాధ్యత ఎవరిది?

సర్వజనాస్పత్రిలో నిత్యం వైద్య సేవలు, రోగులకు అందించే మందులు, పర్యవేక్షణ తదితర సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాల్సిన అంశాలపై దృష్టిసారించాల్సిన ఆస్పత్రి సూపరింటెండెంట్ కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులపై తోస్తూ బాధ్యత నుంచి తప్పుకుంటున్నారన్న విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఆసుపత్రి ఉన్నతాధికారి వచ్చే రోగులను దృష్టిలో ఉంచుకుని కావాల్సిన మందులను ముందస్తుగా ఏపీఎంఎస్ఐడీఎస్ (సెంట్రల్ డ్రగ్ స్టోర్)కు ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలి. అక్కడ కూడా లేకపోతే ప్రైవేట్ బడ్జెట్‌తో మందులను కొనుగోలు చేసి అందించవచ్చు. కనీసం ఆ దిశగా కూడా చేయడం లేదు. గత కొన్ని రోజుల కిందటే ఇండెంట్ పెట్టాం కదా... ఆ మందులు వచ్చాయా..? లేదా అన్న విషయాన్ని కూడా ఆయన పరిశీలించకుండా ఉండటం (మందుల కొరత సమస్యే) నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. దీనికి తోడు ఆయా విభాగాల హెచ్‌ఓడీ వైద్యులు, స్టాఫ్‌నర్సులు మాత్రం కావాల్సిన మందులను ప్రతినెలా ముందుగానే నివేదిక రూపంలో అందజేస్తున్నామని చెప్పడం గమనార్హం. ఆస్పత్రిలో మందుల కొరత సమస్యపై కిందిస్థాయి సిబ్బందిదే తప్పిదమంటూ మెమోలు ఇచ్చి చేతులుదులుపుకుంటున్నారు.



తుఫాను నిర్వాసితుల సొమ్ము స్వాహా!

తనకల్లు, జనవరి 5: తుఫాను దాటికి ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మును రెవెన్యూ అధికారి స్వాహా చేశాడంటూ లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. మండలంలో 2017లో తుఫాను దాటికి ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం రూ.2.10 లక్షలు మంజూరు చేసింది. ఆ డబ్బును రెవెన్యూ అధికారి ఖాతాలోకి జమ చేసింది. ఆ అధికారి రూ.2.10 లక్షలను తన ఖాతా నుంచి విత్‌డ్రా చేసుకుని, 20 రోజులవుతోందనీ, ఇప్పటి వరకు తమకు అందజేయలేదని బాధితులు వాపోయారు. జన్మభూమి కార్యక్రమంలో ఈ నగదును పంపిణీ చేయాల్సి ఉండగా.. ఆ మేరకు ఇవ్వలేదు. దీంతో శుక్రవారం తవళం గ్రామ పంచాయతీలో తహసీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇళ్లు కోల్పోయిన డీ చెక్కవారిపల్లి వాసులు కదిరిలోని ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అధికారులు దర్యాప్తు చేయాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కదిరిటౌన్, జనవరి 5: పట్టణంలో రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై గుర్తుతెలియని వ్యక్తి (35) శుక్రవారం మృతి చెందాడు. మృతుడు టీషర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించినట్లు ఎస్‌హెచ్ఓ సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌కు వచ్చి, నీరు తాగిన అతడు కింద పడినట్లు ప్రయాణికులు తెలిపారు. వెంటనే ఎస్‌హెచ్ఓ సూర్యనారాయణ వచ్చి పరిశీలించారు. అతడు అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



శింగనమల

'ప్రతి విద్యార్థినీ ఆదుకుంటాం'

పుట్లూరు, జనవరి 5 : గ్రామాల్లో చదివే ప్రతి విద్యార్థినీ ఆదుకుంటామని అమ్మానాన్న సొసైటీ అధ్యక్షుడు చాలవేముల బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఎల్లుట్ల, కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఎల్లుట్లలో కుళ్లాయమ్మ అనే విదార్థినికి రూ.1500, దుస్తులు అందించారు. 114 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిద్ధరాంపురం జన్మభూమి సభలో మాట్లాడుతున్న విప్ యామినీబాల



యల్లనూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



యల్లనూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

చంద్రబాబుతోనే పారదర్శక పాలన సాధ్యం : విప్

బుక్కరాయసముద్రం, జనవరి 5 : ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే పారదర్శక పాలన సాధ్యమవుతుందని విప్ యామినీబాల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో ఐదోవిడుత జన్మభూమి-మనఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విప్‌తో పాటు నోడల్ అధికారి సోమశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు రామలింగారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పసుపుల హనుమంతురెడ్డి, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతనేని శ్రీధర్‌బాబు హాజరయ్యారు. విప్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి, అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. ఏ గ్రావనిఇకి వెళ్లినా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ నూతన భవనాలు దర్శనమిస్తున్నాయన్నారు. సిద్ధరాంపురానికి డబుల్ రోడ్డు వేసేందుకు రూ.3 కోట్ల నిధులును మంజూరు చేశామన్నారు. పసులూరు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.50 కోట్ల మంజూరయ్యాయన్నారు. గ్రామంలోని చెరువుకు నీటిని విడుదల చేయాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రదీప్, తహసీల్దార్ రామక్రిష్ణయ్య, టీడీపీ కన్వీనర్ అశోక్, పొడరాళ్ల రవీంద్రా, ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, జొన్నారామయ్య, కేశన్న, మల్లిఖార్జునరెడ్డి, గోవిందురెడ్డి, బోదన పాటి నాయుడు, సురేష్, మధు, ఎంపీటీసీలు జయమ్మ, ఆర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం : సిద్ధరాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని విప్ యామినీబాల, జడ్పీటీసీ రామలింగారెడ్డి ప్రారంభించారు. 57 ఎన్టీఆర్ పక్కాగృహాలకు భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మించిన పక్కాగృహాలకు గృహప్రవేశాలు నిర్వహించారు. శ్మశానవాటిక కోసం కేటాయించిన స్థలంలో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

పుట్లూరులో : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలందిస్తామని తహసీల్దార్ పుల్లన్న తెలిపారు. మండలంలోని బాలాపురం, గరుగు చింతలపల్లి, కుమ్మనమల గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. గరుగుచింతలపల్లిలో పింఛన్లపై గ్రామస్థులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. జన్మభూమి కమిటీలకే ప్రాధాన్యమిస్తున్నారని, నిజమైన అర్హులను గుర్తించడంలేదని వాపోయారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఏపీఓ గంగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాసులు, ఎస్ఐ సురేష్‌బాబు, సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి, ఓబుళనాయుడు, చంద్ర, నారాయణరెడ్డి హాజరయ్యారు.

యల్లనూరులో : మండలంలోని కల్లూరు, 85 నిట్టూరు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. కల్లూరులో జరిగిన కార్యక్రమంలో స్పెషలాఫీసర్ రాధాక్రిష్ణ పాల్గొన్నారు. సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డ్వాక్రా మహిళలకు రావాల్సిన 9నెలల వడ్డీ అందినట్లు ఏపీఎం సాంబశివుడు తెలిపారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు.

శింగనమలలో : పాలనలో ప్రజల భాగస్వామ్యం కల్పించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని జడ్పీటీసీ శాలిని అన్నారు. శుక్రవారం సోదనపల్లి, పీ మట్లగొంది గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆమెతోపాటు ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచులు వెంకటరమణ, ఆంజనేయులు పాల్గొన్నారు. శాలిని మాట్లాడుతూ మండలంలో సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఇస్తున్నామన్నారు. సోదనపల్లిలో దాదాపు రూ.1.75లక్షల అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ ఆర్ జయరాములు, ఎంఈఓ సాంబశివారెడ్డి, ఏపీఓ ఓబన్న, జేఈలు శ్రీనివాసులు, లత, ప్రసాద్, గంగాధర్, కరుణాకర్, ఏపీఎంలు చితంబరదొర, డీలర్ నాగేంద్ర, పుల్లయ్య, రామాంజనేయులు, డాక్టర్ రమణానాయక్, వినోద్, కృష్ణవేణి, ఆంజనేయులు, నాయక్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలి : ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని డ్పీటీసీ శాలిని అన్నారు. శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీఓ ఆర్ జయరాములు పాల్గొన్నారు.

నార్పలలో : ప్రజా సమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీ స్టాడింగ్ కమిటీ చైర్‌పర్సన్ ఆలం శిరీషా అన్నారు. వెంకట్ పౌండేషన్ ద్వారా త్వరలోనే బీ పప్పూరు గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ ఇళ్లు, ఇళ్లస్థలాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర వాటిపై ప్రజలు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఎంపీడీఓ సాల్మాన్‌రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్, ఏఈ వెంకట్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక : మండలంలోని గూగూడు, రంగాపురం గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ప్రభుత్వ విప్ యామినీబాల, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు రానున్నట్లు మండల కన్వీనర్ ఎర్నాగప్ప తెలిపారు. కార్యక్రమానికి వారితోపాటు ఆలం శిరీషా, ఆకుల అరుణ హాజరవుతారన్నారు.

గార్లదిన్నెలో : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని జడ్పీటీసీ సభ్యురాలు విశాలాక్షి పేర్కొన్నారు. మండల పరిధిలోని కోటంక, తిమ్మంపేట గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టీడీపీ జిల్లా నాయకుడు ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ, ఎంపీపీ నాగరాజు ముఖ్య అథితులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హీరా నాయక్, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ చంద్రనాయక్, వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ జయరాం, సర్పంచులు పెద్దక్క, ప్రభుదాసు, ఉప సర్పంచు యల్లారెడ్డి, వెంకట్రామిరెడ్డి, చల్లానాగరాజు, సుబ్బయ్య, విజేయుడు, మహేష్ పాల్గొన్నారు.

కోటంక చెరువుకు నీటిని విడుదల చేయండి : మండల పరిధిలోని కోటంక గ్రామ చెరువుకు హెచ్చెల్సీ నీరు విడుదల చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కోటంకలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సీపీఐ నాయకులు చెరువుకు నీరు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిదులు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని సర్దిచెప్పారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్, నారాయణస్వామి, రాజశేఖర్‌శెట్టి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

నార్పల, జనవరి 5: మండల కేంద్రంలోని ఓరుమొడిస్వామి ఆశ్రమంలో 7వ తేదీన నిర్వహించే సీపీఎం 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకుడు మహ్మద్‌రఫి, ప్రభుదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నార్పలలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఇళ్లస్థలాలు, బ్రిడ్జి, డిగ్రీ కాలేజి, 30 పడకల ఆసుపత్రి వివిధ సమస్యలపై మహాసభల్లో చర్చిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, రాయలసీమ కన్వీనర్ ఓబుళు హాజరవుతారని తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

శింగనమల, జనవరి 5: వేర్వేరు రోడ్డు ప్ర మాదాల్లో ము గ్గురు గాయపడ్డా రు. మండల కేం ద్రం సమీపంలోని మరవకొమ్మ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో ఇద్దరు గాయపడ్డారు. శింగనమల మండలం అలంకారాయునిపేట గ్రామానికి చెందిన రాజు, ఆలమూరుకు చెందిన మునేంద్ర, నార్పల మండలంలోని చామలూరు గ్రామానికి పనినిమిత్తం వెళ్లి ద్విచక్రవాహనంలో తిరిగి అనంతపురం వెళ్తుండగా మరవకొమ్మ వద్ద అనంతపురం-తాడిపత్రి రహదారిలో స్పీడ్‌బ్రేకర్ ఎక్కి అదుపుతప్పి తప్పి కింద పడ్డారు. గాయపడిన వారిని అనంతపురం ఆస్పత్రికి 108 వాహనంలో తరలించారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పుట్లూరులో : మండలంలోని పీ చింతలపల్లి గ్రామశివార్లలో ఉన్న బ్రహ్మంగారి మఠం వద్ద శుక్రవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో యల్లనూరు మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన పాండురంగడు గాయపడ్డాడు. ఇతను తాడిపత్రి నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఇతన్ని చికిత్స కోసం తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు.

అనంత వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

బుక్కరాయసముద్రం, జనవరి 5 : జిల్లా అభివృద్ధికి, రైతుల కోసం అనంత వెంకటరెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు వైసీపీ నేతలు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని రోటరీపురం గ్రామంలో దివంగత మాజీ ఎంపీ అనంతవెంకటరెడ్డి 18వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన కుమారుడు మాజీ ఎంపీ అనంతవెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివరామరెడ్డి, వైసీపీ సమన్వయ కార్యకర్తలు నదీమ్, పెద్దారెడ్డి పాల్గొని ఆయన సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనంతచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, జయచంద్రనాయుడు, నాగలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, రామక్రిష్ణారెడ్డి, రాధామనోహర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కళాశాలకు ఫ్యాన్లు వితరణ

శింగనమల, జనవరి 5: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ట్రాన్స్‌కో ఏఈ వెంకటప్రసాద్ శుక్రవారం ఫ్యాన్లు, ఎల్ఈడీ బల్బులు అందజేశారు. ఆయన తన సొంత నిధులతో నాలుగు ఫ్యాన్లు, 9 ఎల్ఈడీ బల్బులు ఉచితంగా కళాశాల సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, బాషా, అధ్యాపకులు సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల కలను సాకారం చేశాం : విప్

బుక్కరాయసముద్రం, జనవరి 5 : నియోజకవర్గంలోని చెరువులకు హెచ్చెల్సీ ద్వారా నీటిని నింపి రైతుల కలను సాకారం చేశామని విప్ యామినీబాల పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నారాయణప్ప చెరువుకు హెచ్చెల్సీ నీటిని గేట్లు ఎత్తి విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విప్ యామినీబాల, జడ్పీటీసీ రామలింగారెడ్డి, పర్వతినేని శ్రీధర్‌బాబు, అశోక్ హాజరయ్యారు. విప్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు నీరు ఇవ్వలేక పోయామన్నారు. ఇప్పటి నుంచి ప్రతి ఏడాది సాగునీరు విడుదల చేస్తామన్నారు. గతంలో ప్రతిపక్షాలు నీటి రాజకీయం కోసం అనవసరమైన అందోళనలు చేపట్టారన్నారు. వారికి ఈ నీరు విడుదలే సమాధానమన్నారు. కార్యక్రమంలో డీఈ నటరాజన్, ఏఈ శ్రీనివాసులు, సౌత్‌కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కుళ్లాయిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే వెంకటేశులు, కేశన్న, ఓబులపతి, మల్లేష్, లింగారెడ్డి, సర్పంచ్ రామానాయుడు, రెడ్డిపల్లి నాయుడు పాల్గొన్నారు.



కాలువకు హెచ్చెల్సీ నీటిని విడుదల చేస్తున్న విప్ యామినీబాల

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె, జనవరి 5: మండల పరిధిలోని కల్లూరు గ్రామం వద్ద శుక్రవారం మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. అనంతపురం పట్టణానికి చెందిన కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా పామిడి పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్నారన్నారు.

పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీపీఓ

నార్పల, జనవరి 5: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయాన్ని డీపీఓ సు ధాకర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మొదట రికార్డులు పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఇంటి, కొళాయి పన్నుల బకాయిలు చెల్లించేలా చూడాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు.

సీపీఎస్ రద్దు కోరుతూ

9న ధర్నా

యూటీఎఫ్ నేతల పిలుపు

అనంతపురం అర్బన్, జనవరి 5 : కాంట్రీబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం ఈ నెల 9న చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధాకర్, రమణయ్య మాట్లాడారు. సీపీఎస్ పెన్షన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు భద్రత లేకుండా చేస్తున్నదన్నారు. అనేక రాష్ట్రాల్లో ఉద్యోగుల ఆందోళనలతో సీపీఎస్ రద్దుకు ప్రత్యేక కమిటీలు నియమించాయన్నారు. మన రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 9న తాలూకా కేంద్రాలలో నిరసన ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరాజులు, ఉషారాణి, జయచంద్రారెడ్డి, కోటేశ్వరప్ప, అనిల్, రూత్, దేవేంద్రమ్మ, సరళ, సాయినాథ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తులు

డీఆర్‌ఓ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 5 : జిల్లా పరిధిలోని అర్హులు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌ఓ రఘునాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఏ ప్రాంతంలో నివసిస్తున్నా పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్థానికత విషయంలో కొందరు అభ్యర్థులను తప్పుదారిపట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లాలో 57 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నిర్దేశించిన విద్యా సంవత్సరంలో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టులకు ఎంపిక చేస్తామన్నారు. తప్పనిసరిగా నిర్దేశించిన క్లాసుల మార్కులిస్టు జత చేయాల్సి ఉంటుందన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్సుల్లో దరఖాస్తులను వేయాలన్నారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తులను రిజిష్టర్‌లో నమోదు చేసుకొని రసీదు కూడా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు 150 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: మరణశాసనం
గౌరీ	: జిమాంజి
గాయత్రి	: అమేజాన్
గౌతమి	: మళ్లీరావా
త్రివేణి	: టైగర్ జిందా హై
తరంగిణి	: ఒక్కక్షణం
తేజస్విణి	: సారథి
శాంతి	: హలో
సుధ	: 2 కంట్రీస్
స్వప్న	: సర్వాసిక్ రామ్
ఎస్వీ సినిమ్యాక్స్	: ఎంసీఏ
నీలిమా	: రాజా ది గ్రేట్

టీడీపీ సీనియర్ నేత..

రామన్న చౌదరి కన్నుమూత





నివాళులర్పిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు, పరిటాల శ్రీరామ్, రామన్న చౌదరి (ఫైల్‌ఫొటో)

మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలుగు తమ్ముళ్ల నివాళి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాలవ, పయ్యావుల కేశవ్

అనంతపురం అర్బన్, జనవరి 5: జిల్లా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సీనియర్ నాయకుడు రామన్న చౌదరి కన్నుమూశారు. కణేకల్లు మండలం ఎన్ హనుమాపురానికి చెందిన రామన్నచౌదరి టీడీపీ ఆవిర్భావ సమయంలో కీలకంగా పని చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు దివంగత సీఎం నందమూరి తారక రామారావుకు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురువారం రాత్రి జిల్లాకేంద్రంలోని స్వగృహంలో తుదిశ్వాస వదిలారు. 1985 నుంచి 1987 వరకు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1987 నుంచి 1990 వరకు ఏడీసీసీ బ్యాంకు జిల్లా చైర్మన్‌గా కొనసాగారు. ఆ తరువాత పదవులు లేకపోయినా పార్టీ కోసం పనిచేస్తూ ప్రస్తుత నాయక గణానికి పెద్దాయనగా ఉంటూ గౌరవింపబడుతూ వస్తున్నారు. అందుకే జిల్లాలోని తెలుగు దేశం పార్టీలో రామన్న చౌదరికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన మరణవార్త తెలుసుకుని టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి సంతాపాన్ని తెలియజేశారు. రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారధి, శాసన మండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్, అనంతపురం ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మేయర్ మదమంచి స్వరూప, యువనేత పరిటాల శ్రీరామ్, రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు, సీనియర్ నేతలు సరిపూటి సూర్యనారాయణ, వీరాంజినేయులు, బుగ్గయ్య చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, జయరాంనాయుడు, గుజరి వెంకటేష్, నగర టీడీపీ అధ్యక్షుడు అదినారాయణ, తెలుగు యువత నాయకులు నెట్టెం బాలకృష్ణ తదితరులు రామన్నచౌదరి మృతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా మంత్రి పరిటాల సునీత విజయవాడ నుంచి ఫోన్‌లో కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపాన్ని తెలియజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, పయ్యావుల శ్రీనివాసులు తదితరులు రామన్నచౌదరి మృతికి సంతాపం తెలియజేశారు.

విద్యార్థి ఆత్మహత్యపై..

విద్యార్థి సంఘాల ఆందోళన

అనంతపురం అర్బన్, జనవరి 5: నగరంలోని కొవ్వూర్‌నగర్ నారాయణ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి జ్ఞానసాగర్ గురువారం ఉరి వేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు శుక్రవారం ఆందోళనలు చేపట్టాయి. బాధ్యులైన కళాశాల యాజమాన్యం, టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డెక్కి నిరసన తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించాయి. విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు పాఠశాలల ఒత్తిళ్ల తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. ఆందోళనలు చేస్తున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల ఫీజులు, చదువుల పేరుతో పిల్లలపై మానసిక ఒత్తిడి పెడుతున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి డీఈఓ కార్యాలయం ఎదుట పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆందోళనకారులకు నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించారు. అలాగే ఐక్య విద్యార్థి సమైఖ్య ఆధ్వర్యంలో ఆందోళన సాగించారు. టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలియజేసి కళాశాల అధినేత దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థుల మృతికి కారకులవుతున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. అప్పటికీ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సమైఖ్య నాయకులు సీమకృష్ణ, సుబ్బరాయ ప్రసాద్, ప్రసాద్, శివకుమార్, లోకేష్ నాయక్, జీవన్, మల్లి పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై ప్రభుత్వ స్పందన

నగరంలో విద్యార్థి జ్ఞానసాగర్ మృతిపై ప్రభుత్వం స్పందించింది. అందుకు సంబంధించిన సమాచారం నివేదికల రూపంలో పంపాలని జిల్లా విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ విచారణ ప్రారంభించింది. సంబంధిత కళాశాల డీన్, ప్రిన్సిపాల్ తదితరులను జిల్లా కార్యాలయానికి పిలిపించారు. విద్యార్థి మృతికి కారణాలు ఆరాతీశారు. ఇటు పాఠశాల, అటు తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకున్నారు. విద్యార్థి చాలా మంచోడని, ఫీజులు కూడా తల్లిదండ్రులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారని, తాము ఎలాంటి ఒత్తిళ్లు పెట్టలేదని, ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో అర్థం కావడం లేదని యాజమాన్యం అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేసింది. తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో డీన్, ప్రినిపాల్ పేర్లతో ఫిర్యాదు చేశారు.

రేపు ఎస్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

అనంతపురం అర్బన్, జనవరి 5: ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 7వ తేదీ ఆదివారం హిందూపురంలో ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి రామన్న తెలిపారు. ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లా సంఘం నూతన కమిటీని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?




How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

డబ్ల్యుఈడీఎం యాప్ ఆవిష్కరణ

జేఎన్‌టీయూ, జనవరి 5 : జేఎన్‌టీయూ వైస్ చాన్స్‌లర్ చాంబర్‌లో వైస్ చాన్స్‌లర్ ఆచార్య శ్రీనివాస్‌కుమార్ వైర్ కట్ ఎలక్ట్రికల్ డిసార్జ్ మిషనింగ్ (డబ్ల్యుఈడీఎం) యాప్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఆ యాప్‌ను వర్శిటీ పోస్ట్‌డాక్ ఫెలోషిప్ శివ నాగమల్లేశ్వరరావు ఆచార్య హేమచంద్రారెడ్డి పర్యవేక్షణలో రూపొందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ టెక్నాలజీ యుగంలో ఉత్పత్తిలో నాణ్యత పెంచడానికి ఈ యాప్ ఉపకరిస్తుందన్నారు. యాప్ సృష్టికర్త నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ వైర్‌కట్ ఎలక్ట్రికల్ డిసార్జ్ మిషనంగ్ (డబ్ల్యుఈడీఎం) అన్నది అధునాతన మిషనింగ్ విధానమని, ఈ విధానం ద్వారా క్లిష్టమైన మిషనింగ్‌ని హార్డ్ మెటీరియల్స్ మీద సాధించ గల డబ్ల్యుఈడీఎంను ఆపరేట్ చేయడానికి ఖచ్చితమైన ఆపరేటింగ్ పారామీటర్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఉదాహరణకు డిశ్చార్జ్ కరెంట్, కటింగ్ స్పీడ్, స్పార్క్ గ్యాప్ మొదలైనవి ఖచ్చితంగా నిర్ణయించాల్సి ఉంటుందని, లేని పక్షంలో వస్తు ఉత్పత్తి నాణ్యత చాలా తక్కువగా ఉంటుందన్నారు. డబ్ల్యుఈడీఎం ఆపరేటింగ్ పారామీటర్స్‌ని ఈ రంగంలో నిష్ణాతులు మాత్రమే నిర్ణయించగలరన్నారు. ఈ యాప్‌ను ఎలాంటి వస్తువులపైన పని చేస్తాయో దాని వివరాలని పొందుపరిస్తే కచ్చితమైన ఆపరేటింగ్ పారామీటర్స్‌ని యాప్ తెలియజేస్తుందన్నారు. ఈ యాప్‌ని జేఎన్‌టీయూ అనంతపురం పేరుపై ఐఓఎస్, ఆండ్రాయిడ్ అండ్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసేట్లుగా చేయడం జరిగిందన్నారు. ఈ యాప్‌కు ఒక పేటెంట్ కూడా పబ్లిష్ అయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, రెక్టార్ సుబ్బారావు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య హేమచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రహ్లాదరావు, మెకానికల్ విభాగాధిపతి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గుంతకల్లు డీసీటీఓపై సస్పెన్షన్ వేటు

అనంతపురం జిల్లాపరిషత్తు, జనవరి 5: వాణిజ్య పన్నుల శాఖలో గుంతకల్లు డీసీటీఓ పార్ల శ్రీనివాసులుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శుక్రవారం ఆ శాఖ కమిషనర్ శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు సీటీఓ కార్యాలయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేసినట్లు సమాచారం. కాగా ఈయన గతంలో పనిచేసిన అనంతపురం, పెనుకొండ, ధర్మవరం కార్యాలయాల్లోనూ వివాదం నెలకొనడం గమనార్హం.

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన ఏబీవీపీ

అనంతపురం అర్బన్, జనవరి 5 : విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ శుక్రవారం ఏబీవీపీ ఆందోళన చేపట్టింది. నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో నిరసన సాగించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు, పాలకులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. అందుకే ఆ సంస్థలు బరితెగించి వ్యవహరిస్తున్నాయని... ఒత్తిళ్లు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తాజాగా మృతి చెందిన విద్యార్థి జ్ఞానసాగర్ మృతికి కారణమైన నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విష్ణువర్దన్, పులిరాజు, కిరణ్, వెంకటేష్, హుస్సేన్, భాస్కర్ పాల్గొన్నారు.

అనంత విచ్చేసిన స్వరూపానందేంద్ర సరస్వతి

అనంతపురం టౌన్, జనవరి 5 : విశాఖపట్నం శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి స్వామి శుక్రవారం అనంతపురం విచ్చేశారు. సనాతన ధర్మ ప్రచారం కోసం చేపట్టిన యాత్రలో భాగంగా విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లిన ఆయన అక్కడి నుంచి శుక్రవారం అనంతకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రామ్‌నగర్‌లోని ఏపీ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ నివాసంలో బస చేశారు. కాగా స్వామివారు శనివారం ఉదయం 10.30 గంటలకు హరిజనవాడలోని రామాలయంలో పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం మారుతీనగర్ రామాలయంలో శారదా చంద్రమౌళీశ్వరస్వామికి పీఠ పూజలు, సాయంత్రం 6.30 గంటలకు గోదాదేవి పూజ నిర్వహించనున్నారు. అనంతరం అనుగ్రహ భాషణం వుంటుందని జ్వాలాపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. 7న మారుతీనగర్ రామాలయంలో ఏపీ బ్రాహ్మణ సమాఖ్య నిర్వహించే సర్వ


అనంతపురంలోని ఓ ఇంటిలో ఉన్న స్వరూపానందేంద్ర సరస్వతి

సభ్య సమావేశంలో స్వామి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అదేరోజున సాయంత్రం 5 గంటలకు కృష్ణకళామందిర్‌లోని రెవెన్యూ కల్యాణమండపంలో స్వామివారి అనుగ్రహభాషణం వుంటుంది. అనంతరం స్వామి ఇక్కడ నుంచి కదిరి చేరుకుంటారని, 8, 9వ తేదీల్లో అక్కడ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం శారదాపీఠం ధర్మాధికారి కామేశ్వరశర్మ, ఆస్థాన అర్చకులు కృష్ణశర్మ, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, శివకుమార్, హరినాథ్, వంశీ, ఆనంద్‌బాబు, శ్రీనిధి రఘు, శివ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం : వీసీ

అనంతపురం రూరల్, జనవరి5 : దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాస్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని క్రిష్ణంరెడ్డిపల్లిలో రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాస్‌కుమార్, రిజిస్ట్రార్ క్రిష్ణయ్య హాజరయ్యారు.



గ్రామంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యమన్నారు. ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థులు గ్రామం మరుగుదొడ్లపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పద్మనాభరెడ్డి, కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్‌ఏ సలీంబాషా, ఏఓ రామకృష్ణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మహేష్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని వినతి

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : చాగల్లురిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్నామని నష్టపరిహారం చెల్లించాలని పెద్దపప్పూరు మండలం శింగనగుట్టపల్లి గ్రామస్తులు కోరారు. శుక్రవారం హెచ్‌ఎల్సీ ఎస్‌ఈ సురేంద్రరెడ్డిని కలిసి శింగనగుట్టపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. చాగల్లు బ్యారేజీ కింద ముంపు గ్రామాల్లో ప్రకటించిన వాటిలో తమ గ్రామం ఉందన్నారు. 2013లో 29 ఇళ్లకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అయితే అందులో12 ఇళ్లకు మాత్రమే చెల్లిస్తామన్నారు. పూర్తీగా ముంపుకు గురవుతున్న 29 ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రస్తుతం చాగల్లు రిజర్వాయర్‌లో నీరుండటంతో తమ ఇళ్లలోకి వచ్చాయన్నారు. దీనికి ఎస్‌ఈ స్పందిస్తూ పరిశఋీలించి తగు న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలకు లోబడే పరిహారం చెల్లిస్తామన్నారు. ఎస్‌ఈని కలిసిన వారిలో గ్రామస్తులు సుం కన్న, రమణ, ఆదినారాయణ, రమేష్, నారాయణస్వామి, పెద్దకుళ్లాయిస్వామి, చిన్న ఈరయ్య ఉన్నారు.

ఘనంగా పరమహంస యోగానందుల ఆవిర్భావ వేడుకలు

అనంతపురం టౌన్, జనవరి 5 : యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆధ్యాత్మిక గురువు పరమహంస యోగానందుల 125వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమూర్తినగర్‌లోని యోగదా సత్సంగ ధ్యానమందిరంలో యోగానందుల చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటంతో పురవీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం కార్తికేయ వృద్ధాశ్రమంలో అన్నదాన వినియోగం చేశారు. కార్యక్రమంలో ధ్యానమండలి చైర్మన్ చంద్రశేఖర్, కార్యదర్శి రంగయ్య, కోశాధికారి నరసింహులు, సభ్యులు సుబ్బయ్య, గురుప్రసాద్ పాల్గొన్నారు.



నగరోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తం

ఉద్యోగ అవకాశాలు కల్పించండి



నిరసనలు తెలుపుతున్న ఫార్మా డీ విద్యార్థులు

అనంతపురం వైద్యం, జనవరి5 : ఫార్మా డీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫార్మా డీ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, డీవైఎఫ్ఐ బాలక్రిష్ణ, ఎన్ఐసీయూ జనార్ధనాచారి, డాక్టర్ కొండయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే 42 ఫార్మసీ యాక్ట్‌ను అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్, కళాశాల ఆధ్యాపకులు పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

అనంతపురం వైద్యం, జనవరి 5 : సమాజంలోని ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకుని పేద ప్రజల అభివృద్ధికి దోహదపడాలని పలువురు వైసీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆర్థిక సహాయంతో స్థానిక సర్వజనాస్పత్రిలోని రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అనంత చంద్రారెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాం, సమన్వయకర్త నదీమ్, వైసీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, జబివుల్లా, అనిల్‌గౌడ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

రేపు విద్యారంగం సమస్యలపై సదస్సు

అనంతపురం అర్బన్, జనవరి5 : ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం 'నేటి విద్యారంగం-సమస్యలు' అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేసినట్లు ఏపీటీఎఫ్(హెచ్)జిల్లా అధ్యక్షుడు కులశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో సదస్సు ఏర్పాటు చేశామన్నారు. 11 గంటలకు విద్యాసదస్సు ప్రారంభమవుతుందన్నారు.

పార్కులో శ్రమదానం

అనంతపురం కార్పొరేషన్, జనవరి5 : నగరంలోని పీస్‌మెమోరియల్ హాల్ ఎదుట పార్కులో శుక్రవారం శ్రమదానం చేశారు. కార్పొరేటర్ రహమత్‌బీ, ఐటీఐ కళాశాల విద్యార్థులు శ్రమదానం చేశారు. మట్టిపెళ్లలు, రాళ్లు ఎత్తిపోశారు.

నేడు విద్యాసంస్థల బంద్‌కు ఏఎస్ఓ పిలుపు

అనంతపురం అర్బన్, జనవరి5 : విద్యార్థి జ్ఞానసాగర్ మృతిని నిరసిస్తూ అనంత స్టూడెంట్ ఆర్గనైజేషన్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చింది. శనివారం నగరంలోని విద్యాసంస్థలు బంద్ పాటిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు రవి, దినేష్, నానిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నగరంలో జన్మభూమి జరిగే డివిజన్లు ఇవే

అనంతపురం కార్పొరేషన్ , జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు ఐదవ విడత కార్యక్రమం శనివారం నగరంలో ఐదు డివిజన్లలో జరగనుంది. 6వ డివిజన్‌కు సంబంధించి వేణుగోపాల్‌నగర్‌లో, 19వ డివిజన్‌కు సంబంధించి ఐటీఐ ట్యాంకులో, 30వ డివిజన్‌కు సంబంధించి కళారామం పార్కు వద్ద, 31వ డివిజన్‌కుసంబంధించి హామా కాలీనలోని డిపెప్ స్కూల్ వద్ద, 49వ డివిజన్‌కు సంబంధించి గంగానగర్‌లోని ఎన్టీఆర్ స్కూల్ వద్ద జరగనుంది.

ఐక్యంగా పోరాడాలి

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి5 : నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కారానికి అందరూ ఐక్యంగా పోరాడాలని నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో నాయకులు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షుడిగా చిరంజీవి, సలహాదారు గా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శిగా హర్ష, కోశాధికారి బాలాజీ, జాయింట్ సెక్రటరీలుగా రాము, జగన్, రమణను ఎన్నుకున్నారు.

సహజ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోండి

అనంతపురం టౌన్, జనవరి 5 : ఆధ్యాత్మిక సంస్థ ఇస్కాన్ ఉత్పత్తి చేస్తున్న సహజసిద్ధమైన ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మునిఇపల్ కాంప్లెక్స్‌లోని 92వ దుకాణం నందు ఇస్కాన్ వారు ఏర్పాటు చేసిన గోఆధారిత, రసాయన రహిత ఉత్పత్తుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ సహజసిద్ధమైన ఉత్పత్తులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఇస్కాన్ మేనేజర్ దామోదర్ గౌరంగ దాస్, సుధీర్, డాక్టర్ కేశన్న, శ్రీధర్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

అనంతపురం ప్రెస్‌క్లబ్, జనవరి5 : ఎస్సీ వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శాంతియుతంగా పోరాడుతుంటే తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు అరెస్టు చేయడం బాధాకరమని సంఘం నాయకులు సూరి అన్నారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో అరెస్టుకు నిరసనగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను, అంత్యక్రియలు నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, పెద్దన్న, శేఖర్, పెద్దన్న, హనుమంతు, రెడ్డప్ప, రాజు పాల్గొన్నారు.

చేనేత క్యాలెండర్ల ఆవిష్కరణ

ధర్మవరంఅర్బన్, జనవరి5: చేనేత క్యాలెండర్లను స్థానిక కదిరిగేటు వద్దగల చేనేత విగ్రహం ఎదుట శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికసంఘం నాయకులు భైమతకరమణ, చెన్నంపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు, చేనేత కార్మికులకు ఆర్ఎస్‌బీవై హెల్త్‌స్కీం తక్షణం అమలు తదితర హామీలను అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వెంకటస్వామి, వెంకటనారాయణ, రమణ, రాఘవ, రవి కుమార్, దాసరిరాము, గుండా నాగరాజు పాల్గొన్నారు.

రేపు చిన్నపిల్లల వైద్యశిబిరం

ధర్మవరంఅర్బన్, జనవరి5: స్పందన ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 7న ఆదివారం ఉదయం 10గంటలకు చిన్నపిల్లలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యులు బషీర్, సోనియాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరం శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతుందన్నారు.

అక్కదేవతలకు ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ,జనవరి5: మండలంలోని గుంజేపల్లి సమీపంలో వెలసిన కన్నెకలగొందిలో అక్కదేవతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అక్కదేవతలను కొలిస్తే కోర్కెలు తీరుతాయని, సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇందులో భాగంగానే శుక్రవారం భక్తులు హాజరై సొరంగంలో వెలసిన కన్నెకలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవతలకు ఎదురుగా ఉన్న ఊడల వక్షానికి ఊయలలు కట్టడం, ముడుపులు చెల్లించారు. పూజారి నరసింహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వ్యాసరచన, ఆటల పోటీలు

ముదిగుబ్బ,జనవరి5: జన్మభూమి-మాఊరులో భాగంగా స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో విద్యావికాసం కార్యక్రమం పై విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. బాలుర ఉన్నతపాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు చిదంబరరెడ్డి, గోపాల్, నాగరాజు, వెంకటరమణ, శివయ్యతో పాటు జేపీ శ్రీనివాసాచారి, మహబూబ్‌పీరా, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ



కానుకలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

ముదిగుబ్బ,జనవరి5: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మలకవేమల పంచాయతీలో చంద్రన్న సంక్రాంతి కానుకలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయశేఖర్, నాగిరెడ్డిపల్లి రమణ, పతిరెడ్డి, లోకేశ్ పాల్గొన్నారు.

నేడు సాయికృప

కళాశాల వార్షికోత్సవం

ధర్మవరంఅర్బన్, జనవరి5: పట్టణంలోని బలిజకల్యాణ మంటపంలో శనివారం శ్రీసాయికృప జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కృష్ణతేజ, ప్రిన్సిపల్ సోమిరెడ్డి, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, భగవంతరెడ్డి, రామాంజనేయులు ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, తదితరులు హాజరవుతారన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

» ఎమ్మెల్యే గోనుగుంట్ల పిలుపు



మొక్కలకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరంఅర్బన్, జనవరి5: ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటి పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక దుర్గమ్మగుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని పెంచడం వల్ల మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇవ్వడమేకాకుండా వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. దీంతో భూగర్భజలాలు సంవృద్ధిగా అభివృద్ధి చెంది పంటలు బాగా పండుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇంటి వద్ద రెండు మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గోనుగుంట్ల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కమతం కాటమయ్య, వైస్‌చైర్మన్ బద్దలబాబు, మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి, ఈఈ నాగమోహన్, టీడీపీ పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ఉడుముల రాము, రుద్రారవి, చింతా గోవింద, మార్కెట్ రహీం, పురుషోత్తంగౌడ్, అంబటిబద్రి, అత్తర్‌జిలాన్, శానిటరీఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలను తగ్గించాలి

» డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్



చీరలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్

ధర్మవరంఅర్బన్, జనవరి5: మాతాశిశు మరణాలు తగ్గించేలా ప్రతి ఆశాకార్యకర్త కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ సూచించారు. శుక్రవారం జన్మభూమిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రిలో ప్రసవాల గురించి ఆరాతీశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగాలు ప్రబల రాకుండా చర్యలు తీసుకురావాలని ఆశాలకు సూచించారు. అనంతరం సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో గర్భిణులకు వైద్యపరీక్షలు, పిల్లలకు టీకాలు వేయాలని సూచించారు. ఎంఎంహెచ్‌సీలో భాగంగా 30ఏళ్ల దాటిన స్త్రీలకు రుగ్మతలకు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆశాకార్యకర్తలకు యూనిఫాంలను ఆయన పంపిణీ చేశారు.

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి5: డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ పేర్కొన్నారు. శుక్రవారం బత్తలపల్లి ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినెలా ఐదుగురికి తగ్గకుండా ఆస్పత్రిలో ప్రసవాలు జరగాలన్నారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఏడు రకాల రుగ్మతలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే టీకాలు వేయాల్సి ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జన్మభూమి-మాఊరులో కార్యక్రమంలో భాగంగా వ్యాధి నిరోధక టీకాలు వేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, శిశువుకు పౌష్టికాహారం అందేలా అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహార లోపంతో గర్భిణీలు ఇబ్బంది పడరాదని, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య సిబ్బంది కూడా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లకు ఏకరూప చీరలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలి : టీడీపీ

ధర్మవరం,జనవరి5: ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పై బురద చల్లే ఆరోపణలు మానుకోవాలని మార్కెట్‌యార్డ్ చైర్మన్ కమతం కాటమయ్య, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల నియోజకవర్గ అభివృద్ధే మంత్రంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే అది ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఎవరోఒకరిని అడ్డుపెట్టుకుని ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఓ కాంట్రాక్టర్‌ను స్కార్పియో ఇవ్వాలని డిమాండ్ చేసే పరిస్థితి ఎమ్మెల్యేకు లేదన్నారు. ఆయనే ఎందరికో అటువంటి స్కార్పియోలు ఇచ్చే స్థాయిలో ఉన్నారన్నారు. ధర్మవరానికి ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా బురదచల్లే కుయుక్తులు పన్నుతున్నారని, వారు చేస్తున్న ఆరోపణలు ఎవరూ నమ్మరన్నారు. అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఎవరు ఎలాంటివారో తెలుసుకుని హుందాగా వ్యవహరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్యామరావు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సిటికేబుల్ కేశవ, రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు

ధర్మవరంరూరల్, జనవరి5: ప్రభుత్వం ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం నందు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో మీటింగ్ హాల్‌లో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుదర్శనబాబు, ఆర్డీఓ బాలానాయక్, జోనల్‌మేనేజర్ నాగేశ్వరరావు, హాజఱయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔత్సామిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల స్థాపనపై మరియు ఉపాధి అవకాశాలు, భూముల కేటాయింపు, వివిధ రకాల రాయితీలు, నమోదుపత్రాల కోసం దరఖాస్తు, పోర్టల్ నందు నమోదు చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ నాంచారయ్య, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, జితేంద్రకుమార్, సిండికేట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 5కే రన్ : మున్సిపల్ కమిషనర్

ధర్మవరంఅర్బన్,జనవరి5: పట్టణంలో ఈనెల 7న ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని, దానిని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి పేర్కొన్నారు. ఇందులో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా పాల్గొంటారన్నారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ పాఠశాలల హెచ్ఎంలతో దీనిపై కమిషనర్ సమావేశమయ్యారు. 5కే రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే సమాచారం

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శనివారం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. తాడిమర్రి మండలంలోని చిల్లవారిపల్లిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. ధర్మవరం ఇందిరమ్మ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభిస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను కూడా పరిశీలిస్తారు. అనంతరం పార్టీ కార్యాలయం చేరుకుంటారు.

సినిమా గైడ్



- **సిద్ధార్థ:** 2 కంట్రీస్
- **లక్ష్మీనారాయణ:** జవాన్
- **లక్ష్మీచక్రవర్తి:** ఉన్నది ఒక్కటే జిందగీ
- **విజయలక్ష్మి:** జుమాంజి వెల్‌కమ్ టూ జంగిల్
- **వరలక్ష్మి:** ఒక్క క్షణం
- **రంగా సినీ సెంట్రల్:** ఎంసీఏ, రాజాది గ్రేట్, ప్రాజెక్టు, హలో

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
పచ్చిమిర్చి	20	బంగాళదుంప	15
వంకాయ	15	ముల్లంగి	30
కాకర	30	క్యాబేజి	30
టమోట	05	చౌలేకాయలు	30
క్యారెట్	50	బీరకాయలు	20
బీన్స్	50	బీట్‌రూట్	40
ఎర్రగడ్డలు	40	బెండ	20

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆర్టీసీ సమాచారం

ధర్మవరం-హైదరాబాద్
ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 2.30, 3.30, రాత్రి 8.30, 9.30
ధర్మవరం-చెన్నై
రాత్రి 8 గంటలకు
ధర్మవరం-విజయవాడ
సాయంత్రం 4.30, 7.00 గంటలకు
ధర్మవరం-ఒంగోలు
మధ్యాహ్నం3.30, సాయంత్రం 6.15 గంటలకు
ధర్మవరం-తిరుపతి
ఉదయం 4.30 గంటలకు

రెండు ద్విచక్ర వాహనాల ఢీ

ముదిగుబ్బ, జనవరి5: మండలంలోని పొడరాలపల్లి క్రాస్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. పాముదుర్తి నుంచి గుర్రప్ప, తన స్నేహితులతో కలిసి ద్విచక్రవాహనంలో ముదిగుబ్బకు వస్తున్నారు. ముదిగుబ్బ నుంచి మంగళమడకకు భాషా తన స్నేహితులతో కలిసి వెళ్తుండగా పొడరాలపల్లి క్రాస్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. దీంతో పాముదుర్తికి చెందిన గుర్రప్పకు కాళ్లు విరిగి తీవ్ర గాయాలు కాగా మంగళమడకకు చెందిన భాషాకు చెయ్యి విరిగి గాయాలయ్యాయి. దీంతో ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరిని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ గౌస్‌మహ్మద్ కేసు నమోదు చేసుకున్నారు.

ధర్మవరం

విజయదుర్గాదేవికి ప్రత్యేక పూజలు



ధర్మవరంరూరల్ జనవరి5: మండలపరిధిలోని నాగలూరు వద్ద ఉన్న శ్రీవిజయదుర్గా దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజరి ఆడవాలకేశవులుస్వామి అమ్మవారి మూలవిరాట్‌ను వెండికిరిటం, గొడుగులతో ప్రత్యేకంగా ఆలకరించారు. ప్రతి నెల ఏకాదశికి ప్రత్యేకపూజలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ పూజరి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

జగన్‌ది దోచుకునే నైజం

» ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే
» ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



ఎమ్మెల్యేకు గజమాలతో సత్కారం చేస్తున్న నాయకులు

ధర్మవరం,జనవరి5: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే, చెప్పని పనులు కూడా అమలు పరుస్తూ ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి గూడు కట్టుకోగా ఎదుటివారిని దోచుకునే బాటలో వైఎస్.జగన్ నడుస్తున్నారని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. పట్టణంలోని నేసేపేటలో శుక్రవారం నిర్వహించి జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెడుతోందని, వాటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పట్టణానికి 8,836 అపార్టుమెంట్లు మంజూరయ్యాయని, ఇందుకోసం రూ.600 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయన్నారు. ఇల్లులేని వారు రూ.500 డీడీ ఇస్తే అపార్టుమెంటు నిర్మించి మీ చేతికి బీగాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ధర్మవరం పట్టణానికి చేనేత పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రూ.1000-1500 పింఛన్లు పెంచడం, శిల్క్‌యార్న్ రాయితీని కూడా రూ.1000 పెంచడం జరిగిందన్నారు. ఈ రాయితీలో సెరికల్చర్ అధికారిణి వైసీపీతో కుమ్మక్కు కావడంతో సక్రమంగా కార్మికులకు అందకుపోయిందన్నారు. సీఎంకు ఫిర్యాదు చేయడంతో ఆమెను బదిలీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతినెలా నెలా రాయితీ ఖాతాల్లో జమ అవుతోందన్నారు. 13 వేల చేనేత పాసుపుస్తకాలు ఉండగా, మరో 7 వేలు పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇంటిపట్టా తీసుకుని రూ.75 వేల రుణం ఇచ్చి రూ.5 వేలు మాత్రమే రాయితీ కల్పించేవారన్నారు. టీడీపీ హయాంలో హౌసింగ్ రుణం రూ.2 లక్షల్లో ఒక్కరూపాయి కూడా చెల్లించనవసరం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్యం కింద 146 రోగులకు రూ.2.50 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. చెంబుపట్టే సంస్కృతిక స్వస్తి పలికి ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకుని ఉపయోగించుకోవాలన్నారు. ప్రతిరోజూ తాగునీటిని అందిస్తామన్నారు. ఈ పరిశ్రమ ద్వారా లక్షమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధులు కలుగుతాయన్నారు. నేసేపేటలో డ్రైనేజి, సీసీ.రోడ్లకు రూ.80 లక్షలు మంజూరైందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్లు గోపాలకృష్ణ, కాటమయ్య, వైస్‌చైర్మన్ లడ్డు బాబు, కమిషనర్ గుర్రం రవి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్, కౌన్సిలర్ కోటం సుశీల, ఉడుముల రాము, శ్యామరావు, చిప్పల మల్లికార్జున, ఇనయతుల్లా, చింతా గోవిందు, బండి బాబు, ముల్లాషెక్షావలి, పల్లెం వేణుగోపాల్, కేహెచ్.ప్రకాశ్, రాంపురం శీనా, మార్కెట్‌రహీం, బాబుఖాన్, చారుగుండ్ల ఓబిలేశు పాల్గొన్నారు.

ధర్మవరంరూరల్: అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే వేదిక జన్మభూమి మాఊరు కార్యక్రమమని ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ధర్మపురి, రావులచెరువు పంచాయితీలలో ఎంపీపీ, జడ్పీటీసీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ధర్మపురి గ్రామంలో విద్యార్థులు ప్రార్థనాగీతంతో ప్రారంభించగా సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులతో ఆలరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా పేదలకు అందించడంతో పాటు అర్హులకు పథకాలు వర్తింపజేసేలా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరై సమస్యలను స్వీకరించి పరిష్కారించాలన్నారు. ధర్మపురి గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను చదివి వినిపించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్బవతులకు సాముహిక సీమంతాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మరుగుదొడ్లు, ఫించన్లు, రుణమాఫీ సమస్యలపై ఆర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేకాధికారి ఏడిఎ విశ్వనాథ్, ఎంపీడీఓ వెంకటరాము, ఎంఈఓ నూర్‌అహ్మద్, వెలుగుఏపీఎం శ్రీరాములు, పంచాయితీరాజ్ జెఈ భాస్కర్‌రెడ్డి , మండలవ్యవసాయ శాఖ అధికారి యల్లప్ప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయంతి, ప్రాథమిక వైద్యుడు చెన్నారెడ్డి, ఆర్‌డబ్ల్యూ ఏఈ శివరామకృష్ణశర్మ, సర్పంచ్ అనసూయమ్మ, ఎంపీటీసీ రమణ, టిఎన్‌ఎస్‌ఎఫ్ డివిజన్ నాయకులు విజయ్‌చౌదరి, నాయకులు భాస్కర్ చౌదరి, వెంకటరామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారించేందుకు ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ దివాకర్ అన్నారు. మండలంలోని పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, ఏపీఎం ఓబిలేసు, ఏఓ కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సారె పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



సంక్రాంతి కానుకల పంపిణీ



తాడిమర్రిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ముక్తాపురం, ఉప్పలపాడులో 'జన్మభూమి-మాఊరు'

ముదిగుబ్బ జనవరి5: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముక్తాపురం, ఉప్పలపాడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం విద్యావికాసంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముక్తాపురంలో రైతురథం పథకంలో భాగంగా రాగిపాటి వెంకటేశు అనే రైతుకు సబ్సిడీ ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. ఉప్పలపాడు గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఏఓ మల్లేశ్‌కుమార్, ఎంఈఓ సుధాకర్‌నాయక్, అశ్వర్థరెడ్డి, సర్పంచ్‌లు రాగిపాటి వెంకటేశు, జయరాములు, ఎంపీటీసీలు వెంకటేశు, రామచంద్రారెడ్డి, రామ్మోహన్, హెచ్‌ఎంలు బ్రహ్మయ్య, జాక్టో పోతలయ్య, మిమిక్రీ ఆది, ఫకృద్దీన్, గంగరాజు, మల్లాగుండ్ల శంకర్, పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, పీఆర్, హౌసింగ్ ఇంజనీర్లు పండరీనాథ్, బాలాజి, ఏపీఓ యర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ(బత్తలపల్లి): జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓబులాపురం గ్రామంలో అధికారులు గ్రామసభను ఏర్పాటు చేసి జనభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యావికాసంపై చర్చించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీడీఓ ప్రభాకర్ గౌడ్, ఎంఈఓ చాముండేశ్వరి, ఏఓ పెన్నయ్య, మండల కన్వీనర్ వీరనారప్ప, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రభాకర్‌నాయుడు, గోనుగుంట్ల శ్రీరాములు, చెన్నకేశవ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



బత్తలపల్లిలో సంక్రాంతి కానుకలను పంపిణీ ప్రజాప్రతినిధులు అధికారులు

రుణమాఫీని వెంటనే ఖాతాల్లో జమ చేయాలి : బీజేపీ

ముదిగుబ్బ,జనవరి5: ప్రభుత్వం రుణమాఫీని మంజూరు చేసినా ఇంత వరకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని, వెంటనే జమ చేయాలని బీజేపీ నాయకులు సోమల ప్రకాశ్, సంజీవ రెడ్డి, బాలాజి, రవీంద్ర, పుల్లప్ప, అశోక్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముదిగుబ్బలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రైతుల ఖాతాల్లోకి జమ చేసి పంపిణీ చేస్తున్నారని, సిండికేట్ బ్యాంకు, సహకార బ్యాంకులో ఇంత వరకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు.

'పవర్‌లూమ్స్‌కు అనుమతి కల్పించాలి'

ధర్మవరంఅర్బన్, జనవరి5: ధర్మవరంలో పవర్‌లూమ్స్‌కు అనుమతి ఇవ్వాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలేశ్ జిల్లా పరిశ్రమ కేంద్రం మేనేజర్ సుదర్శన రావు, ఆర్డీఓ బాలానాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తిరుమలేశ్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు చేనేత వృత్తిపై ఆదారపడిజీవిస్తున్నారు. గతంలో 40 వేలు మగ్గాలుండేవని, రానురాను చేనేత పరిశ్రమ సంక్షోభంలోకి కూరుకుపోవడంతో అవి 18వేలు మగ్గాలకు పడిపోయాయి.దీంతో కార్మికులు వలసబాట పట్టారన్నారు. నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయిందని, కార్మికుడు వారం రోజులో నేసే చీరను ఒక్కరోజులో దాదాపు ఐదు చీరలను పవర్స్‌లూమ్స్ ద్వారా తయారుచేస్తున్నారన్నారు. కావున ధర్మవరంలో పవర్‌లూమ్స్‌కు అనుమతి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని తిరుమలేశ్ ఆర్డీఓకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.వినతి పత్రంలో ఇచ్చిన వారిలో నితిన్, ప్రసాద్, చందు, శ్రీకాంత్, కొండ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

గుంతకల్లుటౌన్, జనవరి 5: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప క్లినిక్ ఆసుపత్రి అవార్డు అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా కర్నూలు జిల్లా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లింగన్న, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్వాలిటీ కన్సల్‌టెంట్ అబ్దుల్ ఖాదీర్ మాట్లాడు తూ జాతీయ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కాయకల్ప క్లినిక్ ఆసుపత్రి ఆవార్డు కోసం తనిఖీకి వచ్చామన్నారు. ఆసుపత్రి ఆవరణం, వార్డుల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కమలమ్మ, ఏఓ మల్లికార్జున రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే భవిత : ఎమ్మెల్యే



పాతకొత్తచెరువు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుంతకల్లుటౌన్, జనవరి5: విద్యతోనే భవిష్యత్ అని ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని 12, 25, 36, 37వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విదేశా ల్లో చదువుకునేందుకు ప్రభుత్వం రూ. 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. అనంతరం సంక్రాంతి కానుకలు, మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే అపర్ణ, వైస్‌చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు బీ రాము, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పరశురాముడు, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, మున్సిసల్ ఇంజనీర్ ఈశ్వరయ్య, కౌన్సిలర్లు మహబుబ్‌బాషా, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, కృపాకర్, యాస్మీన్ అంజి, శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే రామకృష్ణ నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుంతకల్లురూరల్: మండలంలోని పాత కొత్తచెరువు, వైటీ చెరువు, ఓబుళాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. పాతకొత్తచెరువు గ్రామంలోని జడ్పీ ఉన్నతపాఠశాలలో సర్పంచు నాగేంద్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు, పాటలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు వేసిన రంగవల్లులను పర్యవేక్షించి ప్రోత్సహక బహుమతులను అందజేశారు. కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే తిలకించారు. వైటీ చెరువు గ్రామంలో సర్పంచు సుశీలమ్మ అధ్యక్షతన, ఓబుళాపురంలో సర్పంచు కృష్ణానాయక్ అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను నిర్మహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి గాయత్రి, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంపీపీ రాయలరామయ్య, ఎంపీడీఓ శంకర్, ఈఓఆర్డీ శ్రీకాంత్‌చౌదరి, ఎం ఈఓ కుళ్లాయప్ప, ఏపీఎం రామ్మూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, ట్రాన్స్‌కో మండల ఏఈ శ్రీనివాసులు, ఎంఈఈ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు వెంకటేశ్, వైస్ చైర్మన్ శివయ్య, మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, టీడీపీ నాయకులు సుంకన్న పాల్గొన్నారు.

గుత్తిరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎంపీపీ వీరభద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని అబ్బేదొడ్డి, వన్నేదొడ్డి, ఎర్రగుడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోం దన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, గృహాలు, రుణాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మోహన్‌దాస్, మాజీమార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసయాదవ్, ఎంపీడీఓ జలజాక్షి, తహసీల్దారు విజయకుమారి, ఈఓ ఆర్డీ శశికళ, ఏపీఓ రమేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ సాలన్న, ఏఓ వెంకటరాముడు, సర్పంచులు శ్రీలత, ఆంజనేయులు, నెర్లమ్మ, ఎంపీటీసీ నరసింహులు, అధికారులు, పాల్గొన్నారు.



పామిడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి : విలువ కట్టలేనిది విద్య అని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ రవీంద్రబాబు, మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా, ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ, గుత్తి, గుంతకల్లు మార్కెట్‌యార్డు చైర్మన్లు ప్రభాకర్‌చౌదరి, వెంకటేష్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం 25 స్వయం సహాయక సంఘాలకు రూ.1.40కోట్ల చెక్కును అందజేశారు. అలాగే మండలంలోని ఖాదర్‌పేట, పాళ్యం తండా గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు.

ఉన్న వారికే మళ్లీ ఇళ్లు !

మున్సిపాలిటీలో నిరుపేదలకు సంక్షేమ పథకాల అమలులో నిరాశ మిగులుతోందని షహానా అనే మహిళ ఎమ్మెల్యేకు తెలిపారు. అలాగే ఉన్నవారికే మళ్లీ ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆమెకు పలువురు మహిళలు బాసటగా నిలిచారు. ఇంతలోనే మున్సిపల్ చైర్మన్ కలుగజేసుకుని అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో కాసేపు మహిళలు పలు సమస్యలపై చైర్మన్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ రమేష్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీరాజు, జడ్పీటీసీ జయలక్ష్మి, కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, టీటీరమణారావు, సువర్ణ, సర్పంచు రమేష్‌నాయక్, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మోహన్‌కృష్ణ, శ్రీరాములు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నాయకులు గుర్రం నారాయణ స్వామి, రాజేష్‌నాయక్, ఆనంద్ పాల్గొన్నారు.



అబ్బేదొడ్డిలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రయ్య

విద్యార్థికి ఆర్థిక సహాయం

గుంతకల్లుటౌన్, జనవరి5: సరస్వతి విద్యామందిరం ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న భద్ర అనే విద్యార్థికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మాధవీలత మాట్లాడుతూ సత్రసాల శంకరనారాయణ జయంతి సందర్భంగా అమృత వర్షిణీ అనాథాశ్రమంలో ఉంటున్న భద్ర అనే విద్యార్థికి రూ. 6,500లు ఆర్థిక సాయం ప్రధానోపాధ్యాయులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో సభ్యులు వసుంధరదేవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన

గుంతకల్లుటౌన్, జనవరి 5: స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్)పై వన్‌టౌన్, టూటౌన్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు వెంకటప్రతాప్, శివశంకర్, నిరంజన్ మాట్లాడుతూ ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను సెల్ ఫోన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, దాని వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ బాషా, కరస్పాండెంట్లు లక్ష్మీనారాయణ, అల్లిపీరా, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లును జిల్లాగా ప్రకటించాలి

గుంతకల్లుటౌన్,జనవరి5: గుంతకల్లును జిల్లాగా ప్రకటించాలని రాయలసీమ విమోచనా సమితి కన్వీనర్ వై రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వీఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లులో 1.60 లక్షల జనాభా, రైల్వే డివిజన్ కేంద్రం, జిల్లా అయ్యే అన్ని అర్హతలున్నాయన్నారు. ఆర్వీఎస్ నాయకులు శివ, భార్గవ్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్, వైఎస్‌ఆర్‌ఎస్‌యూ మండల అధ్యక్షుడు వంశీయాదవ్ పాల్గొన్నారు.

విద్యావికాసంపై ర్యాలీ

గుత్తిరూరల్, జనవరి5: మండలంలోని ఊటకల్లు గ్రామంలో శుక్రవారం విద్యావికాసంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ చదవాలి-అందరూ ఎదగాలి, అక్షరాలు నేర్చుకో-తల రాత మార్చుకో అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కుళ్లాయిబాబు మాట్లాడు తూ గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్‌పాల్, జయకుమార్, నాగరాజు, దేవి, తదితరులు పాల్గొన్నారు.



ఊటకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గొర్రెల దొంగలు ముగ్గురి అరెస్టు

గుంతకల్లురూరల్, జనవరి05: మండలంలోని వైటీ చెరువు గ్రామంలో గొర్రెలను చోరీ చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ బాబాజాన్ శుక్రవారం తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన మేరకు...వైటీ చెరువు గ్రామానికి చెందిన పెద్దన్న మంద నుంచి 2017 డిసెంబర్ 28 అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆరు గొర్రెలను చోరీ చేశారని బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసుకుని సిబ్బందితో దర్యాప్తు చేపట్టామన్నారు.



దొంగిలించిన గొర్రెలతో నిందితులను చూపుతున్న పోలీసులు

ఈ క్రమంలో గురువారం గొల్లలదొడ్డి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా తమను చూసిన గుత్తి మండలం, పూలకుంటకు చెందిన మల్లికార్జున, నరసింహులు, నాగేంద్ర పారి పోవడానికి ప్రయత్నించడంతో అనుమానంతో అదుపులోకి తీసుకు న్నామ న్నారు. వారిని విచారించగా వైటీ చెరువులో ఆరు గొర్రెలను ఎత్తుకుని పోయినట్లు ఒప్పుకున్నారన్నారు. నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి ఆరు గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ బాబాజాన్ తెలియజేశారు.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ శనివారం పామిడి మండలంలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు క్యాంపు కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 5, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 20, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 50

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి	ఎంసీఏ
చైతన్య	ఒక్క క్షణం
కేపీఎస్	హలో

గుత్తి

అమృత్	హలో
కేపీఎస్	2కంట్రీస్

పామిడి

మంజు	ఎంసీఏ
హనుమాన్	ఇంద్రసేన

విభాజిత ఆంధ్రప్రదేశ్‌లో విద్యావకాశాలపై పోటీలు

గుంతకల్లుటౌన్, జనవరి5: స్థానిక శ్రీ శంకరానంద గిరిస్వామి డిగ్రీ కళాశాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విభాజిత ఆంధ్రప్రదేశ్‌లో విద్యావకాశాలపై వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే రామకృష్ణనాయుడు మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో బీ దామిని ప్రథమ, నాగపవన్ ద్వితీయ, నవ్యభారతి తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బీ కృష్ణయ్య, అధ్యాపకులు రామాంజినేయులు, చంద్రన్న, రాజీవ్, సుల్తాన్‌బాషా, భాస్కర్ పాల్గొన్నారు.

పండగ చేసుకోవడానికే సంక్రాంతి కానుక


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా

పామిడి, జనవరి 5 : రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలు అందజేస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. పట్టణంలోని 4, 45 ప్రభుత్వ చౌకధాన్యపు డిపోల్లో శుక్రవారం సంక్రాంతి కానుకలను పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొల్లు శ్రీనివాసరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొమ్మా మోహన్‌కృష్ణ, శ్రీరాములు, మైనార్టీ నాయకుడు హుసేన్‌పీరా, నాయకులు లోకేష్, బాబు, ప్రసాద్, పుల్లయ్య పాల్గొన్నారు.

'పారిశుధ్యంపై దృష్టి పెట్టండి'


మాట్లాడుతున్న మున్సిపల్ ఆర్‌డీ రవీంద్రబాబు

పామిడి, జనవరి 5 : నగర పంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఆర్‌డీ రవీంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా, కమిషనర్ నాసీర్‌హుసేన్‌లతో ఆయన చర్చించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీశారు. పలు రికార్డులు పరిశీలించారు. సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు టీటీ రమణారావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై ర్యాలీ

విడపనకల్లు, జనవరి5: మండలంలోని పాల్తూరు గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుంచి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాల్తూరు గ్రామానికి 500 వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షకిలా బేగం, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

- ఆహార సలహా కమిటీ సభ్యురాలు కృష్ణమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమ్మ

పామిడి, జనవరి 5 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరమని ఆహార సలహా కమిటీ సభ్యురాలు జీ కృష్ణమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆహార భద్రత చట్టంపై అవగాహన, సంక్రాంతి కానుకల పంపిణీకి ఆమె హాజరయ్యారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు సరఫరా చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐదు శాఖలను కలిపి ఆహార సలహా కమిటీగా ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో రూ.27.23కోట్లు విలువ గల సంక్రాంతి కానుకలు అందజేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రతి గ్రామంలోనూ విలేజ్ మాల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల నుంచి ప్రతి లబ్ధిదారుడికి చక్కెరను సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెలా 1-15వ తేదీ వరకూ ఉదయం 8 నుంచి 12 గంటలు వరకూ, సాయంత్రం 4 - రాత్రి 8 గంటల వరకూ ప్రభుత్వ చౌకధాన్యపు డిపోలు తెరిచే ఉండాలన్నారు. మూత వేసి ఉంటే 1100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మలోల, జిల్లా పౌరసరఫరాశాఖ అధికారి శివరాంప్రసాద్, జిల్లా పౌరసరఫరా మేనేజర్ శ్రీనివాసులు, ఆర్ఐ దివాకర్, వీఆర్వో ఆంజనేయులు పాల్గొన్నారు.

ది గుంతకల్లు కో-ఆపరేటివ్ హోం బిల్డింగ్ హోం సొసైటీ కార్యవర్గం ఎంపిక

గుంతకల్లుటౌన్, జనవరి5: పట్టణంలోని ది గుంతకల్లు కో-ఆపరేటివ్ హోం బిల్డింగ్ హోం సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు శుక్రవారం ఆ సొసైటీ ఎగ్జిక్యూటివ్ అధికారి అయిన అసిస్టెంట్ రిజిస్టర్ వీఏ శ్రీనివాసన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ అధ్యక్షుడిగా వీరుపాక్షి గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఆర్ హరినాథ్‌గౌడ్, డైరెక్టర్లుగా ఆర్పీ జయరామి రెడ్డి, జే సుబ్బరాయుడు, పోలా రాధకృష్ణ, బీ ఫిరోజ్‌ఖాన్, ఎల్ నరసింహులు, జీ వెంకటేశులను ఎన్నుకున్నారు.

రైతు రథం ట్రాక్టర్ మంజూరు

ఉరవకొండ,జనవరి5: మండలంలోని షెక్షానుపల్లికి చెందిన ఖాసీం అనే రైతుకు రైతు రథం కింద మంజూరైన ట్రాక్టర్‌ను టీడీపీ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు శుక్రవారం అందజేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు పాల గోవిందు, ప్యారం కేశవానంద, రెడ్డిమాసి రవీంద్ర, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళకు గాయాలు

ఉరవకొండ, జనవరి5: మండలంలోని కోనాపురం గ్రామంలో శుక్రవారం విద్యుత్‌షాక్‌తో నాగవేణి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఆ గ్రామంలో వారం రోజులుగా ఇళ్లకు విద్యుత్ సరఫరా అవుతోంది. శుక్రవారం రాత్రి నాగవేణి గోడను తాకడంతో షాక్‌కు గురై చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఇళ్లకు విద్యుత్ సరఫరా అవుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల వ్యవధిలో ఆరుగురు విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. విద్యుత్ షాక్‌కు గురైన మహిళను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దుర్గా భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, జనవరి5: స్థానిక దుర్గా భవానీ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం అర్చకులు దుర్గా హోమాన్ని చేపట్టారు. పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమ్మవారి సేవలో పయ్యావుల

మండల పూజలో టీడీపీ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయన పేరిట అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దన్న, గోవిందు, సుంకన్న, ఉప్పరశీనా, ప్యారం కేశవానందా, రహంతుల్లా, ఖలంధర్ పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



గుత్తిలో మాట్లాడుతున్న ఆర్డీఓ మలోల

గుత్తి, జనవరి 5: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మలోల, రాష్ట్ర ఆహార సలహా సభ్యురాలు కృష్ణమ్మ, సీనియర్ నాయకుడు హరినాథ్‌గౌడ్ పేర్కొన్నారు. గుత్తి మున్సిపాలిటీలో 4, 14, 24వ వార్డుల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. 24వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తులశమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీంసాబ్, వైస్ ఛైర్మన్ ఆర్బీ పురుషోత్తం, డీఈ శేఖర్, డిప్యూటీ తహసీల్దారు మునివేలు, మెప్మా టీఎంసీ మనోప్రియ, తతదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రేపు మండల మహా సభలు

గుంతకల్లుటౌన్, జనవరి5: స్థానిక పాతగర్ల్స్ హైస్కూల్‌లో ఆదివారం 12వ మండల సీపీఐ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో మం డల నూతన కమిటీ ఎంపిక, ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, 3 సంవత్సరాల కార్యక్రమాలపై చర్చిస్తామన్నారు. ఈ మహాసభకు సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ హాజరవుతారన్నారు.

మందకృష్ణ అరెస్ట్‌పై ఆందోళన

గుత్తి, జనవరి 5: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ అరెస్ట్‌పై స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసిన మందకృష్ణను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దిలేటి, కార్యదర్శి మధు నాయకులు బాలు, రాఘవేంద్ర, సుంకులయ్య, చంద్ర, నాగేంద్ర, సుంకన్న పాల్గొన్నారు.

9న ఎమ్మెల్యే పల్లె నిద్ర

ఉరవకొండ, జనవరి5: ఈ నెల 9వ తేదీన ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఉరవకొండలోని అంబేడ్కర్ నగర్‌లో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొంటారని వైసీపీ పట్టణ కన్వీనర్ మహేష్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితవాడలో పల్లెనిద్రతో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు.

పీఏబీఆర్‌లోకి తుంగభద్ర నీరు

కూడేరు, జనవరి 5: పీఏబీఆర్ డ్యాంలోకి తుంగభద్ర డ్యాం నీరు వస్తోం ది. గురువారం రాత్రి తుంగభద్ర డ్యాం నీరు పీఏబీఆర్‌లోకి చేరినట్లు ఇరిగేషన్ అధి కారులు తెలిపారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాం నుండి 100 క్యూ సెక్కులు, జీడిపల్లి రిజర్వాయర్ నుండి 555 క్యూసెక్కులు వస్తున్నాయి. కుడి కాలువకు 590 క్యూసెక్కులు పంపిణీ చేస్తున్నారు. డ్యాంలో నీటి మట్టం 4.119 టీఎంసీలు ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి

ఎమ్మెల్యే విశ్వ నివాళి

విడపనకల్లు, జనవరి5: మండలంలోని హావళిగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గోపాల్‌రెడ్డి (65) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, జడ్పీటీసీ తిప్పయ్య, కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షుడు భీమలింగప్ప మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హిందూపురం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్, జనవరి 5: పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును న్నట్లు ఏడీఈ చంద్రశేఖర్, ఏఈఈలు మహబూబ్‌బాష, రాంప్రసాద్‌రెడ్డిలు పేర్నొన్నారు. పట్టణంలోని వీడి రోడ్డులో నూతనం నిర్మిస్తున్న ఇండోర్ సబ్‌స్టేషన్‌కు కొత్త విద్యుత్ స్తంభాలు, తీగలు ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం పట్టణంలో పాండురంగనగర్, డీఎల్‌రోడ్డు, రైల్వేరోడ్డు, అంబేద్కర్‌నగర్, రహమత్‌పురం, కోట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంద న్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పట్టగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ. 302.00, (బైవోల్టీన్) 311. 00, గరిష్ఠం(సీబీ) 485. 00, (బైవోల్టీన్) 650.00, సగటు (సీబీ) 447.00, (బైవోల్టీన్)548.00

సినిమా గైడ్

శ్రీనివాస - జవాన్, **విష్ణు** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **గురునాథ్**- హలో, **అమృత్** - టైగర్ జిందా హై, **లక్ష్మి** - సప్తగిరి ఎల్ఎల్‌బీ, **బాలాజీ** - రాజా ది గ్రేట్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	5	అనపకాయ	40
ఉల్లి	50	సీమవంకాయ	30
మిరప	40	నెమలికోసు	40
బీరకాయ	40	తొండకాయ	60
ఉర్లగడ్డ	30	బీట్‌రూట్	40
వంకాయ	20	క్యాబేజీ	20
బెండకాయ	40	తెల్లగడ్డలు	60
క్యారెట్	80	కాకరకాయ	30
బీన్స్	80	సొరకాయ	30
కోసు	40	గోరు చిక్కుడు	40
మునగ	160	చిక్కుడు	60
ముల్లంగి	.40	క్యాప్సికమ్	40
బటాణి	80		

సర్వర్ డౌన్... రిజిస్ట్రేషన్ నిల్



సర్వర్ డౌన్ కావడంతో ఖాళీగా కూర్చున్న అధికారులు

హిందూపురం అర్బన్, జనవరి 5: రాష్ట్ర ఖజానాకు ఆదాయం తెచ్చిపెట్టే సంస్థల్లో రిజిస్ట్రేషన్‌ల శాఖ ఒకటి. అలాంటి శాఖలో రెండు రోజులుగా సర్వర్ డౌన్ కావడంతో రిజిస్ట్రేషన్‌లు లేక అధికారులు సిబ్బంది ఖాళీగా కూర్చున్నారు. వారి సంగతి అలా ఉంచితే రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చేవారు రెండు రోజులుగా కార్యాలయం వద్దే పడిగాపులు కాస్తున్నారు. ఏ క్షణంలో సర్వర్ సిద్ధమవుతుందో, తమ పని ఎపుడు ముగించుకుని తిరిగి వెళతామో అంటూ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దే తిష్టవేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు వేచి ఉండలేకపోతున్నారు. కొందరు దూర ప్రాంతాలకు వెళ్లి తిరిగి రావాలంటే ఇబ్బందులని లాడ్జిల్లో ఉంటున్నారు. దీంతో అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని అంటున్నారు. హిందూపురం సబ్ రిజిస్ట్రా కార్యాలయంలో రోజుకు దాదాపు 40 నుంచి 50 దాకా రిజిస్ట్రేషన్‌లు జరిగేవి. అయితే సర్వర్ డౌన్ కావడంతో రెండు రోజులుగా ఒకటి, రెండు మాత్రమే అవుతున్నాయి. అది కూడా గంటల తరబడి వేచి ఉంటేనే. ప్రస్తుతం దళారీ, మధ్యవర్తి అన్న పదమే వినపడకూడదని ప్రభుత్వం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు చేయించే ప్రక్రియ చేపట్టింది. నెట్‌లో రిజిస్టర్‌కు సంబంధించిన వివరాలు పొందపరిచింది. అందులో వినియోగదారుడికి సంబంధించిన వివరాలు నమోదు చేసి ఓకే చేస్తే ఆ ఆన్‌లైన్ దరఖాస్తును రిజిస్ట్రేషన్ శాఖ అనుమతిస్తుంది. ఇలాంటి పద్ధతితో అటు కొనుగోలు చేస్తున్న వారు, ఇటు అమ్మకాలు చేస్తున్న వారు ఇద్దరికీ సమయం, డబ్బు ఆదా అవుతుంది. అలాగే ఈసీ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రిజిస్టర్ కార్యాలయాని లింక్ చేస్తే ఆన్‌లైన్‌లో ఈసీ సిద్ధమవుతుంది. అయితే ఈ ఈసీల్లో రిజిస్టర్ శాఖ అధికారి సంతకం సీలు లేక పోవడంతో వాటిని బ్యాంకులు వాటిని తిరస్కరిస్తున్నాయి.

సర్వర్‌డౌన్‌తోనే ఇబ్బందులు

రెండు రోజులుగా సర్వర్‌డౌన్ కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు సిద్ధం అవుతుందా అని ఎదురు సూస్తున్నారు. వృద్ధులు, మహిళలు, మరో మారు రావాలంటే కష్టంగా ఉంది.

– శ్రీరామనాయక్, సబ్‌రిజిస్ట్రార్

రెండు రోజులుగా పడిగాపులు కాస్తున్నా



నాది తాడిపత్రి. నాపేరు శ్రీనివాసరెడ్డి. రిజిస్ట్రేషన్ కోసం హిందూపురం రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చాము. సర్వర్‌డౌన్‌తో రిజిస్టర్ కాకపోవడంతో ఇక్కడే ఉండాలివచ్చింది. ఎప్పుడు సర్వర్ సిద్ధమవుతుందో మరి.

–శ్రీనివాసరెడ్డి, తాడిపత్రి

సంక్రాంతి కానుకల పంపిణీ



చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ

పరిగి, జనవరి 5 : ప్రభుత్వం చౌకధాన్య డిపోలద్వారా రాష్ట్రంలోని పేద కుటుంబాలకు అందజేస్తున్న చంద్రన్న సంక్రాంతి పండగ కానుకలను శుక్రవారం పెద్దరెడ్డిపల్లి గ్రామంలో జడ్పీటీసీ సూర్యనారాయణ చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఏడు వస్తువులతో కూడిన సంక్రాంతి కానుకల కిట్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించుకునేందుకు చంద్రబాబు నాయుడు అందించిన కానుక చంద్రన్న సంక్రాంతి కానులకన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోమప్ప, తదితరులు పాల్గొన్నారు.

టీఈటీ, డీఎస్సీలో అవకాశం కల్పించండి

హిందూపురం టౌన్, జనవరి 5 : డీఎడ్ విద్యార్థులకు టీఈటీ, డీఎస్సీలో అవకాశం కల్పించాలంటూ వారు కోరారు. శుక్రవారం డీఎడ్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. 2016- 18 సంవత్సరానికి టీటీసీ చదువుతున్నామని అయితే ప్రభుత్వం మొదటి సంవత్సరం పరీక్షలు కూడా నిర్వహించ లేదని విద్యార్థులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి టీఈటీ డీఎస్సీలో అవకాశం కల్పించాలని కోరారు. ఎన్ఎస్‌యూఐ కదిరీష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గ్రూప్-3 రాత పరీక్షల్లో నాగార్జునరెడ్డికి 8వ ర్యాంక్

చిలమత్తూరు, జనవరి 5 : గ్రామ కార్యదర్శుల ఎంపిక నిమిత్తం ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 రాత పరీక్షల్లో చిలమత్తూరు మండలం మరుసలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పాలేపల్లికి చెందిన నాగార్జునరెడ్డి జిల్లాస్థాయిలో 8వ ర్యాంక్ సాధించాడు. నెగిటివ్ మార్కింగ్ విధానంలో జరిగిన ఈ రాత పరీక్షల్లో 300మార్కులగాను 168.77సాధించాడు. అతడు అనంతపురం ఎస్కేయూలో మాస్టర్‌ఆఫ్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ చేశారు.

10న ఎమ్మెల్యే రాక

హిందూపురం, జనవరి 5: అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జీప్లస్3 ఇళ్లకు శంకుస్థాపన చేసేందుకు ఈనెల 10న ఎమ్మెల్యే బాలకృష్ణ రానున్నారు. ఇల్ల నిర్మాణానికి కొటిపి రోడ్డులో భూమి చదును చేపట్టే పనుల్లో మున్సిపల్ యంత్రాంగం నిమగ్నమైంది.

కళాశాలల సమయానికి బస్సులు నడపాలి

హిందూపురం అర్బన్ జనవరి 5: కళాశాలల సమయానికి బస్సులు నడపాలని పలు కళాశాలల గ్రామీణ ప్రాంత విద్యార్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం పరీక్షల కాలం కావడంతో తరచు కళాశాలల్లో రీడింగ్, ప్రతి రోజు పరీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక తర్ఫీదులు ఇస్తున్నారు. కళాశాల సమయానికి చేరుకోకపోతే లోనికి రానీయకపోగా పనిష్‌మెంట్‌లు తీసుకోవాల్సి వస్తోందని, దీంతో సక్రమంగా చదువు కొనసాగించలేకపోతున్నామని వాపోతున్నారు. ఈ విషయంపై డిపో మేనేజర్ స్పందించి కలిపి, సోమందేపల్లి, రొద్దం, చాగలేరు, శ్రీరంగరాజుపల్లి, నాగలూరు తదితర గ్రామాలకు కళాశాలల సమయానికి బస్సులు నడపాలని విద్యార్థులు కోరుతూ శుక్రవారం ఆర్టీసీ ఆధికారికి వినతి అందించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజకుమార్, జగదీష్, భాస్కర్, ప్రేమ్‌కుమార్, లోకేష్, నవీన్‌కుమార్, తేజ,అచ్యుత్‌కుమార్, తదితరులు ఉన్నారు.

జన్మభూమి కార్యక్రమంపై విద్యార్థుల ర్యాలీ

పరిగి, జనవరి 5 : ప్రభుత్వం నిర్వహిసున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యావికాసం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, విద్యార్థులచేత ర్యాలీలు నిర్వహించారు. సేవామందిరంలోని ఏఎంలింగణ్ణ జూనియర్ కళాశాల, ఏపీఆర్‌జెసి, సేవామందిరం జడ్పీహెచ్ఎస్‌పాఠశాల, శ్రీరంగరాజులపల్లి, మోదా, పరిగి, తదితర జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో వ్యక్తిగత మరుగుదొడ్లపై నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

పరిగి, జనవరి 5 : ఫుట్‌బాల్ క్రీడాకారులకు విశ్రాంత హెచ్ఎం సుధాకర్‌రావు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఆర్డీటి సంస్థ ద్వారా పోటీలో పాల్గొంటున్న సేవామందిరం ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడానికి దాతలు ముందుకొచ్చి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రంగయ్య, పీడీ జయకుమార్, ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్, ఈశ్వర్, సునీల్, వేణు, హనుమంతు, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

జఠిలమవుతున్న ట్రాఫిక్ సమస్య



అంబేద్కర్ సర్కిల్‌లో పగటిపూట జామ్ అయిన ట్రాఫిక్

హిందూపురం టౌన్, జనవరి 5 : రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రహదారులు లేకపోవడంతో పట్టణంలో సమస్య తీవ్రమవుతోంది. ముఖ్యమైన సర్కిళ్లలో ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడంతో సమస్య జఠిలమవుతోంది. కొన్ని సందర్భాల్లో 10నుంచి 20నిమిషాలపాటు ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి నెలకొంటోంది. పట్టణంలోని ప్రధాన సర్కిళ్లు అయిన అంబేద్కర్, ఎస్‌బీఐ సర్కిల్, కేఎల్ రోడ్డు ప్రాంతాల్లో ఉయదం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అధికమవుతోంది. ఇటీవల కాలంలో పగటిపూట నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టుకోవడానికి ప్రధాన రహదారుల్లో ఉంచడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ముఖ్యంగా అంబేద్కర్ సర్కిల్‌లో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. చర్చిరోడ్డు పనులు జరుగుతున్నందున అంబేద్కర్ సర్కిల్ మీదుగా కేఎల్ రోడ్డులో వాహనాలు వచ్చిపోతున్నాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే సమయంలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. అయితే అంబేద్కర్ సర్కిల్‌లో ట్రాఫిక్ సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు నియమిస్తే సమస్య తలెత్తకుండా ఉండేది. కానీ ఇక్కడ సిబ్బంది కొంతసేపు మరికొన్ని సర్కిళ్లలోకి వెళ్లడంతో జామ్ అవడానికి ఆస్కారం ఏర్పడుతోంది. దీంతో ఇద్దరు కానిస్టేబుళ్లను నియమిస్తే ట్రాఫిక్ జామ్ కాకపోవడానికి ఆస్కారం ఉంటుంది.

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని ముఖ్యమైన కూడళ్లలో సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తే జామ్‌కాకుండా చూసేందుకు వీలుంటుందని వాహనదారులు కోరుతున్నారు.

పశువైద్యశాల భవనాలకు నిధుల మంజూరు

లేపాక్షి, జనవరి 5 : మండల పరిధిలోని కల్లూరు, కంచిసముద్రం గ్రామాల్లో పశువైద్యశాలల భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఏడీ తిప్పేస్వామి తెలిపారు. కంచిసముద్రంలో పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని మందులు నిలువ ఉంచడానికికూడా సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్లూరులో పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుందని, వీటిని పునర్‌నిర్మించాలని ఆర్ఐడీఎఫ్ 23 నిధుల ద్వారా ఒక్కో భవనానికి రూ.26.50లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

హిందూపురం అర్బన్, జనవరి 5: మండల పరిధిలోని రాచపల్లివద్ద శుక్రవారం ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బంధువుల సమాచారం మేరకు... మలుగూరుకు చెందిన సూర్యనారాయణ పని నిమిత్తం రాచపల్లికి వెళ్లి తిరిగివస్తూ వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో వారి సహాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ రేణుక వైద్య పరీక్షలు అందించారు.



ప్రమాదంలో గాయపడిన సూర్యనారాయణ

5కే రన్ విజయవంతం చేయండి : కమిషనర్

హిందూపురం, జనవరి 5 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ రన్ పురపాలక సంఘం కార్యాలయం నుంచి బయలుదేరి గాంధి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, తెలుగుతల్లి సర్కిల్, రియలన్స్, తిరిగిపురపాలక సంఘం వరకు ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.

మడకశిర

ఉపాధి పనుల ప్రారంభం



పనులు చేస్తున్న కూలీలు

మడకశిర రూరల్, జనవరి 5: గత ఆరు నెలలుగా నిలిచిపోయిన ఉపాధిహామీ పనులు శుక్రవారం నుంచి మళ్లీ ప్రారంభమయ్యాయి. గత మూడు నెలలుగా పంచాయతీలలో పర్యటించి గ్రామసభలు నిరహించి కూలీలకు అనువైన పనులను గుర్తించడం జరిగిందన్నారు. గౌడనహళ్లి పంచాయతీలో గుర్తించిన పనులను చేపట్టారు.

నేడు అన్నదాన వసతి గృహ భవనం ప్రారంభం

మడకశిర టౌన్, జనవరి 5: పట్టణంలోని షిర్డిసాయినాథుడి ఆలయం పర్యటక రంగంగా దినదినాభివృద్ధి చెందుతోంది. ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం నూతనంగా నిర్మించిన నిత్య అన్నదాన వసతి గృహ, సముదాయ భవనాలను పారిశ్రామికవేత్త రమణి చేతుల మీదుగా ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. చెన్నైకి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త రమణి ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా మండల పూజ

రొళ్ల, జనవరి 5: మండలంలోని బీజీహళ్లిలో శుక్ర వారం అయ్యప్పస్వామి మండల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు అయ్యప్ప చిత్రపటాన్ని పూలమాలలతో అలకరించి మెట్ల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లినమడుగు, కాలువేపల్లి, జీరిగేపల్లి గ్రామాలలో అయ్యప్ప వెండి రథోత్సవాన్ని ఊరేగించారు. అయ్యప్పల నృత్యం, వీరగాస్య నృత్యం అలరించింది.

మహిళకు విద్యుత్ షాక్



విద్యుత్‌షాక్‌కు గురైన లక్ష్మిదేవి

అమరాపురం, జనవరి 5: మండలంలోని నిద్రగట్ట పంచాయతీ ఎన్.గొల్లహట్టి గ్రామానికి చెందిన సన్నముద్దప్ప కుమార్తె లక్ష్మిదేవి శుక్రవారం విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రగాయాలపాలైనట్లు తండ్రి సన్నముద్దప్ప తెలిపారు. సాయంత్రం 4గంటల సమయంలో గొర్రెలు మేపుకుని తిరిగి వస్తూ చెరువులో నీరు తాపుతుండగా చెరువు సమీపంలోని 11 కేవీ విద్యుత్ తీగ తెగిపడి ఉండడాన్ని గమనించక దానిపై కాలు పెట్టడంతో ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో ఆమెను తుమకూరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు



వాగ్వాదం చేసుకుంటున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్



పరిగిలో సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు

విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ : చైర్‌పర్సన్

హిందూపురం టౌన్, జనవరి 5 : తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 4, 11, 23, 31 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ కాలనీలో జరిగిన కార్యక్రమం సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వాలు విద్యకోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాయని, ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.

చైర్‌పర్సన్, కౌన్సిలర్ వాగ్వాదం

నాలుగో వార్డులో జన్మభూమి కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా వైసీపీ స్థానిక కౌన్సిలర్ రజినీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ చుట్టపు చూపుగా వస్తున్నారని దీంతో స్థానిక సమస్యలు ఆయన గుర్తించలేదన్నారు. దీంతో కల్పించుకున్న బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు, చైర్‌పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎక్కడున్నా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. మీ వార్డులో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కావున ఎమ్మెల్యేను నిందించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ వీరయ్య, మున్సిపల్ ఎంఈ రమేష్, డీఈ హొన్నూరుస్వామి, టీడీపీ నాయకులు నాగరాజు, షఫీ, తిమ్మయ్య, నీలూరి వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్‌లో...

హిందూపురం మండలంలోని గోళ్లాపురం, తూమకుంట పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీబీ విశ్వనాథ్, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, తహసీల్దార్ విశ్వనాథ్, సింగిల్ విండో ఆనంద్‌కుమార్, సర్పంచ్ నాగార్జున, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇస్తామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ శ్రీలత, ఎస్ఐ శేఖర్, ఈఓఆర్డీ శివన్న, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో...

అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ధ్యేయమని ఎంపీపీ నౌజియాబాను, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా చిలమత్తూరు మండలంలోని కోడూరు తోపులో స్థానిక సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటసుబ్బమ్మ, సూర్యనారాయణ, సర్పంచులు బాలాజీ, లక్ష్మీనరసింహులు, మండల ప్రత్యేక అధికారి శుభదాస్, తహసీల్దార్ మారుతిప్రసాద్, ఎంపీడీఓ రమణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, మండల కన్వీనర్ బాబురెడ్డి, చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, పార్టీ బీసీసెల్ అధ్యక్షులు శివప్ప, నాయకులు కనిశెట్టిపల్లి శివ, నందీశ్, పాపన్న, లక్ష్మీనారాయణయాదవ్, గౌరీశంకర్, గాజుల కిష్టప్ప, మన్సూర్‌అహ్మద్, కృష్ణారెడ్డి, సోమశేఖర్, కోడూరు కిష్టప్ప, బేకరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో...

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపీపీ హనోక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పులమతి గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ... నూతనంగా రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఎన్టీఆర్ గృహాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సులోచన, ఈఓఆర్డీ శకుంతలాబాయి, వైద్యాధికారి శ్రీదేవి, సర్పంచ్ అశ్వత్థనారాయణప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిగిలో...

ప్రతి ఒక్కరూ విద్య నేర్చుకుంటేనే రాష్ట్రాభివృద్ధికి తోడ్పడినట్లవుతుందని, ప్రభుత్వం అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నట్లు ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని శిరేకోళం, పీ నర్సాపురం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. వీటిలో విద్యావికాసం అన్న అంశంపై అధికారులు కార్యక్రమాన్ని రూపొందించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి విద్య ఎంత అవసరమో వివరించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగరంగయ్య, తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ బాలమునయ్య, వైస్ ఎంపీపీ చౌడప్ప, సర్పంచ్‌లు శ్రీనివాసులు, సీతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శిల్ప, ఏఈలు గోవిందరెడ్డి, దివ్య, వేణుగోపాల్, ఏఓ చైతన్య, వైద్యాధికారులు ఆదిశేషు, శ్రీక్రాంతి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, నాయకులు గోవిందరెడ్డి, నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఏపీఓపై సర్పంచ్ ఆగ్రహం

లేపాక్షి, జనవరి 5 : జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని శుక్రవారం పులమతి గ్రామంలో నిర్వహించారు. అన్నిప్రభుత్వశాఖల అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్థనారాయణప్ప మాట్లాడుతూ ఉపాధిహామీ ఏపీఓ లక్ష్మీబాయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరుచెట్టు పథకం ద్వారా మొక్కల సంరక్షణకు నిధులు దుర్వినియోగం అయ్యాయని మొక్కలు ఎక్కడా జీవిస్తున్న దాఖలాలు లేవన్నారు. ఎన్టీఆర్ గృహాలకు ఉపాధిపథకం ద్వారా అందించాల్సిన రూ.50వేలు ఎందుకు పడలేదని నిలదీశారు. సిరికల్చర్‌ను ఉపాధితో అనుసంధానంచేసి సాగుచేసిన మొక్కలకు సంబంధించి బిల్లులు చెల్లించలేదన్నారు. ఏపీఓ మాట్లాడుతూ బిల్లులన్నీ తప్పక చెల్లిస్తామని తెలిపారు. ఎంపీపీ హనోక్ మాట్లాడుతూ... లబ్ధిదారులు నష్టపోకుండా చూస్తామన్నారు.



పరిగి పీ నర్సాపురం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ



గోళ్లాపురంలో మాట్లాడుతున్న యోజకవర్గ ప్రత్యేకాధికారి



చిలమత్తూరులో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



ఏపీఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచ్

కదిరి

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

గాండ్లపెంట , జనవరి 5 : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మండల ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శుక్రవారం కమతంపల్లిలో నిర్వహిస్తున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ జేఏసీ నాయకులు మాట్లాడుతూ 2004 సంవత్సరం నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ మండల జేఏసీ నాయకులు నాయకులు, ఆదిబయన్న, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు యూటీఎఫ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

స్పందించు - సాయమందించుకు ముందుకొచ్చిన ఉపాధ్యాయులు

నంబులపూలకుంట , జనవరి 5 : పేద ప్రజల అభివృద్ధికోసం ఆర్డీటీ చేపట్టిన స్పందించు - సహాయమందించు కార్యక్రమానికి గూటిబైలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందుకు వచ్చారు. శుక్రవారం వారు స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం శిరీషా మాట్లాడుతూ జనవరి నెల నుంచి తమ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ వారి వంతుగా సహాయం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని ఆమె తలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ఏటీఎల్ గోవిందప్ప, గంగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

తనకల్లు, జనవరి 5 : మండల కేంద్రమైన తనకల్లులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు కడప కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన రియాజ్‌బాష అవగాహన కార్యక్రమాన్ని కొనసాగించారు. మండలంలోని రాచువారిపల్లికి చెందిన దేశాయి గంగాధర్‌రెడ్డి ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉన్నారు. ఆయన అభ్యర్థన మేరకు గంగాధర్‌రెడ్డి పూర్వం చదివిన పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటికి పది సార్లు రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద కళాకారులకు చేయూతనిస్తాం



కందికుంటను సన్మానిస్తున్న వృత్తి కళాకారులు

కదిరిఅర్బన్, జనవరి 5 : ఎంతో ప్రతిభ ఉండి, నిరుపేద జీవితం అనుభవిస్తున్న వృత్తి కళాకారులను ప్రభుత్వం తరుపున అన్నివిధాలుగా ఆదుకుంటామని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక గీతామందిరంలో కళాకారుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వృత్తికళాకారులను ఆదుకోవడంలో భాగంగా మొదటి విడతగా 60మందికి ఎన్టీఆర్ పక్కాగృహాలను మంజూరు చేయిస్తానని, లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించే కళాకారులకు రూ. లక్ష పారితోషికాన్ని అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా కందికుంటను ఖాద్రీ కళాకారుల సేవా సంఘం అధ్యక్షుడు సంపంగి గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. కళాకారులు కుళ్ళాయప్ప, రాజారెడ్డి, బాలబ్రహ్మం, గంగులప్ప, సూరి, రమణ, బాలయ్య, రవి, చంద్రకళ తదితర కళాకారులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతే సీఎం ధ్యేయం : కందికుంట



గేమేనాయక్‌తండా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కదిరిఅర్బన్ , జనవరి 5 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సురయాబాను అధ్యక్షత శుక్రవారం పట్టణంలోని 13, 14, 15 వార్డులలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విడదీసి, నడిరోడ్డుపై వదిలేస్తే... ఈ రోజు అదే రాష్ట్రం గురించి ప్రపంచం మొత్తం గొప్పగా మాట్లాడుకునేలా ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడికి విద్య, వైద్యంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించి వారి కళ్లలో ఆనందం నింపారన్నారు. విద్యారంగంలో రాష్ట్రాన్ని నెం.1 గా నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, ఐసర్, నల్సర్, ఎయిమ్స్ వంటి జాతీయ స్థాయి అత్యున్నత వి ద్యా సంస్థల ఏర్పాటుతో నవ్యాంధ్రప్రదేశ్ నాలెడ్జ్ హబ్‌గా మారుతోందన్నారు. అనంతరం లబ్ధిదా రులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కా ర్డులు, పింఛన్‌లు పంపిణీ చేశారు. అలాగే మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు 130 కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, మె ప్మా పీడీ సావిత్రి, టీపీఓ విజయభాస్కర్, కౌన్సి లర్లు హనుమంతరావు, అమీనబీ, మాబూసాబ్, హనుమంత్, జన్మభూమి కమిటీ సభ్యులు బాబ్‌జాన్, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎద్దుల క్రిష్ణమూర్తి, నాయకులు సీఐ ఇస్మాయిల్, ఇనా యత్, జిలాన్, బాబావలి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లులో ...

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గేమేనాయక్‌తండా గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ రమేష్‌బాబు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి కార్యక్రమాన్ని కొనియాడారు. అధికారులు, ప్రజలు, నాయకులు చిత్తశుద్ధితో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రాంతంలో లైన్‌మేన్ ప్రతిదానికి డబ్బులు అడుగుతున్నాడని ఓ రైతు కందికుంట దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన వేదిక మీద ఉన్న మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓలకు ఆలైన్‌మేన్‌కు చార్జ్‌మెమో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు బియ్యంకార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలలో గర్భిణులను ఆశీర్వదించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కందికుంట యశోదాదేవి, టీడీపీ తెలుగుమహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, నాయకులు బీగం శంకర్‌నాయుడు, బడారాజారెడ్డి, కదిరిటౌన్ అధ్యక్షుడు ఎద్దుల క్రిష్ణమూర్తి, బాగేపల్లి చలపతి, నాగరాజు, హరినాయక్, నాగమల్లు, మండల ప్రత్యేక అధికారి కొండలరావు, ఎంపీడీఓ రమేష్‌బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష నియోజకవర్గ ప్రజలకు శనివారం అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

సంగం - హలో, **రాధిక** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **వేమల** - 2 కంట్రీస్, **మౌనిక** - ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	6	బీరకాయ	30
పచ్చిమిర్చి	22	బీన్స్	70
వంకాయ	20	కాకర	40
మునగ	40	చౌలేకాయలు	40
ఉల్లిపాయలు	50	కోసుగడ్డ	30
ఉర్లగడ్డ	22	బీట్‌రూట్	42
బెండ	30	క్యారెట్	65

కేజీబీవీ విద్యార్థులకు నగదు బహుమతులు

నల్లచెరువు , జనవరి 5 : మండలం లోని తవళంమర్రి గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో నిర్వహించిన విద్యాశాఖ మేళాలో కేజీబీవీ నల్లచెరువు విద్యార్థినులు దేశ సంస్కృతి, ఆలనా, పాలన కార్యక్రమంలో మొదటి బహుమతిని పొందారు. గీతిక, దీప అనే విద్యార్థినీలను ప్రశంసిస్తూ గ్రామానికి చెందిన నరసింహులు విద్యార్థినులకు రూ. 1110 బహుమతులు అందజేశారు.

వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దని వినతి

తనకల్లు , జనవరి 5 : ఎట్టి పరిస్థితుల్లోనూ బోయలను, వాల్మీకులను ఎస్టీలలో చేర్చవద్దని జీపీఎస్ (గిరిజన ప్రజాసమాఖ్య విద్యార్థి నాయకులు) కందకుంటకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని గేమేనాయక్ తండా పంచాయతీలో శుక్రవారం అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతుండగా, జీపీఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోయలను, వాల్మీకులను ఎస్టీలలో చేర్చవద్దన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద నిధులు మంజూరు చేసినా నేటికి గిరిజన తండాలు రహదారి సౌకర్యానికి కూడా నోచుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా న్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఆయన సర్దిచెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సుధాకర్ నాయక్, రాంప్రసాద్‌నాయక్, ప్రసాద్‌నాయక్, రవీంద్రనాయక్, పలువురు గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అబద్దాలు మానుకుని అభివృద్ధికి సహకరించండి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్

నల్లచెరువు , జనవరి 5 : వైసీపీ నాయకులు అబద్దాలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని నల్లచెరువు ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, తనకల్లు మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ అశ్వర్థనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తవళంమర్రి గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచు జింకా శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించి, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమిపై సందేశాన్ని చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్ ఛైర్మన్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం , దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం అడుగడుగునా అడ్డు పడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసమన్నారు. 2019 ఎలక్షన్‌లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగభూషణం నాయుడు, నరసింహులు, ఈశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యాశాఖ ప్రదర్శనలు



ముత్యాలచెరువు గ్రామంలో బోధనా సామాగ్రి ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు



కబడ్డీ క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్

కదిరిరూరల్, జనవరి 5 : కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యావికాసం' ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మండల విద్యాశాఖాధికారి చెన్నక్రిష్ణ ఆధ్వర్యంలో బోధనా సామాగ్రి ప్రదర్శన, వివిధ అంశాలపై విద్యార్థులతో చర్చాగోష్ఠి, ఆటల పోటీలు, క్రీడా పోటీలు, చెక్కల భజన, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో కదిరి జడ్పీ బాలికోన్నత పాఠశాల, కసూర్బాగురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొనగా కస్తూర్బా విద్యార్థినులు గెలుపొందారు. అనంతరం మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హస్తకళల ఉత్పత్తుల స్టాల్స్, పోటీలు, ప్రదర్శనలను ఎంపీపీ లలితమ్మ, గ్రామ సర్పంచ్ లక్ష్మీరంగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామ్మూర్తినాయక్, తహసీల్దార్ పీవీ రమణ, ఎంపీడీఓ ఆదినారాయణ, మండల స్పెషలాఫీసర్ ఆనంద్, వైద్యాధికారి డాక్టర్ క్రిష్ణయ్యతో పాటు ఐసీడీఎస్, ఐకేపీ ప్రతినిధులు సందర్శించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు జన్మభూమి ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేస్తామని అధికారులు తెలిపారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

కదిరిఅర్బన్, జనవరి 5 : విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని ఎస్‌టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ కాలేయట్ ఎడ్యుకేషనల్ ఆదేశాల మేరకు శుక్రవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక సైదాపురం ఎస్సీ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. విద్యయొక్క ప్రాముఖ్యతను స్థానికులకు వివరించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్చాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులనాయుడు, డాక్టర్ స్మిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజ్‌మహ్మద్, అధ్యాపకులు శ్రీదేవీ, శ్రీనివాసులు, చిట్టెమ్మ, రజియాబేగం, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కదిరి

కదిరి - తలుపుల - తనకల్లు - నల్లచెరువు - నంబులపూలకుంట - గాండ్ల పెంట

గిరిజన గర్జన మహాసభను జయప్రదం చేయండి

కదిరిఅర్బన్, జనవరి 5 : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఈ నెల 21న అనంతపురంలో చేపట్టే గిరిజన గర్జన మహాసభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన వాల్మీకులను ఎస్టీలో చేర్చితే గిరిజనులు మరింత వెనుకబడి పోతారన్నారు. గిరిజన నాయకులు కాలేనాయక్, శ్రీనివాసునాయక్, విజయ్, శ్రీనివాసులనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు



మాట్లాడుతున్న ఆర్‌డీ వీణాకుమారి

కొత్తచెరువు, జనవరి 5: ప్రభుత్వ ఆస్పత్రులలో నిరుపేదల కోసం సీఎం చంద్రబాబునాయుడు 30 రకాల జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు అందించేలా సౌకర్యాలు కల్పించారని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వీణాకుమారి, డీఎంహెచ్‌ఓ అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని కొడపగానిపల్లి, తిరుమలదేవరపల్లి పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. చిన్నపిల్లలకు ఈ నెల నుంచి పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని, అన్ని జబ్బులకు వ్యాక్సిన్లు వేస్తామన్నారు. రక్తహీనత గల మహిళలకు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి సరుకులను పంపిణీ చేయడంతో పాటు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మహాలక్ష్మి, ఎంపీపీ వాణీశ్రీనివాస్, డీఎఫ్ఓ చంద్రశేఖర్, జిల్లా ప్రత్యేకాధికారి భరత్‌కుమార్, సర్పంచ్ అలివేలమ్మ, ప్రత్యేకాధికారి ఓబులపతి, ఎంపీడీఓ రఘునాథగుప్తా, టీడీపీ మండల కార్యదర్శి శివ, అధికారులు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తిరూరల్, జనవరి 5: మండలంలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేశ్వర్ పేర్కొన్నారు. విద్యార్థులు 1-9-2006 నుంచి 31-8-2008 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. ఓసీ, బీసీలు రూ.100 రుసుముతో, ఎస్సీ, ఎస్టీలు రూ.50 రుసుముతో మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 8న ప్రవేశ పరీక్ష ఉంటుందని, మెరిట్ ఆధారంగా 2017-18కి గానూ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి వరకు చదివి ఉండాలన్నారు. ఆధార్, స్టడీ సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థుల రక్తదానం

కొత్తచెరువు, జనవరి 5: మండల కేంద్రంలోని శివసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం రక్తదాన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో రక్తదాన సేకరణ చేపడుతుండగా అందుకు సంబంధించి రక్తదాన సేకరణ మొబైల్ టీమ్ కళాశాలలో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేషప్ప, ప్రిన్సిపాల్ వేణు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



నంబులపూలకుంట జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అత్తార్



తలుపులలో... పింఛన్‌లు, గృహాల కోసం ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

పిల్లలను ఉన్నతంగా చదివించాలి : ఎమ్మెల్యే

నంబులపూలకుంట , జనవరి 5 : పేద విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మండలంలోని ధనియానిచెరువు జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సర్పంచు రెడ్డెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిధులను విడుదల చేసి, వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. విద్యలో బాగా రాణిస్తున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తున్నారన్నారు. 9, 10 తరగతుల గ్రామీణ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారన్నారు. బాల, బాలికల విద్యాభివృద్ధికి కస్తూర్బా పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, డీటీ క్రిష్ణప్రసాద్, ప్రత్యేక అధికారి లక్ష్మీనరసయ్య, ఈఓఆర్‌డీ కమలాబాయి, ఏపీఎం ఈశ్వరమ్మ, ఎంఈఓ గోపాల్‌నాయక్, సూపర్‌వైజర్ నాగమణి, ఆర్ఐ మురళీ నాయక్, గుడిసేదేవానంద్, మాజీ జడ్పీటీసీ అంజనప్పనాయుడు, ఇస్మాయిల్, అల్లాబకష్, ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపులలో..

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళారుల పాలు కాకుండా.... నిజమైన లబ్ధిదారులకే చేరే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధునిక టెక్నాలజీతో అవినీతికి కళ్లెం వేసినట్లు కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మండలంలోని పెద్దన్నవారిపల్లిలో ఐదో విడత జన్మభూమి- మాఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచు వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ త్వరలో తలుపుల మండల కేంద్రానికి కనెక్టివిటీ ద్వారా 11 పనులను 15 కోట్ల రూపాయలతో మంజూరు చేశారన్నారు. సర్వే పూర్తి అయిందని, మార్చి నెలలో పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు దేవాలానాయక్‌తండా, పెద్దన్నవారిపల్లి గ్రామాల ప్రజలు అడ్డు తగులుతూ... తాము ఎన్నో సంవత్సరాల నుంచి పింఛన్‌లు, గృహాల కోసం అర్జీలు ఇచ్చుకున్నా నేటికీ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రేషన్‌కార్డులు, ఫించన్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, అభయహస్తం స్కాలర్‌షిప్‌లు, మహిళా సంఘాలకు వడ్డీల మాఫీలను పంపిణీ చేశారు. కాయలపల్లికి చెందిన రైతు మల్లేష్‌కు ప్రభుత్వ రాయితీతో మంజూరైన రైతు రథం ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరం, పశువైద్య శిబిరం నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్ఠికాహార ప్రదర్శనను , సాక్షర భారత్ విద్యావలెంటీర్లు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకించారు. అటవీశాఖ ద్వారా మొక్కలను నాటారు. మండలంలోని బట్రేపల్లిలో సర్పంచు రత్నమయ్య అధ్యక్షతన జన్మభూమి - గ్రామసభను ఎంపీడీఓ కే పోలప్ప నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ శివయ్య, పశువైద్యాధికారి సుబ్బరాయుడు, హౌసింగ్ ఏఈ మంజుల, ఫారెస్ట్ అధికారి బండప్ప, ఏపీఎం రమణప్ప, వీఆర్ఓ సురేష్, టీడీపీ నాయకులు దేవానంద్, ఇస్మాయిల్, తలుపుల సర్పంచు ఫయాజ్ అహ్మద్, కే ఉత్తయ్య, విశ్వనాథరెడ్డి, పీకే రమణ, వివేకానందరెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహించారు.

గాండ్లపెంటలో....

కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నది టీడీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను పేర్కొన్నారు. శుక్రవారం కమతంపల్లి జన్మభూమి - మాఊరు కార్యక్రమం సర్పంచు వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పర్వీన్‌బాను హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు, పింఛన్‌లు, ఎన్‌టీఆర్ గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళల రుణాలు తదితర పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ వన్నూరుస్వామి, ఎంపీడీఓ శ్రీరాములు, ఈఓఆర్‌డీ ఆనందయ్య, ఎలక్ట్రికల్ ఏఈ గౌరీశంకర్, పశు వైద్యాధికారి ప్రవీన్, ఏపీఓ హారున్ రషీద్, ఏపీఎం పద్మావతి, హౌసింగ్ ఏఈ షామీర్‌బాష, సర్పంచు వెంకటేష్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గాండ్లపెంట మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న పర్వీన్‌బాను

బ్లూమూన్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చైర్మన్ శివశంకర్



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కదిరిఅర్బన్, జనవరి 5 : స్థానిక బ్లూమూన్ డీఎడ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. క ళాశాలలో రెండో సంవత్సరం చాత్రోపాధ్యాయులు మొదటి సంవత్సరం చేరిన చాత్రోపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ శివశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు , పలువురిని ఆకర్షించాయి. బ్లూమూన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పాఠశాల హెచ్ఎం సురేంద్రరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

డంప్‌యార్డ్ తొలగింపుపై మీనమేషాలెందుకు..?

కదిరిరూరల్ , జనవరి 5 : తమ గ్రామానికి సమీపంలో కదిరి మున్సిపల్ డంప్ యార్డు ఏర్పాటుతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దానిని మరోచోటుకుమార్చాలని కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువు గ్రామస్థులు అధికారులను కోరారు. దీర్ఘకాలికంగా డిమాండ్ చేస్తున్నామని ఎప్పటిలోగా డంప్ యార్డును తొలగిస్తారో స్పష్టంగా చెప్పాలని అధికా రులను నిలదీశారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముత్యాలచెరువు గ్రామంలో సర్పంచ్ లక్ష్మీరంగారెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. తహీసీల్దార్ పీవీ రమణ, ఎంపీడీఓ మీసాల ఆదినారాయణ, మండల స్పెషలాఫీసర్ ఆనంద్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామసభ ప్రారంభమైన వెంటనే న్యాయవాది లోకేశ్వరరెడ్డి, గ్రామస్థులు సాయిశీన, రామనాథరావు, తదితరులు అక్కడికి చేరుకుని డంప్ యార్డ్ విషయమై అధికారులతో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్, ఎంపిడిఓలు సమాధాన మిస్తూ డంప్‌యార్డు ఏర్పాటుకు తగిన స్థలాన్ని కెటాయించాలని ప్రభుత్వానికి విన్నవించామని, వారి నుండి ఉత్తర్వులు రాగానే మారుస్తామని హామీ ఇచ్చారు. గ్రామం పక్కనే వెళ్తున్న హంద్రీనీవా కాలువ ద్వారా మరో పిల్లకాలువను త్రవ్వి ముత్యాలచెరువుకు అనుసంధానం చేసి నింపాలని, ముత్యాలచెరువులో పశువైద్యశాలను మంజూరు చేయాలని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పెన్షన్లు, పక్కాగృహాలు, ఇంటిపట్టాలు, రేషన్‌కార్డుల కోసం గ్రామస్థులు అర్జీలు ఇచ్చుకున్నారు. మండల ఉపాధ్యక్షుడు రామ్మూర్తినాయక్, ఎంఇఓ చెన్నక్రిష్ణ, వైద్యాధికారి డాక్టర్ క్రిష్ణయ్య, ఎఓ శ్రీహరినాయక్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం

పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలి

కణేకల్లు, జనవరి 5 : ఉపాధ్యాయుల పీఆర్సీ బకాయిలను వెంటనే మంజూరు చేసి డీఏలు కూడా ఇవ్వాలని ఏపీటీఎఫ్ కార్యవర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కొండారెడ్డి పాఠశాలలో ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ శేషారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏకీకృత సర్వీసు రూల్స్ ఆధారంగా పదోన్నతులు చేపట్టడంతో పాటు సీపీఎస్ రద్దుకు 9వ తేదీన పింఛన్ సాధన సమితి పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబన్న, సూర్యకాంతరెడ్డి, మోసెస్, పరమేశ్వర, జయరామిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడి మృతికి సంతాపం

బొమ్మనహాళ్, జనవరి 5 : మండలంలోని కురువళ్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎన్ఎఫ్ఎల్ హెచ్ఎం రామచంద్ర (58) మృతిపై అధికారులు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా రామచంద్ర హెచ్ఎంగా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి బళ్లారిలోని తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఆయన మృతిపై స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో భీమప్ప, ఎంఐఎస్ మంజు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు సంతాప సభను ఏర్పాటు చేశారు. కురువళ్లి సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు ధనుంజయ హెచ్ఎం భౌతికకాయాన్ని సందర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హెచ్ఎం ఆకస్మిక మృతిపై యూటీఎఫ్, ఏపీటీఎఫ్ సంఘాల సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అందుబాటులోకి అంబులెన్స్

డీహీరేహాళ్, జనవరి 5 : ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి సకాలంలో వైద్యం అందేలా చూసేందుకు అంబులెన్స్‌ను మంత్రి కాలవ శ్రీనివాసులు మాతృమూర్తి కాలవ పుల్లమ్మ పేరుతో డీ హీరేహాళ్ మండలం లో ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి తెలిపారు. గర్భిణులు, అత్యవసర వైద్యం కోసం డాక్టర్ల వద్దకు వెళ్లడానికి సకాలంలో వేరే వాహనాలు అందుబాటులో ఉండకపోవడంతో అంబులెన్స్‌ను నపనున్నట్లు తెలిపారు. త్వరలోనే అందుబాటులో ఉంచుతామన్నారు.

వైసీపీ నాయకుల పల్లెనిద్ర

కణేకల్లు, జనవరి 5: పూలచెర్ల గ్రామంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేపట్టారు. శుక్రవారం సాయంత్రం గ్రామానికి చేరుకున్న ఆయన ఇక్కడి ప్రజలతో సమావేశమై ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. అనంతరం టీడీపీపై పలు విమర్శలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, రవి పాల్గొన్నారు.

ఆస్పత్రి కమిటీ చైర్మన్‌కు అస్వస్థత

కణేకల్లు, జనవరి 5 : మండలంలోని గరుడచేడు ప్రభుత్వాస్పత్రి కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు ఆనందరెడ్డి శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గెణిగెరకు మంత్రి కాలవ శ్రీనివాసులు రాగా ఆ కార్యక్రమానికి ఆనందరెడ్డి కూడా హాజరయ్యారు. మంత్రి రాక ముందే ఆనందరెడ్డికి మూర్ఛ రావడంతో ఆయన కిందకు పడిపోయాడు. ఆ సమయంలో అక్కడున్న టీడీపీ నాయకులు ఆయనను హుటాహుటిన కణేకల్లు ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఉన్నత చికిత్స కోసం బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. టీడీపీ కన్వీనర్ లాలెప్ప, ఎంపీటీసీ షేక్ ఫక్రుద్దీన్, కోఆప్షన్ సభ్యుడు నజీర్ ఆయనను పరామర్శించారు.



ఆనందరెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

క్రీడా స్ఫూర్తితో విజయాలు

▸▸ **విద్యార్థులకు ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పిలుపు**

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటే జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్దినాయనపల్లి క్రీడా మైదానంలో ఖోఖో, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆయనతో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు అంతర్గతంగా దాగిఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.2.05లక్షలతో ఖోఖో, వాలీబాల్ కోర్టులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహిళల చైతన్యంతోనే హక్కుల సాధన సాధ్యం

▸▸ **కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార్ గ్రహీత పింగలిచైతన్య**

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 5: మహిళలు విద్యతో చైతన్యవంతులు అయినప్పుడే హక్కుల సాధన, సంరక్షణ సాధ్యమవుతుందని కేంద్ర సాహిత్య అకాడమి యువపురస్కార్ గ్రహీత, ఫిదా సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ పింగళి చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌జీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవహక్కులు - మహిళలు అన్న అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శశికళాదేవి అధ్యక్షత వహించగా, విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు మహిళల పట్ల దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇలాంటి తరుణంలో మహిళలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఉద్యోగం పురుష లక్షణం అన్న భావన తొలగిపోవడంతో పాటు పురుషాధిక్యం కూడా తగ్గిపోయినప్పుడే స్త్రీ హక్కులకు భంగం వాటిల్లదన్నారు.

ముఖ్యంగా మహిళలు చైతన్యవంతులై ఆడపిల్లల చదువును ప్రోత్సహించాలని, కొడుకు, కూతురు అన్న భేదాభిప్రాయాలు తల్లిదండ్రుల మదిలో మెదలకూడదన్నారు. అనంతరం మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు, అమలు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అచ్యుతానంద, ప్రగతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైతన్య

'విద్య - వికాసం'పై కళాశాలల విద్యార్థుల ర్యాలీ

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుసంక్షేమం కోసం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం పేర్కొన్నారు. శుక్రవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్య- వికాసంపై ప్రభుత్వ జూనియర్ కళాశాల, జ్యోతిర్మయి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి టీసర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో సైబర్‌గ్రిడ్ ద్వారా ఎలక్ట్రానిక్ క్లాస్ రూంలు ఏర్పాటుచేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే దిశలో విద్యనందిస్తుందన్నారు. జ్యోతిర్మయి కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులపై ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



టీసర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డ జూనియర్ కళాశాల విద్యార్థులు

శెట్టూరు, జనవరి 5: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం విద్యావికాసం కార్యక్రమంలో భాగం గా పుర వీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ ర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనుకూరు, మాకొడికిలో సామూహిక సీమంతాలు

శెట్టూరు, జనవరి 5: మండల పరిధిలోని కనుకూరు, మాకొడికి గ్రామాల్లో సర్పంచ్‌లు రామన్న, సావిత్రమ్మల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కనుకూరులో సుమారు 50మంది దాకా రైతులకు పంటనష్ట పరిహారం అందలేదని అధికారులను నిలదీశారు. అదేవిధంగా పలువురు లబ్ధిదారులకు అర్హత ఉన్నా ఫెన్షన్ అందడంలేదని వాపోయారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభదృష్టికి తీసుకువచ్చారు. అనంతరం విద్యా వికాసంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి విరించారు. మాకొడికిలో జరిగిన కార్యక్రమానికి జిల్లా జడ్పీ సీఈఓ శోభాస్వరూపరాణి పాల్గొని సామూహిక సీమంతాల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, ఎంపీపీ తిమ్మక్క, ప్రత్యేక అధికారి తిరుపతయ్య, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ రామచంద్ర, నాయకులు చిత్తప్ప, రంగప్ప, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, నగేష్, డీలర్లు చైతన్యకుమార్, లింగప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



సీమంతాల్లో పాల్గొన్న జడ్పీ సీఈఓ

ఎమ్మెల్యే సమాచారం

కళ్యాణదుర్గం టౌన్: శాసన సభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శనివారం పలు పంచాయతీల్లో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సినిమా గైడ్



- **సౌభాగ్య :** హలో
- **వెంకటేశ్వర:** జై లవకుశ
- **నూర్ ముబారక్:** ఎంసీఏ

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	40
పచ్చిమిర్చి	20	బీన్స్	40
వంకాయలు	40	కాకర	40
లావుమిర్చి	50	చౌలేకాయలు	40
ఎర్రగడ్డలు	50	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	30	బీట్‌రూట్	40
బెండ	40	క్యారెట్	60



తక్షణసాయం ఇస్తున్న ఎంపీటీసీ సభ్యుడు

చంద్రన్న బీమా మంజూరు

కంబదూరు (చెన్నంపల్లి), జనవరి5: మండల పరిధిలోని చెన్నంపల్లికి చెందిన తలారి నరసింహులు అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయంగా బాధిత కుటుంబసభ్యులు భార్య తలారి ఓబుళమ్మకు రూ.5వేల నగదును ఎంపీటీసీ లక్ష్మయ్య చేతులమీదుగా అందజేశారు. తక్షణసాయంగా ఈ ఆర్థికసాయంను అందజేశామని, మిగతా సొమ్ము రూ.లక్షా 95వేలు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది ఓబులేశు, బీమామిత్ర కృపమ్మ, గ్రామస్తులు ప్రసాద్, వెలుగు మండల సమాఖ్య కోశాధికారి ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బాలికాభివృద్ధి

కణేకల్లు : బాలికలు విద్యనభ్యసించడం ద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని మహిళ సమత సొసైటీ సభ్యులు సూచించారు. శుక్రవారం మండలంలోని పూలచెర్ల గ్రామంలో బాలికలకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసుకోరాదని, విద్యతోనే బాలికల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో సమత సొసైటీ సభ్యులు సురేఖ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వివేకానంద విద్యార్థుల ర్యాలీ

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై తెలియచెప్పారు. స్వచ్ఛభారత్‌లో విద్యార్థులను భాగస్వాములను చేయడంతో ఆరోగ్యకమైన సమాజం నిర్మితమవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, వ్యారచనపోటీలు, నృత్య ప్రదర్శనలో పోటీలు నిర్వహించి మోడల్ గ్రామసభను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ గురువేపల్లి నరసింహులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



కంబదూరు మండలం పాళ్లూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

కంబదూరు: పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేద్దామని జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాళ్లూరు, గొల్లపల్లి గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీత వేస్తోందన్నారు. అందులో భాగంగానే ఈ రోజు ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. అంతేకాని ఏదో సమస్యను సృష్టించి నానా రాద్ధాంతం చేయడం ప్రతిపక్ష పార్టీలకు మంచిది కాదని హితువు పలికారు. ఏదైనా సమస్య ఉంటే అర్జీల రూపంలో అధికారులకు విన్నవించుకుని పరిష్కారానికి కృషిచేయాలే తప్పా సమస్యను జఠిలం చేయకూడదన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల తిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరి, పాళ్లూరు సర్పంచ్ బోగం నగేష్, మండల కన్వీనర్ కె. శివన్న, ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహమ్మద్, ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి, ఏఓ విజయ్‌కుమార్, ఏపీఓ హనుమంతరాయుడు, టీడీపీ నాయకులు పాళ్లూరు రామాంజనేయులు, ఐపార్సపల్లి సురేంద్ర, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాళ్లూరులో కాంగ్రెస్ నాయకుల నిరసన

కంబదూరు, జనవరి 5: మండల పరిధిలోని పాళ్లూరు జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో చేతిలో పూలు పట్టుకుని కాంగ్రెస్ నాయకులు విన్నూత్న నిరసన చేపట్టారు. శుక్రవారం పాళ్లూరులో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని వెంకటంపల్లి కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలందరూ కలిసి జన్మభూమి ప్రారంభంలోనే సభ వద్దకు వచ్చేందుకు ప్రయత్నించగా, పోలీసులు మొదట్లో అడ్డుకున్నారు. మా సమస్యలను చెప్పుకోవడానికి వెళ్లనీయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులతో వాదోపవాదానికి దిగారు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభ వద్దకు వెళ్లేందుకు అనుమతించడంతో వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్‌రెడ్డి అధికారులందరికి పువ్వులు ఇచ్చి చెవిలో పెట్టుకోమని విన్నూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో గమనించిన ఎస్ఐ నరసింహుడు వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంభూపాల్‌రెడ్డిని పక్కకు తోసి పూలను తీసేసుకున్నారు. ఎస్ఐ వారిని సభ నుంచి పక్కకు తోసుకుంటూ వెళ్లారు. దీంతో కాసేపు టీడీపీ, కాంగ్రెస్ వర్గీయుల మధ్య తోపులాట సాగింది. సభకు ఎదురుగా నిల్చుని జన్మభూమికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేయడంతో పోలీసులు వారిని తోసుకుంటూ వెళ్లారు. ఇలా తోపులాటలు, వాదోపవాదాలు మధ్య కాసేపు కొనసాగింది. చివరికి కాంగ్రెస్ నాయకులు వెళ్లిపోవడంతో జన్మభూమి కార్యక్రమం కొనసాగి సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు వివరించారు.



రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

ఆడపిల్లలను బాగా చదివించండి

» ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5: విద్యతోనే వికాసం సాధ్యమవుతుందని, ఆడపిల్లలు చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముద్దినాయనపల్లి, పాలవాయి గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు జడ్పీ సీఈఓ శోభాస్వరూపరాణి, ఆర్డీవో రామకృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బడి ఈడు పిల్లలకు ఆధార్ సీడింగ్, బయోమెట్రిక్ హాజరు, డిజిటల్ తరగతులు, కస్తూర్బా పాఠశాలలు, బడికి వస్తా పథకం కింద సైకిళ్ల పంపిణీ, పోషకాహారం అందించడంలో భాగంగా మధ్యాహ్న భోజనం పథకాలతో పాటు ఎన్ఆర్‌జీఎస్ కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. హంద్రీనీవా పథకం ద్వారా 114చెరువులకు నీరందించి సామూహిక వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తూ డ్రిప్ అందజేసే దిశలో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహీనాషా, ఎస్ఐ శంకర్‌రెడ్డి, జడ్పీటీసీ కొల్లాపురప్ప, తెలుగుయువత నాయకులు ఉన్నం మారుతిచౌదరి, మాజీ ఎంపీపీ చౌళం మల్లికార్జున, టీడీపీ ఎస్టీసెల్ జిల్లా నాయకులు ధనుంజయ నాయక్, సర్పంచ్‌లు తాటి శకుంతలమ్మ, నాగరత్నమ్మ, అనిల్ చౌదరి, నాయకులు రాజగోపాల్, గోవిందప్ప, ఓబుళేషప్ప, మల్లిపల్లి నారాయణ, గోళ్ల రమేష్, పాలవాయి రాము అధికారులు పాల్గొన్నారు.



ముద్దినాయనపల్లి జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

ప్రజా సమస్యల పరిష్కారమే 'జన్మభూమి-మాఊరు' లక్ష్యం

బ్రహ్మసముద్రం, జనవరి 5: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిరసనల మధ్య కొనసాగింది. మహిళా సంఘాలకు ప్రభుత్వం పసుపు, కుంకుమ కింద మంజూరుచేసిన నిధులు ఖాతాల్లో జమకాకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు అధికారులను నిలదీశారు. దీంతో గందరగోళం నెలకొనడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ప్రభుత్వం రెండు విడతలుగా మంజూరుచేసిన డబ్బులు తమ సంఘాలకు జమకావడంలేదన్నారు. అలాగే గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, తమ గొంతు తడపాల్సిందిగా గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజినేయులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు రూ. 4లక్షలు ఉన్నా తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయించినా బిల్లులు చేయకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎన్నిసార్లు విన్నవించినా ఎంపీడీఓ ప్రజలగోడును పట్టించుకోకుండా సమస్యలను సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. స్పందించిన ప్రత్యేక అధికారి పక్కీరప్ప మాట్లాడుతూ త్వరలో తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవచూపడంతో పాటు బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. భైరసముద్రం గ్రామంలో కూడా ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంగమ్మ, తహసీల్దార్ వెంకటశేషు, సర్పంచ్‌లు మారెక్క, మల్లమ్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రంలో మహిళా సంఘాల సభ్యులను అడ్డుకుంటున్న పోలీసులు

కుందుర్పి: మండలంలోని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా దృష్టి సారించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెస్తరపల్లిలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ రాఘవేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్య - వికాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు అందలేదని వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీచేశారు. అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీనమ్మ, వైస్‌ఎంపీపీ రవి, ఎంపీటీసీ జయమ్మ, మండలకన్వీనర్ ధనుంజయ, ఎంపీడీఓ ఆరాధ్య, తహసీల్దార్ రమేషన్, నోడల్ అధికారి బెనర్జి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నవీన్, మండల కోఆర్డినేటర్ నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.



కుందుర్పి మండలంలో గ్రామస్తులకు సమాధానమిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురండి : మున్సిపల్ చైర్‌పర్సన్

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 5: సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 17, 18, 19 వార్డుల్లో కౌన్సిలర్లు జయం విశ్వనాథ్, పద్మజల అధ్యక్షతన ఏర్పాటుచేసిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ వైపీ రమేష్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థికసాయాన్ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీకేహెచ్ రాజగోపాల్, దొడగట్ట నారాయణ, డిష్ మురళి, చంద్రశేఖర్ యాదవ్, కౌన్సిలర్లు నాగరాజు, వాల్మీకి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

8న జేడీఎస్ యువ సమావేశం

పావగడ, జనవరి 5: ఈ నెల 8న సోమవారం జేడీఎస్ యువ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జేడీఎస్ తాలూకా యువత అధ్యక్షుడు మంజునాథ్ తెలియజేశారు. మే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచి జేడీఎస్ యువ నాయకత్వంలో సభలు నిర్వహించి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర యువ అధ్యక్షుడు ఎమ్మెల్యే మధుబంగారప్ప, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తనయుడు సినీ నటుడు నిఖిల్‌గౌడ్, రాష్ట్ర జేడీఎస్ ప్రధాన కార్యదర్శి ప్రజ్వల్‌రేవణ్ణ తదితరులు సమావేశంలో పాల్గొననున్నట్లు తెలిపారు. జేడీఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

ఏపీ ప్రపంచంలోనే అగ్ర రాష్ట్రంగా నిలుస్తుంది: ఎమ్మెల్యే

అమరాపురం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్ది ప్రపంచంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మద్దనకుంట గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచు శకునప్ప అధ్యక్షతన నిర్వహించగా నియోజకవర్గ నోడల్ అధికారి సుధాకర్‌బాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని నిలువున చీల్చి తీరని అన్యాయం చేసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి మూడున్నర సంవత్సర కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అమరాపురం నుంచి పుల్లీకుంట గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి గానూ రూ.2.40 కోట్లు మంజూరైందన్నారు. మడకశిర నోడల్ అధికారి సుధాకర్‌బాబు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందిస్తారన్నారు. కేజీబీవీ పాఠశాల, ఏపీ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, ప్రత్యేకాధికారి రామేశ్వర, తహసీల్దార్ ఓబన్న, ఎంపీడీఓ రామారావు, ఎంపీపీ గోవిందరాయ, ఎంఈఓ సత్యనారాయణ, హౌసింగ్ డీఈ రంగనాయకులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మల్లికార్జున, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ క్రిష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.



మద్దనకుంట జన్మభూమిలో మాట్లాడుతతున్న ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న

మడకశిర టౌన్: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 7, 8 వార్డులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శరణ్యసుబ్బరాయుడుతో కలిసి పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య ను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, ఓబన్న, పట్టణాధ్యక్షులు మనోహర్, కౌన్సిలర్లు నారాయణప్ప, జేఎస్ నాగరాజు, గోపాల్, నాగరాజు, శ్రీనివాసులు, నాగిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్: ప్రజాసమస్యలు పరిష్కారం కాని జన్మభూమి ఎందుకని మణూరు గ్రామానికి చెందిన వనజ జన్మభూమి అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. శుక్రవారం మణూరు, సీ.కొడిగేపల్లి గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని ప్రజలు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పెంచులయ్య, ఎంపీపీ బొజ్జప్ప, వైస్‌ఎంపీపీ నర్సేగౌడు, సర్పంచు రామాంజమ్మ గోవిందప్ప, టీడీపీ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీటీ శ్యామలదేవి, శంకర్‌నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొళ్ల: మండలంలోని దొడ్డేరి గ్రామంలో శుక్రవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచు లక్ష్మీనరసమ్మ ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆయాశాఖల అధికారులు తెలియజేశారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ రాజా, ఎంపీటీసీ గిరిజమ్మచంద్రప్ప, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అగళి: మండలంలోని కోడిపల్లి గ్రామంలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాన్ని సర్పంచు కంబన్న అధ్యక్షతన జరిగింది. జడ్పీటీసీ శైలజారామకృష్ణయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ వస్తున్నారన్నారు. స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ సోనిబాయి, తహసీల్దార్ శివశంకర్, అధికారులు పాల్గొన్నారు.

గుడిబండ: మండలంలోని కొంకల్లు, ఎస్.రాయాపురం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎంపీడీఓ శివయ్య, సీడీపీఓ ఇందిరాదేవి, తహసీల్దార్ మోహన్‌దాస్, ఏఓ బాలానాయక్, సెరికల్చర్ అధికారి శివాజీరావు, నాయకులు రామతమ్మన్న, నాగేంద్రప్ప, రామాంజనేయులు, శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన


ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మడకశిర అర్బన్, జనవరి 5: పట్టణంలోని పావగడ రోడ్డులోని శ్రీ చెన్నకేశవ రీఫిలింగ్ స్టేషన్‌లో శుక్రవారం మడకశిర అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలపై పట్టణ ప్రజలకు, పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకులలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే తక్షణమే చేపట్టాల్సిన చర్యలు, మంటలను ఆర్పే విధానంపై ప్రయోగాత్మకంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎల్ఎఫ్‌ఎం నరసింహులు, డీఓపీ గంగాద్రి, జీఎస్ గురునాథ్, కే.మురళీ, ఎం.శ్రీనివాసులు, ఎం.నాగార్జున, వన్నూర్‌బాషా, ఆర్.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

దేవాదాయ భూములపై అభ్యంతరాలు తెలపండి

అమరాపురం, జనవరి 5: మండలంలోని అమరాపురం, గుడిబండ మండలాలకు చెందిన దేవాదాయ భూములకు సంబంధించి సర్వే నంబర్లలో అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయాలని సముదాయ ఆలయాల కార్యనిర్వాహణ ఇన్‌చార్జి అధికారి మారుతీప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జిల్లా కేంద్రంలోని దేవాదాయ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆయా గ్రామాలలోని దేవాదాయ భూముల వివరాలను ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులలో వేసినట్లు తెలిపారు. ఆధారాలతో భూముల యజమానులు సంప్రదించాలని కోరారు.

జూదరుల అరెస్ట్

మడకశిర అర్బన్, జనవరి 5: మండలంలోని టీడీపల్లి వద్ద గురువారం జూదమాడుతున్న నలుగురుని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.7,150 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కేఎం లింగన్న తెలిపారు. జూదమాడుతున్న సమాచారం అందడంతో వెంటనే సిబ్బందితో వెళ్లి దాడిచేసి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం


అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మడకశిర అర్బన్, జనవరి 5: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛతను కాపాడాలని ఏపీ గురుకుల బాలిక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం పశుభ్రత, పచ్చదనంపై విద్యార్థునులచే పట్టణ పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. అలాగే ఇళ్ల ముందు విధిగా ఒక మొక్క నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలు దేశానికే ఆదర్శం

▸▸ కేపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ పరమేశ్వర్

పావగడ, జనవరి 5: కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని కేపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ పరమేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని గురుభవన్ మైదానంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 3.50 కోట్ల మంది అన్నభాగ్యం పథకం కింద లబ్ధిచేకూరుతోందన్నారు. 73 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, 43 లక్షల మంది విద్యార్థులకు క్షీరభాగ్య పథకం వర్తింపచేసినట్లు తెలిపారు. విద్యసిరి పథకం కింద బాలికలకు విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. అనంతరం తెలంగాణా మాజీ ఎంపీ కర్ణాటక ఇన్‌చార్జి కార్యదర్శి మధుయాస్కీగౌడ్ మాట్లాడుతూ పావగడలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. విద్యుత్‌శాఖ మంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ కరువు ప్రాంతంగా ఉన్న పావగడ సోలార్‌పార్కు నిర్మాణంతో ప్రపంచ చరిత్రలో స్థానం సంపాదించిందన్నారు. ఇది దేశానికే కాకుండా ప్రపంచానికే వెలుగునిచ్చిన తాలూకాగా పేరుగాంచిందన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. తుమకూరు ఎంపీ ముద్దహనుమేగౌడ, చిత్రదుర్గం ఎంపీ చంద్రప్ప, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జయచంద్ర, మధుగిరి ఎమ్మెల్యే రాజన్న, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ మంత్రి వెంకటరమణప్ప, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లోకి చేరిన జేడీఎస్ నాయకులతో కేపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ పరమేశ్వర్ తదితరులు

కాంగ్రెస్‌లో చేరిన జేడీఎస్ నాయకులు

పట్టణంలోని గురుభవన్ మైదానంలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో పలువురు జేడీఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లాయర్ వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎస్‌టీ నాగరాజు, అశోక్, బాలు వారి అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

విద్యతోనే అభివృద్ధి


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డీ

అమరాపురం, జనవరి 5: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని యునైటెడ్ ఇండియా కంపెనీ ప్రతినిధి సిద్ధార్థ, ఆర్డీటీ ఆర్‌డీ కృష్ణవేణి పేర్కొన్నారు. శుక్ర వారం మండలంలోని వలస గ్రామంలో ఆర్డీటీ సంస్థ, యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు సంయుక్తంగా వాటర్‌ప్లాంట్, కమ్యూనిటీ భవనం, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు డెస్కులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఏటీఎల్ రామాంజనేయులు, సీఓ రాఘవేంద్ర, జయరామ్, సర్పంచు రాధమ్మచంద్రశేఖర్, మండల కన్వీనర్ శివరుద్రప్ప పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అగళి, జనవరి 5: యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంఈఓ గోపాల్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. మడకశిర యూటీఎఫ్ అధ్యక్షులు కే.భూతన్న మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 9న తాలూకా తహసీల్దార్ కాంర్యాలయం వద్ద జేసీ ఆధ్వర్యంలో పాతపెన్షన్ సాధన కోసం తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తక్షణమే పీఆర్‌సీ అరియర్స్, బకాయి పడ్డ డీఏలను విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జోగప్ప, స్టేట్ కౌన్సిలర్ నరసింహప్ప, జిల్లా కార్యదర్శి మహలింగప్ప, ఉపాధ్యక్షుడు ఈశ్వరప్ప, యూటీఎఫ్ కామ్రేడ్స్ వెంకటేశులు, పెదరాజు, శివశంకర్, గోవిందప్ప తదితరులుపాల్గొన్నారు.

కంబాలపల్లి, నారనాగేపల్లిలో గ్రామసభ

రొద్దం, జనవరి 5 : మండలంలోని కంబాలపల్లి, నారనాగేపల్లి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దప్పయ్య, మనోహర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. రైతులను ఆదుకునేందుకు చెరువులకు నీరందిస్తున్నారని, అర్హులందరికీ పెన్షన్, పక్కాగృహాలు, రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ రామశేఖర్, జెడ్పీటీసీ చిన్నప్పయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు టైలర్ ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి ఆఖరు నాటికి చెరువులకు నీరిస్తాం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీకే పార్థసారథి



రొద్దం: వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు



గోరంట్ల: గ్రామసభలో జేసీ రమామణికి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

పెనుకొండ రూరల్, జనవరి 5 : నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం మండలాల్లోని 23 చెరువులకు ఫిబ్రవరి ఆఖరు నాటికి చెరువులకు నీరందిస్తామని ఎమ్మెల్యే బీకే పార్థసారథి అన్నారు. శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కోనాపురం, నాగలూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేసిన రైతుల రుణమాఫీ దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.ఎంతో దూరం నుంచి హంద్రీనీవా ద్వారా గొల్లపల్లికి నీరు తీసుకొచ్చారన్నారు. ఆ నీటి వల్ల మన ప్రాంతానికి పరిశ్రమలు వచ్చాయన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా కొండాపురం, కురుబవాండ్లపల్లి, మునిమడుగు గ్రామాలకు చెరువులకు నీరందిస్తామన్నారు. మరుగుదొడ్ల అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పొలాలకు వెళ్లే దారి లేకపోవడంతో రహదారికి అడ్డంకులు లేకుండా చూడాలని ఎస్ఐకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, సీడీపీఓ రేవతిజ్యోత్స్న, ఎంపీడీఓ శివశంకరప్ప, జెడ్పీటీసీ నారాయణస్వామి, కేశవయ్య, సర్పంచ్ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ సిద్దయ్య, నారాయణస్వామి, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల, జనవరి 5 : అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు ఇవ్వకుండా చేసినందుకు ఆ పాపం మీకు తగులుతుందని జాయింట్ కలెక్టర్ రమామణి మండల పరిషత్ అధికారులనుద్దేశించి మాట్లాడారు. గోరంట్ల మండలం బూదిలిలో సర్పంచ్ గాయిత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐకేపీ ద్వారా గ్రామాల్లో సాధికార మిత్ర నిర్వహిస్తున్న విధులు, పనితీరుపై జేసీ ఆరా తీశారు. 18 మంది వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ రాలేదని వాపోయారు. ఈ సందర్భంగా గ్రామసభలో చిన్నారుల నృత్య ప్రదర్శన, చెక్కభజన తదితర కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇందిరమ్మ, వైస్ ఎంపీపీ చింతాభాస్కర్‌రెడ్డి, కన్వీనర్ సోమశేఖర్, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ రత్నం, తహసీల్దార్ మసూద్ వలి, ఈఓఆర్డీ అంజినప్ప, మెడికల్ ఆఫీసర్ బండిరాజా, ఎంఈఓ కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత

రొద్దం : మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామానికి రోడ్డు వేయలేదని ఆ గ్రామస్థులు శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. తమ గ్రామానికి మంజూరైన తారురోడ్డును బొక్సంపల్లి మీదుగా శ్యాపురం వరకు మంజూరు చేసి పూర్తి చేశారని ఆరోపించారు. ఈ విషయంపై సింగిల్‌విండో అధ్యక్షుడు వారికి సమాధానం ఇస్తూ ప్రస్తుతం కంబాలపల్లికి రోడ్డు మంజూరైందని, వెంటనే పనులు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ

సోమందేపల్లి, జనవరి 5 : ప్రమాదాల నివారణలో భాగంగా 44వ జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. నిబంధనలు అతిక్రమించి వాహనాలు వేగంగా నడుపుతున్న వారికి అపరాధ రుసుము విధించారు. 32 కేసులు నమోదు చేసి రూ.13,970 అపరాధ రుసుము విధించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

సోమందేపల్లి, జనవరి 5 : మండలంలోని చాలకూరు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో అధికారులు శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. చాలకూరులో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ నాగన్న, జెడ్పీటీసీ వెంకటరాముడు, సర్పంచ్ లక్ష్మీనర్సప్ప, జన్మభూమి కమిటీ సభ్యులు భానుకీర్తి, సిద్దలింగప్పలు పాల్గొన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలుఅందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన ధ్యేయమన్నారు. బ్రాహ్మణపల్లిలో తహసీల్దార్ రామాంజినేయరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభల నిర్వహించారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే

పెనుకొండ, జనవరి 5 : మండలంలోని గోనిపేట గ్రామంలో సత్యసాయి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఇంటింటా సర్వే నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఎన్ఓ ప్రతాప్, ప్రిన్సిపాల్ కేశవయ్య, శ్రీరాములు, మమత, శివారెడ్డి, వినోద్, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



అరెస్ట్ అయిన పేకాటరాయుళ్లు

రొద్దం, జనవరి 5 : కోగిర గ్రామానికి చెందిన 16 మంది పేకాటరాయుళ్లను అరెస్ట చేసినట్లు ఎస్ఐ మునీర్‌అహ్మద్ తెలిపారు. కోగిర గ్రామ నడిబొడ్డులో పేకాట స్థావరంపై దాడి చేసి 16 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.23,022 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అందరికీ అవగాహన ఉండాలి

పెనుకొండ, జనవరి 5 : అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి నారాయణప్ప తెలిపారు. శుక్రవారం స్థానిక సిద్ధార్థ పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా, జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో ద్వారా చేసి చూపించారు.

వాహనాల సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి



మాట్లాడుతున్న సుబహాన్

పెనుకొండ, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయదలచిన వాహనాల సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మట్లాడుతూ సవరణల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది రాజ్యసభకు చర్చకు పెడుతున్నారన్నారు. ఈ బిల్లు ద్వారా దేశంలో జరుగుతున్న ప్రమాదాల నివారణ కానీ, ప్రాణ నష్టాన్నికానీ అడ్డుకోలేరన్నారు. ఈ రంగాన్ని నమ్ముకుని ప్రత్యక్షంగా 4 కోట్ల మంది, పరోక్షంగా 16 కోట్ల మంది నిరుపేదలు ఆధారపడి జీవిస్తున్నారు. భారీ, అతి భారీ వాహనాల రవాణాచేసే దేశ జీడీపీలో 20శాతం దీని ద్వారా వస్తుందన్నారు. కార్మికులు కడుపుకొట్టి కార్పొరేట్ సంస్థల కడుపు నింపే ఈ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రమేష్, గంగాధర్, బాబావలి, రమణ, రవీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆందోళన

గోరంట్ల, జనవరి 5 : ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు గోరంట్లలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీఎం శేఖర్ ఇంటి ముందు శుక్రవారం బైఠాయించి ఆందోళన తెలిపారు. వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కరిస్తామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చినా నేటికీ నెరవేర్చలేదన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడానికిగానూ బీజేపీ నాయకుల ఇళ్ల ముందు ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. తమ సమస్యలను పార్టీ అగ్రనాయకుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మారుతి ప్రసాద్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ, సైకిల్ నర్సింహులు, వానవోలు నారాయణ, రామచంద్ర, గంగన్నస్వామి, నర్సింహులు, పెద్దనర్సింహప్ప, బావన్న, కొత్తపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

రొద్దం, జనవరి 5 : కడప పట్టణానికి చెందిన ప్రభుత్వం ఏర్పాటుచేసిన కళాజాతా బృందం శుక్రవారం సంక్షేమ పథకాల గురించి కళాజాతా ద్వారా వివరించారు. నారనాగేపల్లిలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై, రుణమాఫీ, చంద్రన్న బీమా, అపరభగీరథుడై చెరువులకు నీరందిస్తున్న అంశాలపై పాటల రూపంలో ఆలపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ జీవనోపాధి శిక్షణకు నాబార్డ్ చేయూత

పెనుకొండ, జనవరి 5 : గ్రామీణ జీవనోపాధి శిక్షణకు నాబార్డ్ చేయూతనిస్తుందని ఆ సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవీంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక సమత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో నాబార్డ్ ఆర్థిక సాయంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పుట్టగొడుగుల ఉత్పత్తి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సేంద్రీయ పుట్టగొడుగుల ఉత్పత్తి, శిక్షణా కార్యక్రమాలను స్వయం సహాయక సంఘాల మహిళలు, నిరుద్యోగ యువతి యువకులు, ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రెడ్డిపల్లి కృషి విజ్ఞాన శాస్త్రవేత్త సుధారాణి, శిక్షకుడు భాస్కర్ మాట్లాడుతూ పుట్టగొడుగులు సర్వరోగ నివారిణి అన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కె.వెంకటేశులు, ఎ.వెంకటేశులు, సాయిప్రసాద్, సోమశేఖర్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీంద్రప్రసాద్

ఇసుక అక్రమ రవాణా అడ్డగింపు

రొద్దం, జనవరి 5 : పెన్నానది నుంచి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను తిమ్మాపురం లక్కసానిపల్లి గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. దాదాపు 20 ట్రాక్టర్లలో రాత్రింపగళ్లు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు వాపోయారు. పెన్నానదిలోని ఫిల్టర్ బోర్లను నమ్ముకుని నదీ పరీవాహక భూముల్లో వరి పంట సాగు చేశామని ఇసుక తరలిస్తే భూగర్భజలాలు ఇంకిపోయి పంటలు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థులు సమైఖ్యంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు.

సీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గోరంట్ల, జనవరి 5 : స్థానిక ఎమ్మార్సీ భవనంలో సీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఎంపీడీఓ ఆజాద్, ఎంఈఓ కలీముల్లా శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ మండలంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలున్నప్పటికీ అందరూ కలిసికట్టుగా సమస్యల కోసం పోరాటం చేస్తుండటం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సీఆర్‌టీయూ గోరంట్ల మండల అధ్యక్షులు నరేంద్రరెడ్డి, కార్యదర్శి దామోదర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు రంగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామాంజినేయులు, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, సురేష్‌రాజు, చంద్ర, విజయ్‌కుమార్, రవి, నాగేంద్ర పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

టీడీపీ కార్యకర్తల కోసమే జన్మభూమి

పుట్టపర్తి, జనవరి 5: ప్రజా సమస్యలను గాలికి వదిలి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసమే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వైసీపీ మండల నాయకులు ఏవీ.రమణారెడ్డి, మాధవరెడ్డి, గంగాధర్ విమర్శించారు. శుక్రవారం స్థానిక సాయి ఆరామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజల కోసం నిర్వహించాల్సింది పోయి ఆ పార్టీ కార్యకర్తల కోసం నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. దశాబ్దం క్రితం జరిగిన అభివృద్ధిని చూపుతూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నాయకులు చెన్నకృష్ణ, సెరికల్చర్ శివప్ప, నాగిరెడ్డి, ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, రుషికేశవ, శ్రీధర్, కడపరాజా, గాజుల వెంకటేశు ఉన్నారు.

ఎన్‌టీఆర్ ఆదర్శనీయుడు : ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, జనవరి 5 : పేద ప్రజల ఆరాధ్యదైవం దివంగత నందమూరి తారకరామారావు అందరికీ ఆదర్శనాయుడని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొండకమర్ల గ్రామంలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు కల్పించడంతో పాటు అతి తక్కువ ధరకు బియ్యం ఇచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్‌టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. విగ్రహ దాత చౌడేపల్లి తేపూరి వేమనారాయణను వారు అభినందించారు. అనంతరం కొండకమర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామ సభలో వారు పాల్గొన్నారు. చీఫ్ విప్ మాట్లాడుతూ గత 67 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను గడిచిన మూడేళ్ళలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసి చూపారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చంద్రన్న పెళ్లి కానుకలు, దుల్హన్ పథకం, తదితర పథకాలు ప్రవేశ పెట్టి వారికి చేయూతనిస్తున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎన్‌టీఆర్ విగ్రహాలు లేని ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.


ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె, జడ్పీ చైర్మన్ పూల నాగరాజు

ఆకట్టుకున్న అంగన్‌వాడీ ఎగ్జిబిషన్, సామూహిక సీమంతాలు

అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లు లలితమ్మ, నాగరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ పౌష్టికాహార ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి, జడ్పీ చైర్మన్ నాగరాజు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రామారావు సందర్శించారు. అనంతరం సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణులకు చీర, సారెతో పాటు నగదు అందించి ఆశీర్వదించారు. కొండకమర్లలోని అక్బరియా , జామియా మసీద్‌లకు సున్నం కొట్టడానికి, వ్యక్తిగత మరుగుదొడ్ల సుభ్రత కోసం ఒకొక్క మసీదుకు రూ. 15 వేలు చొప్పున రూ. 30 లేవు చీఫ్ విఫ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లాబకాష్, ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్‌రాజు, తహసీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపీడీఓ కావలి నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఓ భరణీకృతి, ఏపీఓ మంజుల, ఏపీఎం నాగమణి, పార్టీ కన్వీనర్ శంకర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, టీడీపీ నాయకులు బోయపాటి రామప్పనాయుడు, నిజాం, జయచంద్ర, రాజారెడ్డి, రవూఫ్, గంగాధర్, గంగాద్రి, షఫీ అహ్మద్, చెంద్రాయుడు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ , జనవరి 5 : బడుగు, బలహీన వర్గాలకు, నాకు ఆదర్శ దేవుళ్ల ఎన్‌టీ రామారావు, నారా చంద్రబాబులే అని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాత బత్తలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచు బడాలీలావతి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని వినిపించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, హౌసింగ్ ఏఈ హరిప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ రఘునాథరెడ్డి, పీఆర్ జేఈ గురురాజు గుప్తా, ఐసీడీసీఎస్ సూపర్‌వైజర్, నాయకులు గడ్డం రమణారెడ్డి, మండల కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సామూహిక సీమంతాలు

అమడగూరు, జనవరి 5 : మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం అధికారులు ఆ గ్రామ సర్పంచు ఆదెమ్మ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు, కాయకూరలు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ చంద్రారెడ్డి, ఎంపీపీ వెంకటరమణమ్మ, జడ్పీటీసీ ఉమాదేవీ, డాక్టర్ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఓబుళదేవరచెరువు , జనవరి 5 : మండలంలోని కొండకమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏపీటీఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను తహసీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపీడీఓ కావలి నాగరాజు, ఎంఈఓ లలితమ్మ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వెంకటేశ్వర్లు, మండల నాయకులు దార్ల రాజశేఖర్, వేణుగౌడ్, బాబ్‌జాన్, ఎస్‌వీ రమణప్ప, శ్రీనివాసులు, శ్రీనివాసుల రెడ్డి, ప్రసాద్‌రావు, ఈదుల్లా, భార్గవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పుట్టపర్తి, జనవరి 5: ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి పేర్కొన్నారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని 7, 8 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ధ్యేయంతో సీఎం పని చేస్తున్నారని, ఇందులో భాగంగానే పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు వంటి పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. వారికి కౌన్సిలర్ లక్ష్మిదేవమ్మ చీర, సారె, పసుపు కుంకుమ అందజేశారు. ఆరోగ్యశాఖ ఏడీ మీనా కుమారి, డీఎంహెచ్ఓ అనిల్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పుడా చైర్మన్ కడియాల సుధాకర్, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక నాయకులు చెన్నకేశవులు, రామాంజనేయులు, చింతా దామోదర్, ఉమాపతి, నాగరాజునాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పుట్టపర్తి : సామూహిక సీమంతాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

బుక్కపట్నం : సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ చింతకాయల రవి తెలిపారు. మండలంలోని గూనిపల్లి గ్రామంలో జన్మభూమి-మాఊరును అధికారులు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే అధికారులందరూ పర్యటిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ లత, ఇన్‌చార్జి తహసీల్దార్ ఈశ్వరయ్య, ఎంపీడీపీ విజయలక్ష్మి, ఎంఈఓ గోపాల్‌నాయక్, ఏఓ నటరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహనాల సవరణ చట్టాన్ని ఉపసంహరించాలి

పెనుకొండ, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయదలచిన వాహనాల సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మట్లాడుతూ సవరణల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది రాజ్యసభకు చర్చకు పెడుతున్నారన్నారు. భారీ, అతి భారీ వాహనాల రవాణాచేసే దేశ జీడీపీలో 20శాతం దీని ద్వారా వస్తుందన్నారు. నాయకులు రమేష్, గంగాధర్, బాబావలి ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కొత్తచెరువు, జనవరి 5 : ఈ నెల 11న బుక్కపట్నం చెరువుకు జలహారతి ఇచ్చేందుకు వస్తున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ శుక్రవారం సాయంత్రం పర్యవేక్షించారు. స్థానిక కొత్తచెరువమ్మ గుడి వద్ద జరుగుతున్న ఏర్పాట్లు పనులను పరిశీలించి అధికారులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కన్వీనర్ దామోదర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆర్డీఓ రామ్మోహన్, ఇరిగేషన్ ఎస్ఈ మగ్బూల్‌సాబ్, డీఈ రమేశ్చంద్ర, తహసీల్దార్ వసంతకుమార్ శుక్రవారం ఏర్పాట్ల పనులను పర్యవేక్షించారు. 11న కొత్తచెరువమ్మ గుడి వద్ద జలహారతిని చేపడతారు. అయితే ఇక్కడ కంపచెట్లు, ముళ్లపొదలు తొలగించే పనుల్లో అధికారులు బిజీగా ఉన్నారు. అదేవిధంగా సీఎం ప్రసంగం సభావేదిక స్థలాన్ని అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సాలక్కగారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ హరినాథ్‌చౌదరి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శంకరనారాయణ, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ. ఆస్పత్రి కమిటీ చైర్మన్ వేణు తదితరులున్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్


అవగాహన కల్పిస్తున్న సంస్థ సిబ్బంది

సుఖవ్యాధులు, హెచ్‌ఐవీ నివారణపై అవగాహన

ఓబుళదేవరచెరువు, జనవరి 5 : స్థానిక పంచాయతీ కార్యాలయంలో సుఖవ్యాధులు, హెచ్‌ఐవీ నివారణపై శుక్రవారం చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆ సంస్థ సూపర్‌వైజర్ శశికళ మాట్లాడుతూ హెచ్‌ఐవీ వ్యాధులను దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లింక్‌వర్కర్ ఇర్ఫాన్ ఖాన్, గ్రామ కార్యదర్శి ప్రసాద్, అబ్దుల్‌హుస్సేన్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి


మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మోహన్

పుట్టపర్తిరూరల్, జనవరి 5 : ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం సరైన వేదిక అని ఆర్డీఓ రామ్మోహన్ పేర్కొన్నారు. మండలంలోని వెంకటగారిపల్లి శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కరించుకోవచ్చున్నారు. అలాగే మండలంలోని దిగువచెర్లోపల్లిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులంతా ప్రజల ముంగిటకే వచ్చామన్నారు. ఎంపీడీఓ సుబహాన్, ప్రత్యేకాధికారి కృష్ణమీనన్, ఏవో సాయిలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రాంప్రసాద్, ఇరిగేషన్ ఏడీ జమునాబాయి, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, అధికారులున్నారు.

5కే రన్‌ను విజయవంతం చేయండి

రాయదుర్గంటౌన్, జనవరి 5 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహిస్తున్న 5కే రన్‌కు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మోతీకృష్ణ కోరారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి వినాయక సర్కిల్, బళ్లారి రోడ్డు, ఉక్కడ ఆంజనేయస్వామి దేవాలయం, నేతాజీ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, కణేకల్లు రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే సమాచారం

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలో ఉంటారు. ఉదయం డీ హీరేహాళ్ మండలంలోని మల్పనగుడి గ్రామంలో, రాయదుర్గం పట్టణంలో 15, 18 వార్డుల్లో జరుగు జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సినిమా గైడ్

రాయదుర్గం

మధు : ఎంసీఏ
కేబీ ప్యాలెస్ : ఒక్క క్షణం
ఎస్‌వీసినిమాక్స్ : అంజనీపుత్ర (కన్నడ)

కణేకల్లు

శ్రీ చిక్కణ్ణేశ్వర : ఎంసీఏ
ఉద్దేహాళ్ : తాజ్ : ఎంసీఏ

నేటి జన్మభూమి-మాఊరు

రాయదుర్గం పట్టణం : 15, 16, 17, 18 వార్డులు
రాయదుర్గం మండలం : మల్లాపురం, వేపరాల
గుమ్మఘట్ట : పూలకుంట, రంగసముద్రం
బొమ్మనహాళ్ : దర్గాహోన్నూరు, గోవిందవాడ
కణేకల్లు : తుంబిగనూరు, గరుడచేడు
డీ హీరేహాళ్ : చెర్లొపల్లి, మల్పనగుడి

సంక్రాంతి సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు

రాయదుర్గంరూరల్, జనవరి 5 : లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన సంక్రాంతి సరుకులను పంపిణీ చేసినట్లు ఎంపీటీసీ రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం కెంచానపల్లి గ్రామంలో సంక్రాంతి సరుకులను చౌకధాన్యపు దుకాణం వద్ద లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సంక్రాంతి సరుకులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సులోచన, సిద్దప్ప, మురళి, యర్రిస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు

రాయదుర్గంరూరల్, జనవరి 5 : మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడటంతో కదరంపల్లి గ్రామానికి చెందిన దుమ్మేష్, రవి గాయపడ్డారు. కదరంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు శివ మాలలో ఉన్నారు. వీరు రాయదుర్గం వస్తుండగా బొమ్మక్కపల్లి వద్ద ఆటో బోల్తా పడటంతో దుమ్మేష్ తలకు తీవ్ర గాయం కాగా రవికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గమనించి రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం దుమ్మేష్‌కు మెరుగైన వైద్యం కోసం బళ్లారికి రెఫర్ చేశారు.



గర్భిణులకు పసుపు, కుంకుమ అందజేస్తున్న మంత్రి కాలవ



రాయదుర్గంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్



సరుకులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ

విజ్ఞానవంతమైన సమాజ స్థాపనకు కృషి : మంత్రి కాలవ

బొమ్మనహాళ్, జనవరి 5 : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించి విజ్ఞానవంతమైన సమాజాన్ని స్థాపించే దిశగా చంద్రబాబు పాలన సాగుతోందని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బొల్లనగుడ్డం, కళ్లుహోళ గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు జరుగగా, కళ్లుహోళలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్‌తో ఉన్నా రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని అన్నారు. పెట్టుబడులకు ఢోకాలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను గుర్తించి ప్రతి రోజూ అనేక కంపెనీలు, కంపెనీ యజమానులు ఏపీపై కన్ను వేశారన్నారు. ప్రతి పేద కష్టాన్ని పరిశీలించేందుకు 68 యేళ్ల వయసులో రోజుకు 25 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు 13, 14 కిలోమీటర్లు తిరుగుతూ ప్రజలను మభ్యపెడుతున్న ప్రతిపక్ష నాయకుడికి ఉన్న తేడాను ప్రజలే గమనించాలన్నారు. విద్య, వికాసం, వైద్యం, వ్యవసాయం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతుండటంతో ఇతర రాష్ట్రాల నుంచి విద్యాభివృద్ధి కోసం పేరుగాంచిన ఇన్‌స్టిట్యూట్‌లు, కళాశాల యజమానులు, అమరావతిలో నిర్మాణానికి క్యూకడుతున్నాయన్నారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయంకు సమృద్ధిగా నీరు, బీటీపీ ప్రాజెక్టు, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీరుకు విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి, రాయదుర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. రూ. 434 కోట్లతో ప్రపంచ బ్యాంకు నిధులతో 250 జనాభా గల రోడ్డు లేని గ్రామాలకు సైతం ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా లింకు రోడ్లు నిర్మించనున్నట్లు నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రహాస్, డీఎస్పీ వెంకటరమణ, జడ్పీటీసీ వాణిజగన్నాథరెడ్డి, మాజీ జడ్పీటీసీలు మల్లికార్జున ప్రసంగించారు. నోడల్ అధికారి సనావుల్లా, పీఆర్‌డీఈ రాజన్న, తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో గంగన్న, సీడీపీవో పార్వతమ్మ, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్‌లో : ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముదిగల్లు జ్యోతి పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లపూల వెంకటేశులు అధ్యక్షత వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాసంక్షేమమే పరమావధిగా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ డెలిగేషన్ చైర్మన్ వగ్గా ఆరూడప్ప, కౌన్సిలర్లు ఉమ, క్రిష్ణవేణి, ముచ్చుగి నాగరాజు, పొరాళ్ల పురుషోత్తమ్, పసుపులేటి రాజు, డాక్టర్ షబ్బీర్, కేడిమి తిప్పేస్వామి, వీఆర్వో గోవిందు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ జన్మభూమి అబ్జర్వర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చదం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం సర్పంచ్‌లు హనుమంతప్ప, లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో నాగమణి, ఏడీఏ మద్దిలేటి, అన్ని శాఖల అధికారులు, గ్రామస్థులు హనుమంతు, ఆంజనేయులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో : ప్రజాసమస్యలు పరిష్కరించనప్పుడు గ్రామాల్లో సమావేశాలెందుకు నిర్వహించాలని ప్రజలు అధికారులను నిలదీశారు. శుక్రవారం కేపీదొడ్డి, గలగల గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం కింద అధికారులు సమావేశం నిర్వహించారు. కేపీదొడ్డి గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మునెయ్య ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తుండగా గ్రామంలో తాగేందుకు ప్రజలకు నీరు లేక గత ఆరునెలలుగా అల్లాడుతున్నారని, ఆరు నెలల క్రితం మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఇప్పటివరకు బిల్లులు మంజూరు కావడ లేదని, వాటిని పరిష్కరించకుండా సమావేశాలు ఎందుకు నిర్వహించారంటూ గ్రామస్థులు అధికారులను నిలదీశారు. సర్పంచ్ స్పందిస్తూ అక్రమ కొళాయిల కారణంగా తాగునీటి ఎద్దడి ఏర్పడిందని దీనిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మాత్రం, వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ పాలయ్య, కన్వీనర్ గిరిమల్లప్ప పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు రుణమాఫీ అవుతుందని టీడీపీ మండల కన్వీనర్ గొడిశలపల్లి హనుమంతరెడ్డి, ఎంపీపీ పాల్తూరి పుష్పావతి అన్నారు. శుక్రవారం నాగలాపురం, సోమలాపురం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు నిర్వహించారు. సోమలాపురంలో తహసీల్దార్ కతిజున్ కుబ్రా, నాగలాపురంలో ఎంపీడీవో శివయ్య టీం లీడర్ల నాయకత్వంలో నిర్వహించారు. సోమలాపురంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, అంగడిరాజశేఖర్, మెండి మల్లికార్జున, బీమలింగ మాట్లాడారు. నాగలాపురంలో ఎంపీడీవో, డాక్టర్ కెంచె లక్ష్మినారాయణ, ఎంపీపీ పుష్పావతి, వ్యవసాయ శాఖ ఏవో మాట్లాడారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ హరికృష్ణ, వ్యవసాయ శాఖ ఏవో నిర్మల్‌కుమార్, పిఆర్‌జేఈ ఫజులుల్లా, హౌసింగ్ జెఈ, ఐకేపీ ఏపీఎం జయచంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుశీలమ్మ, ఖాసీం బీ, పశువైద్యాధికారి రమేష్, పులకుర్తి ప్రకాష్, మల్లికార్జున పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : మండలంలో ఇంటర్ వరకు కళాశాల ఉందని, 8, 10వ తరగతి చదివిన విద్యార్థులకు సాంకేతిక విద్య కోసం ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు జగన్నాథరెడ్డి కోరారు. కళ్లుహోళలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మంత్రి కాలవ శ్రీనివాసులుకు విన్నవించారు. మండలంలోని పంచాయతీ గ్రామాలకు లింకు రోడ్లు నిర్మించాలని కోరారు. కళ్లుహోళ వద్ద ఐడీసీ బోర్‌వెల్ నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని కోరగా ఐడీసీ బోర్‌వెల్ ద్వారా 260 ఎకరాలకు నీరందించే పథకాన్ని త్వరలో ప్రారంభం కానున్నట్లు మంత్రి తెలిపారు. హైస్కూలుగా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలకు అదనపు గదులు కేటాయించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు మంత్రిను కోరారు. బళ్లారి - దర్గాహోన్నూరు రోడ్డులో కళ్లుహోళ వద్ద రెండు కిలోమీటర్ల మేర రోడ్డును వెడల్పు చేయాలని సర్పంచ్ పవిత్ర, గ్రామస్థులు మంత్రికు సమస్యలను వివరించారు.

విద్యావికాసంపై విద్యార్థుల ర్యాలీ

రాయదుర్గంరూరల్, జనవరి 5 : కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్‌ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యావికాసంపై ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి కోతి గుట్ట వరకు ర్యాలీ చేసి విద్య ఆవశ్యకతపై నినాదాలు చేశారు. 14వ వార్డులో జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విద్య ఆవశ్యకతను తెలిపే నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళావతి, వైస్ ప్రిన్సిపాల్ తిరుమలేష్, ఎన్‌ఎస్ఎ స్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు రామలింగప్ప, లక్ష్మీనారాయణ, స్వర్ణలత పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

సర్ ఖాజీకు పితృవియోగం

రాయదుర్గంటౌన్, జనవరి 5 : పట్టణ సర్‌ఖాజీ సైఫుల్లాకు శుక్రవారం పితృవియోగం కలిగింది. సర్‌ఖాజీ తండ్రి మహబూబ్ షరీఫ్ (84) 1964 నుంచి 1999 వరకు ప్రభుత్వ సర్‌ఖాజీగా పనిచేశారు. అదేవిధంగా పట్టణంలో అతి పురాతనమైన టిప్పుమసీదులో 32 ఏళ్లు ఇమామత్ (నమాజ్) చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఈయన మృతి పట్ల పట్టణ ముస్లింలు, ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. పట్టణానికి చెందిన ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. శనివారం టిప్పు మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన అంత్యక్రియలను నిర్వహిస్తున్నట్లు సర్ ఖాజీ సైఫుల్లా తెలిపారు.

10వరకు వేరుశనగ కొనుగోలు నిలిపివేత

అనంతపురం రూరల్, జనవరి 5 : జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన వేరుశనగ కొనుగోలు కేంద్రంలో ఈ నెల 10వ తేదీ వరకు వేరుశనగ కొనుగోలు నిలిపివేస్తున్నట్లు ఆలమూరు సొసైటీ అధ్యక్షుడు ఓబుళనాయుడు తెలిపారు. రైతులు కొనుగోలుకు తీసుకువచ్చిన వేరుశనగ కాయలతో గోడౌన్ పూర్తిస్థాయిలో నిండిపోయిందన్నారు. దీంతో ప్రస్తుతం వేరుశనగ కాయల కొనుగోలు నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. గోడౌన్ ఖాళీకాగానే రైతులకు సమాచారం ఇస్తామన్నారు. అంతవరకు రైతులు వేరుశనగ కాయలను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకునిరావద్దన్నారు.

సంక్షిప్తం

నేడు మంత్రి పరిటాల రాక

కనగానపల్లి/రాప్తాడు, జనవరి 5: మండలంలోని తగరకుంట గ్రామంలో శనివారం జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పాల్గొంటారని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాప్తాడు మండలంలోని హంపాపురంలో జన్మభూమి కార్యక్రమానికి మంత్రి పరిటాల సునీత ముఖ్య అతిథిగా హాజరవుతారని టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ గోపాల్ తెలిపారు.

దివ్యాంగులకు ఫిజియో థెరపీ

కనగానపల్లి,జనవరి5: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శుక్రవారం దివ్యాంగులకు ఫిజియో థెరపీ చేశారు. థెరపిస్ట్ ప్రణతి వ్యాయామ పద్ధతులు నేర్పించారు. ఈ వ్యాయామాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా చేయిస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ రీసోర్స్‌పర్సన్ జగదీశ్ పాల్గొన్నారు.

వరిలో పంటకోత ప్రయోగాలు

కనగానపల్లి,జనవరి5: దిగుబడిని లెక్కించడానికి వ్యవసాయాధికారులు శుక్రవారం వరిలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ముక్తాపురం గ్రామానికి చెందిన రైతు సూర్య శేఖర్‌రెడ్డి పొలంలో దిగుబడిని లెక్కించారు. 12.5 కిలోల దిగుబడి వచ్చినట్టు వారు తెలిపారు. ఈ ఏడాది పంట ఆశాజనకంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ విజయభార్గవి పాల్గొన్నారు.

గ్రామదేవతకు ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, జనవరి 5: మండల పరిధిలోని పి సిద్దరాంపురం గ్రామంలో శుక్రవారం గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పదిరోజుల క్రితం గ్రామదేవతకు పెద్దజాతర నిర్వహించారు. అందులో భాగంగానే నెలపూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మరుగుదొడ్లను ఉపయోగించాలి

రాప్తాడు, జనవరి 5: గ్రామాల్లో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని తప్పనిసరిగా ఉపయోగించాలని మండల విద్యాధికారి మల్లికార్జున తెలిపారు. శుక్రవారం మండలంలోని గొందిరెడ్డిపల్లిలో అనంతపురం నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల అధ్యాపకులు, 100 మంది విద్యార్థులు మరుగుదొడ్లపై సర్వే చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణస్వామి, శీనయ్య, లక్ష్మినారాయణ, అధ్యాపకులు, అలీంఆజ్మి, రసూల్, కేశవరెడ్డి, ఫిరోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున పాల్గొన్నారు.

షిర్డీలో క్రీడాకారుల అన్నదానం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : తైక్వాండోలో రాణిస్తున్న ఇద్దరు క్రీడాకారులు పుణ్యక్షేత్రమైన షిర్డీలో సుమారు 300 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. షిర్డీలోని చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు గురువారం మూడుపూటల అన్నదానం చేయడం అభినందనీయమని తైక్వాండో క్రీడాకారులు శ్రద్ధ, స్నిగ్ధలను సంఘం జిల్లా అధ్యక్షుడు గురుస్వామి, ఒలంపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చా రామలింగారెడ్డి అభినందించారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్, ఆకుతోటపల్లిలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న నాయకులు

రాప్తాడు, జనవరి 5: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్ తెలిపారు. శుక్రవారం గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకుడు మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందించి పరిష్కరించుకోవాలన్నారు. తప్పనిసరిగా విద్యార్థులందరిని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆరాతీశారు. కార్యక్రమంలో ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగభూషణం, సర్పంచు జయమ్మ, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు లక్ష్మినారాయణ, శీనయ్య, జాఫర్, మల్లి, కిషోర్, మల్లికార్జున, నరసింహ, నారాయణస్వామి పాల్గొన్నారు.

కనగానపల్లిలో: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి కార్యక్రమ రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్ పేర్కొన్నారు. కోనాపురం పంచాయతీలో శుక్రవారం ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. సంక్షేమ పథకాల వల్ల కలిగిన ప్రయోజనాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎలక్కుంట్ల పంచాయతీలో ఎంపీపీ పద్మగీత పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, సర్పంచ్‌లు ముకుంద, కృష్ణవేణి, టీడీపీ నాయకుడు నెట్టెం వెంకటేశు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్‌లో: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆకుతోటపల్లి, చియ్యేడు, పూలకుంటలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఆకుతోటపల్లి సర్పంచు మనోహర్, చియ్యేడు సర్పంచు చిన్న ఉజ్జినప్ప ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్, ఎంపీపీ మాధవి, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీఓ ఓబుళమ్మ, ఏఓ వాసుప్రకాష్, ఎంఈఓ వెంకటస్వామి, అధికారులు మద్దయ్య, లోక్‌నాథ్‌చౌదరి, ఏపీఎం హరి, వైస్ ఎంపీపీ శిల్ప, టీడీపీ నాయకులు చల్లా జయక్రిష్ణ, లక్ష్మినారాయణ, మురళి, చలపతి పాల్గొన్నారు.

ఆత్మకూరులో: మండల పరిధిలోని వేపచెర్ల, తోపుదుర్తి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనాథాచారి, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంపీపీ మారెక్క, జెడ్పీటీసీ కుళ్ళాయప్ప, మండల టీడీపీ కన్వీనర్ సూరి పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లిలో: మండలంలోని గంగినేపల్లి, వెల్దుర్తి గ్రామాల్లో శుక్రవారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎల్.నారాయణచౌదరి, కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు, ఎంపీపీ అంకే అమరేంద్ర, ఎంపీడీఓ రామాంజినేయులు, తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

రామగిరిలో: మండలంలోని నసనకోట గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంపీడీఓ పూలనరసింహులు, తహసీల్దార్ ఆదినారాయణ, ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఓ ఉదయకుమార్, ఏపీఎం వెంకటప్ప, సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీటీసీ నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

7న ముగ్గుల పోటీలు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5: ఈనెల 7న ఉదయం 9గంటలకు హెచ్చెల్సీ కాలనీలోని వీకే భవన్‌లో రెసిడెన్సీ అసోసియేషన్, మాజీ సైనికుల సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కెప్టెన్ డీ షేకన్న, వీకే రంగారెడ్డి తెలిపారు. హెచ్చెల్సీ కాలనీ, అరుణోదయ కాలనీ మహిళలకు మాత్రమే ప్రవేశం కల్పిస్తామన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి 4వేలు, తృతీయ బహుమతి రూ.2500 ఇస్తామన్నారు. పేర్ల నమోదుకు సెల్‌నంబర్ 7842817835ను సంప్రదించాలని కోరారు.

సమానత్వమే సాయితత్వం

అనంతపురం టౌన్, జనవరి 5 : సమానత్వమే సాయితత్వమని నగరపాలక సంస్థ మేయర్ మదమంచి స్వరూప అన్నారు. శిరిడి సాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం కొత్తూరు అమ్మవారి శాలలో నిర్వహించిన గ్రాండ్ మాస్టర్ సాయివిశ్వ చైతన్య స్వామిచే నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మూగజీవుల ఆకలి తీర్చినవారే ధన్యులు అన్నారు. తనకు ఆకలి అయిందని మానవుడు నోటితో చెప్పగలడని, అయితే మనతోపాటే వుండే మూగజీవులు అలా చెప్పలేవన్నారు. అలా వాటి ఆకలిని సైతం గుర్తించి తీర్చడమే సాయితత్వమన్నారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ సాయివిశ్వ చైతన్య స్వామి శిరిడిసాయి మహిమలపై అనుగ్రహభాషణం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదినారాయణ, జొన్నా రాజేంద్ర, దుర్గాప్రసాద్, శిరిడిసాయి తత్వ ప్రచార సమితి సభ్యులు పాల్గొన్నారు.

అహుడాలో అనుమతులకు శిక్షణ

అనంతపురం కార్పొరేషన్, జనవరి5 : అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఆన్‌లైన్ అనుమతులు కేటాయింపుపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో అహుడా రీజియన్ పరిధిలోని లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అహుడా ప్లానింగ్ ఆఫీసర్ మోహన్, సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు నాగేశ్వర్‌రావు, హరీష్, టీపీఏ మునిచంద్రశేఖర్ అహుడా పరిధిలో అనుమతులపై శిక్షణ ఇచ్చారు. అనంతపురం, ధర్మవరం, హిందూపురం మున్సిపాలిటీలతో పాటు అహుడా పరిధిలోని పంచాయతీల్లోనూ భవన నిర్మాణాలను, లే అవుట్‌లకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇవ్వవచ్చునని వారు ఎల్‌టీపీలకు వివరించారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చాన్స్‌లర్ రాజగోపాల్

రాప్తాడు, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎస్కేయూ వైస్ చాన్స్‌లర్ రాజగోపాల్, జిల్లా విద్యాధికారి జనార్దనాచార్యులు తెలిపారు. శుక్రవారం రాప్తాడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతోందని, విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ పీఓ సుబ్రమణ్యం, ఎస్కేయూ రెక్టార్ లజపతి రాయ్, ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

చెన్నేకొత్తపల్లి, జనవరి5 : స్థానిక ఎమ్మార్సీలో శుక్రవారం పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్లు, డైరీలను, ఎంఈఓ రాజశేఖర్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర కౌన్సిలర్ సాయినాథరెడ్డి, మండలాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ..యూనియన్లు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో మెరుగైన మౌళికవసతులతో పాటు విద్యా ప్రమాణాల పెంపుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చంద్రమోహన్, కోశాధికారి భూషన్న, సభ్యులు శివారెడ్డి, లోకేశ్, వన్నా రామిరెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
అనంతపురం • శనివారం
6 జనవరి 2018
www.andhrajyothy.com

ఉరవకొండ నియోజకవర్గం

పీఏబీఆర్ డ్యాంలోకి చేప పిల్లల విడుదల

కూడేరు, జనవరి 5: పీఏబీఆర్ డ్యాంలోకి 6.75 లక్షల చేప పిల్లలను శాశనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ చేతులమీదుగా నీటిలోకి విడిచారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో కట్ల, రోహు, మృగాల రకం చేప పిల్లలను నీటిలోకి విడిచారు. డ్యాంలో కేజ్‌కల్చర్ పద్ధతిలో చేపపిల్లల పెంపకం చేస్తుండటంతో వాటిని పరిశీలించారు. డీడీ హీరానాయక్, ఏడీ శాంతి, ఎఫ్‌డీఓ ఫిలిప్‌కుమార్ పాల్గొన్నారు.



మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- మండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్

కూడేరు, జనవరి 5: రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వడ్డీలేని రుణాలు అందిస్తున్నారని శాశన మండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే మహిళాభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న డ్వాక్రా రుణమాఫీ, వడ్డీలు తమకు అందలేదని మహిళలు ఆయన దృష్టికి తీసు కురావడంతో అన్ని పరిష్కరిస్తామన్నారు. హంద్రీనీవా నీటితో ఉరవకొండ నియోజకవర్గంలో లక్షన్నర ఎకరాలను సాగులోకి తీసుకొచ్చి కోనసీమగా మారుస్తామన్నారు. పీఏబీఆర్ నీటిని రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే పగటిపూట కరెంట్ స రఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.



కొర్రకోడు జన్మభూమిలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మండల స్పెషల్ ఆఫాసర్ కోదండరామమూ ర్తి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ వసంతలత, ఏఓ నాగేంద్ర, ఏపీఎం రామ మోహన్, ఎంఈఓ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సీడీపీఓ శ్యామలమ్మ, సూపర్‌వైజర్లు అనురాధ, నిర్మలమ్మ, ట్రాన్స్‌కో ఏఈ సుకుమార్‌లతో వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ మెంబర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, రైతులు భారీగా పాల్గొన్నారు.

అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

విడపనకల్లు: మండలంలోని పాల్తూరు గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బేతాళ్‌పై ఎంపీపీ ప్రతాప్‌నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో జన్మభూమి కార్యక్రమం ప్రారంభమై నాలుగు రోజులైనా విద్యుత్ అధికారులు జన్మభూమి కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కోరినా ఎందుకు పట్టించుకోలేదని మండిపడ్డారు. శుక్రవారం పాల్తూరులో జరిగిన జన్మభూమిలో గ్రామస్థులు విద్యుత్ సమస్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తడంతో సమాధానం చెప్పాల్సిన విద్యుత్ అధికారులు ఎవరూ లేక పోవడంతో కలెక్టర్‌కు, 1100 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యుత్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకునేందుకు తీర్మానం చేసి జిల్లా ఉన్నతాధికారులకు పం పాలని ప్రత్యేక అధికారిని కోరినా ఏమీ పట్టనట్లుగా కూర్చుండిపోయారు. దీంతో ఆగ్రహించిన ఎంపీపీ జన్మభూమి కార్యక్రమాన్ని మీరే చేసుకోండి. ప్రజా ప్రతినిధులతో అవసరంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభనుంచి వెళ్తుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు నచ్చ చెప్పడంతో జన్మభూమి కార్యక్రమం సాఫీగా సాగింది. గ్రామంలో తాగునీరు, రుణమాఫీ, పింఛన్లపై గ్రామస్థులు అధికారులను నిలదీశారు. రుణమాఫీ కాలేదంటూ రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం రేషన్‌కార్డులను డ్వాక్రా రుణాల మాఫీ, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు శంకరయ్య, ఎంపీడీఓ షకిలాబేగం, టీడీపీనాయకులు బీడీ చిన్న మారయ్య, కాలువ మారయ్య, జనార్దనపల్లి రామాంజినేయులు, నాగరాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పాల్తూరులో డ్వాక్రా రుణమాఫీ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఉరవకొండ, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. మండలంలోని కౌకుంట్ల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పయ్యావుల వెంకటేశ్‌ప్రభు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకునేందుకు జన్మభూమి మంచి వేదికని అన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికా రి హిమశైల, తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీఓ శివకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుంకురత్నమ్మ

చోళసముద్రంలో జన్మభూమిని అడ్డుకున్న ప్రజలు

- రోడ్డుకు అడ్డంగా కంపలు

కూడేరు, జనవరి 5: గ్రామానికి సంబంధించిన సమస్యలు చెబుదామంటే అధి కారులు రావడంలేదంటూ చోలసముద్రం గ్రామస్థులు జన్మభూమి-మాఊరు కార్యక్ర మాన్ని అడ్డుకున్నారు. శుక్రవారం ఉదయం ఆ గ్రామానికి జన్మభూమి-మాఊరు కార్య క్రమం నిర్వహించడానికి అధికారులు హాజరవుతారన్న విషయం తెలుసుకున్న ప్రజలు గ్రామంలోకి అధికారులు రాకుండా కరుట్లపల్లి క్రాస్ వద్ద కంపలు రోడ్డుకు అడ్డంగా వేసి నిరసన తెలిపారు. కూడేరు నుండి జయపురం వరకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో ఈ రోడ్లపై ఎలా ప్రయాణించాలంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఆందోళనకారులతో చర్చించారు. అధికారులు అందరూ కొర్రకోడుకు వెళ్లారని, రహదారికి వేసిన కం పలు తొలగించాలని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించి కంపలు తొలగించారు. మధ్యాహ్నం కొర్రకోడు లో జన్మభూమి ముగించుకుని చోళసముద్రానికి వచ్చిన అధికారులను సమావేశం జరగకుండా అ డ్డుకున్నారు. తమ సమస్యలు చెప్పుకోవడా నికి అధికారులు అందరూ హాజరుకావాలని భీష్మించుకుని కూర్చున్నారు. స్థానికులతో సీఐ శివ నారాయణస్వామి చర్చించారు. సభ జరగనివ్వాలని సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పినా ఫలితం లేకపోయింది. దీంతో కొందరు అధికారులు వచ్చి, మరికొందరు రాకపోవడంతో చేసేదే మీలేక స్పెషల్ ఆఫీసర్ కోదండరామమూర్తి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ఉన్నతాధి కారు లకు సమాచారం చేరవేశారు. అధికారులు అందరూ హాజరైనప్పుడే సమావేశం జరగనిస్తామని ప్రజలు చెప్పడంతో అధికారులు చేసేదేమీలేక వెనుతిరిగారు. ఈ విష యంపై ఎంపీడీఓని వివరణ అడగ్గా చోళ సముద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో జన్మభూమి నిర్వహిస్తామని తెలిపారు.

వజ్రకరూరు : మండలంలోని గడేహోతూరు, వెంకటాంపల్లి గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడేహోతూరు గ్రామంలో గృహాల నిర్మాణం కోసం పొట్టిపాడు గ్రామస్థులు, గ్రామంలో డ్రైనేజీ మురుగునీరు రోడ్డు మీద వచ్చి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు. ఎంపీడీఓ ఆజయ్‌భాస్కర్, డీటీ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంఈఓ ఎర్రిస్వామి, ఏపీఓ ప్రసాద్, ఏఈఓ భరత్, ఎస్ఐ జనార్దననాయుడు, హొన్నూరు స్వామి, విజయ్, దేవరాజు, సుంకప్ప, ఈశ్వరయ్య, దేవేంద్ర పాల్గొన్నారు.

నరసాపురం జన్మభూమిలో రైతుల నిరసన

బెళుగుప్ప, జనవరి 5 : 'పంటనష్ట పరిహారం కోసం ఐదు నెలల క్రితం రోడ్డెక్కాం. ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. మా పంచాయతీకి రూ.కోటి 50లక్షలు దాకా పంట నష్ట పరిహారం అందాలి. ఈ సమస్య ను తక్షణం పరిష్కరించాలి' అంటూ మండలంలోని నరసాపురం రైతులు జన్మభూమిలో నిరసన తెలిపారు. శుక్రవారం మండలంలో ని నరసాపురంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే రసాభాసగా మారింది. దీం తో ఎంపీడీఓ సుధామణి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న డీఎస్పీ వెంకటరమణ, జడ్పీవైస్ చైర్మన్ సుభాషిణమ్మ, టీడీపీ నాయకులు ఉమామహేశ్వర నాయుడు, పెద్దతిప్పయ్య, మురళి, వ్యవసాయ శాఖ ఏడీఏ సనావుల్లా తదితరులు అక్కడకు చేరుకుని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈనెల 18వ తేదీన గ్రామానికి వచ్చి అర్హులైన రైతుల జాబితాను సిద్ధం చేసి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంటనష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జన్మభూమి సజావుగా కొనసాగింది. పలు సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ ప్రసాద్, నాయకులు హనుమంతరెడ్డి, వెంకటేశులు, నరిగన్న, టి. వెంకటేశులు, చిన్న బల్లప్ప, అమరేంద్ర, నరేంద్ర, వేదమూర్తి, అధికారులు తహసీల్దార్ వెంకటాచలపతి, ఏఓ పృథ్వీసాగర్, ఆర్‌ఐలు జగన్నాథం, భాగ్యమ్మ, గ్రామ కార్యదర్శి శ్రీరాములు, టీఏలు అవినాష్, నాగరాజు, ఏపీఎం నాగేంద్రప్ప, ఏపీఓ గోపాల్, వైద్యాధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



ఇన్‌పుట్ సబ్సిడీపై అధికారులను నిలదీస్తున్న రైతులు



జడ్పీ వైస్ చైర్‌పర్సన్‌కు వైద్య పరీక్షలు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ సుభాషిణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రమణేపల్లి, నరసాపురం గ్రామాల్లో సర్పంచ్‌లు సాలిబాయి, మహదేవిల అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో సుభాషిణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జన్మభూమిలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పరిశీలించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలంటూ వైద్యాధికారులు రాజేంద్రప్రసాద్, గురుప్రసాద్, వెంకటరమణ, శాంతకుమారి, పద్మావతి, త్యాగరాజులకు సూచించారు.

విద్యతోనే అన్ని రంగాల్లో రాణింపు

బెళుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

బెళుగుప్ప, జనవరి 5 : విద్యతోనే అన్ని రంగాల్లో రాణించడం సాధ్యమవుతుందని బెళుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరినాథరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెళుగుప్ప, శ్రీరంగాపురం, వెంకటాద్రిపల్లి పాఠశాలల్లో విద్య - వికాసంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతిఒక్కరు చదువులో రాణిస్తేనే అన్ని రంగాల్లో రాణించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని ఎంపీటీసీ కెంచిరాముడు తెలిపారు. అలాగే శ్రీరంగాపురం, వెంకటాద్రిపల్లిలో కూడా ఈ అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రాజు, వేణుగోపాల్, టీడీపీ నాయకులు శ్రీరంగాపురం తిప్పేస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం

'ఆరోగ్య జీవితానికి వాతావరణం కీలకం'

అనంతపురం అర్బన్, జనవరి 5: ఆరోగ్యంగా జీవించాలంటే వాతవరణం చాలా కీలకమని వక్తలు సూచించారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ కొనసాగింది. ఈ సదస్సుకు ప్రిన్సిపాల్ రంగస్వామి, శాస్త్రవేత్తలు ఆర్ఆర్ రావ్, శివన్న, సంజప్ప, ఎస్కే యూ విశ్రాంత ప్రొఫెసర్ పుల్లయ్య, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వృక్ష వర్గీకరణ శాస్త్ర ప్రాముఖ్యత చాలాకీలకమన్నారు. వృక్షవైవిధ్యం, ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. వాతావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు లీలావతి, అమృత లక్ష్మి, వీరాకుమారి, జాన్‌మార్టిన్, శ్రీదేవి, సౌగంధిక, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 5 : ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీసీ విద్యార్థి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు విష్ణువర్దన్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. యాజమాన్యాల ఒత్తిళ్లతోనే విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో అఘాయిత్యానికి ఒడిగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని, విద్యాహక్కుచట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మధు, హేమంత్‌కుమార్, నవీన్‌కుమార్, నితీష్‌కుమార్, రాహుల్, జాకీర్ పాల్గొన్నారు.

పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, జనవరి5 : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన విద్యా క్యాలెండర్ విడుదల చేశారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు, ప్రముఖ రచయిత రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శి తులసీరెడ్డి, నాయకులు గురివిరెడ్డి, సంజీవకుమార్, గోపాల్, రవికుమార్, హనుమేష్, నవీన్‌కుమార్, పల్లె జయరాం, పల్లె నాగరాజు, రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కూరగాయల పంటల్లో బూడిద తెగులు

అనంతపురం కలెక్టరేట్,జనవరి 5 : జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు కూరగాయల పంటల్లో బూడిద తెగులు సోకే ప్రమాదం ఉందని శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం అనంతపురం ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో కూరగాయలు,కళింగర,కర్బూజ సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కూరగాయల పంటలకు సోకే బూడిద తెగులు నివారణ కోసం... 3 గ్రాముల డైథేన్ ఎం-45, 3 గ్రాముల నీటిలో కరిగే గంధకంను ఒక లీటరు నీటితో కలిపి ఆకులు తడిసేలా పిచికారి చేయాలని సూచించారు.

వెల్లువెత్తిన నిరసనలు.. వేడెక్కిన వేదికలు..!

- మిస్సమ్మ స్థలంపై వామపక్షాల ఆందోళన
- సమస్యల పరిష్కారానికి రాజీనామాకైనా సిద్ధమన్న ఎమ్మెల్యే, మేయర్
- వాడివేడిగా నాలుగో రోజు జన్మభూమి సమావేశాలు


జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు, 4వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్ శ్రీదేవి వాగ్వాదం

అనంతపురం కార్పొరేషన్, జనవరి 5 : వేదికలు వెడెక్కాయి.. నిరసనలు, ఆందోళనలు, విమర్శలు, ప్రతి విమర్శలతో జన్మభూమి మా ఊరు సభలు వాడివేడిగా సాగాయి. జన్మభూమి కార్యక్రమం శుక్రవారం నగరంలోని 4, 20, 28, 35, 46 డివిజన్లలో నిర్వహించారు. మేయర్ స్వరూప ప్రాతినిధ్యం వహిస్తున్న 20వ డివిజన్‌లో కార్యక్రమం ఆరంభమైన తర్వాత ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూప అధికారులు, ప్రజాప్రతినిదులు, ప్రజలకు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అయితే కొంత సేపటికే వామపక్ష నాయకులు ఇండ్ల ప్రభాకర్, లింగమయ్య, నారాయణస్వామి, మల్లికార్జున మరికొందరు అక్కడికి చేరుకుని నిరసనకు దిగారు. మిస్సమ్మ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలంటూ, అదేవిధంగా స్థానికంగా ఎన్నో దశాబ్దాలుగా ఉన్న వారికి ఇళ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఓడీఎఫ్ అంటోందని, స్థానికంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నా....మిస్సమ్మ స్థల వివాదం, కోర్టు కేసు నేపథ్యంలో స్థానికులు నిర్మించుకోలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ సమస్యను పరిష్కరించలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల పట్టాల డిమాండ్ కోసం మేయర్ స్వరూప స్థానిక ప్రజలకు మద్దతు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి స్పందిస్తూ... ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇక మిస్సమ్మ స్థలం వివాదంపై తాను మొదటి నుంచి పోరాటం చేస్తున్నానన్నారు. ఆ సమస్యపై చట్ట పరిధిలో ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు మంచి జరుగుతుందని, కాలనీ వాసులకు మేలు జరుగుతుందంటే తాను రాజీనామాకైనా వెనకాడబోనని స్పష్టం చేశారు. మేయర్ సైతం ప్రజా సంక్షేమం కోసం రాజీనామా చేయడానికైనా సిద్ధమేనన్నారు. సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్న వారి హామీతో ఆందోళనకారులు వెనుతిరిగారు. అనంతరం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే, మేయర్ వివరించారు.

అభివృద్ధిపై పరస్పర విమర్శలు...

4వ డివిజన్‌లో సభలో కార్పొరేటర్ కోగటం శ్రీదేవి, డిప్యూటీ మేయర్ గంపన్న, సరిపూటి రమణ మధ్య అభివృద్ధి విషయంపై పరస్పర విమర్శలు వ్యక్తమవయ్యాయి. శ్రీదేవి మాట్లాడుతూ....తన డివిజన్‌కు ఫించన్లు, కమ్యూనిటీహాల్, ఇతర పనుల కేటాయింపులో వివక్ష జరిగిందన్నారు. దీనికి డిప్యూటీ మేయర్ గంపన్న, సరిపూటి రమణ ప్రతి స్పందిస్తూ....పింఛన్ల పంపిణీలో ఎక్కడా అన్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా నగరంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు అభివృద్ధిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆది నుంచి చివరి వరకూ పరోక్షంగా వాద్వాదం చేసుకుంటూనే ఉన్నారు. అదేవిధంగా నగరంలోని 46,3528 డివిజన్లలో జన్మభూమి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సభలకు హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఫించన్లు, ఇళ్లు, ఇళ్ల పట్టాల అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా బాండ్లు, బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ మూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఆదెన్న, కార్పొరేటర్లు లోకనాథ్, సరళ, ఆదినారాయణ, విజయశ్రీ, రంగాచారి, శ్రీనివాసులు, బంగి సుదర్శన్, లాలెప్ప, పద్మావతి, పోతులయ్య, ధనలక్ష్మి, పెద్దక్క, హేమలత, కో ఆప్షన్ సభ్యులు క్రిష్ణకుమార్, మున్వర్, శివబాల, చంద్రశేఖరయ్య, అడిషనల్ కమిషనర్ కృష్ణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, ఈఈలు దుష్యంత్, నారాయణ, టీడీపీ నాయకులు కొండయ్య, తాజుద్దీన్, బాలకృష్ణ, ఖాజా, మధుసూదన్‌గౌడ్, స్వామిదాస్ పాల్గొన్నారు.

ఏడీసీసీ బ్యాంకు మొదటి చైర్మన్ మృతికి నివాళి

అనంతపురం సప్తగిరి సర్కిల్, జనవరి 5 : ఏడీసీసీ బ్యాంకు మొదటి చైర్మన్ రామన్నచౌదరి మృతికి ఆ బ్యాంకు పాలకవర్గ సభ్యులు, అధికారులు నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక ఏడీసీసీ బ్యాంకులో రామన్నచౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ రామన్నచౌదరి జిల్లా రైతులకు చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సీఈఓ విజయచంద్రారెడ్డి, డీజీఎం సుఖదేవ్‌బాబు, పాలకవర్గసభ్యులు, మేనేజర్ అనంత పద్మనాభం, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా అభివృద్ధికి అనంత వెంకటరెడ్డి కృషి మరువలేనిది'

అనంతపురం జిల్లాపరిషత్తు/సెంట్రల్/ సప్తగిరి సర్కిల్, జనవరి 5 : కృష్ణా జలాలను అనంతపురం వంటి కరువు జిల్లాకు తరలించడం కోసం జరిగిన పోరాటాల్లో దివంగత నేత వెంకటరెడ్డి కృషి ఎంతో ఉందని వైసీపీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ ఎంపీ అనంతవెంకటరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఎదుట ఉన్న ఆయన వైసీపీ నేతలు పూలమాలలు వే సి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ అనంతవెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. అనంత వెంకటరెడ్డి చేసిన కృషిని గుర్తించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి రాగానే హంద్రీనీవా ప్రాజెక్టుకు వెంకటరెడ్డి పేరు పెట్టారన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దల సేవలను గుర్తించలేదని, వెంకటరెడ్డి పేరును తొలగించిందని విమర్శించారు. ముఠాకక్షలకు దూరంగా


అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద నాయకుల నివాళి

ఉంటూ శాంతి స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ఆయనకు ప్రచారంపైనే మక్కువ అని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, మాజీ మేయర్ రాగేపరశురాం, నియోజకవర్గాల సమన్వయకర్తలు వెంకటరామిరెడ్డి, నదీమ్‌అహ్మద్, తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, కాపురామచంద్రారెడ్డి, ఉషాశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నాయకులు అనంత చంద్రారెడ్డి, తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, ఎల్ఎం మోహన్‌రెడ్డి, పైలా నరసింహయ్య, మీసాల రంగన్న, చింతా సోమశేఖర్‌రెడ్డి, బాలాంజినేయులు, జానకి, గిరిజ, సుశీలమ్మ, ఆలమూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాకు మాజీ ఎంపీ అనంత వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో నగరాధ్యక్షుడు దాదాగాంధీ, నాయకులు రమణ, సోమర జయచంద్రనాయుడు పాల్గొన్నారు. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రెండు ద్విచక్ర వాహనాలు చోరీ

అనంతపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి) : నగర పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన ఘటనపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం బాధితులుపిర్యాదు చేశారు. రాణినగర్‌కు చెందిన చోటానాగరాజు గత నెల 28వ తేదీ పాతూరులోని తాడిపత్రి బస్టాండ్‌లో తన ద్విచక్ర వాహనాన్ని ఉంచి సమీపంలోని ఆలయానికి వెళ్ళాడు. తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకి లభ్యం కాకపోవడంతో శుక్రవారం వన్‌టౌన్ పోలీసులకు పిర్యాదుచేశాడు. హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన కిరణ్‌రెడ్డి గురువారం తన ఇంటి ఎదుట బైక్‌ను చోరీ చేశారని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

డబ్బు అడిగినందుకు దాడి...

చీటి డబ్బులు అడిగినందుకు ఓ చీటిదారుడిపై నిర్వాహకుడు దాడిచేశాడు. మారుతి నగర్‌లో నివాసముంటున్న వన్నూర్‌వలిని నవోదయ కాలనీకి చెందిన ఓ చీటిల నిర్వాహకుడు శుక్రవారం దాడిచేశాడు. చికిత్స నిమి త్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

50వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు

అనంతపురం కార్పొరేషన్, జనవరి5 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని 50వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అరుణోదయ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలు, యువతులకు స్థానిక కార్పొరేటర్ బిందుప్రియ, పీడీఓ రాంబాబు బహుమతులు అందజేశారు.